## అధ్యాయము 1

# క్రీస్తు సువార్తకు పౌలు యొక్క స్వీయచారిత్రక వాదన

## (భాగము 1)

గలతీయలో ఉన్న సంఘములకు సంక్షిప్త శుభవచనములతో పౌలు తన పత్రికను ప్రారంభించాడు (1:1-5). వారికొరకు ప్రార్థించడం నివారించి వెంటనే తాను ప్రకటించిన సువార్తకు భిన్నమైన సువార్తను ప్రకటిస్తున్నవారి విషయమై బలమైన గద్దింపును మాట్లాడాడు (1:6-10). ఈ విధముగా, తన అపొస్తలత్వమునకును పరిశుద్ధాత్మ ద్వారా ఆయనకు బయలుపరచబడిన నిజమైన సువార్తకును ఒక బలమైన ప్రతివాదనను వినిపించాడు (1:11-24).

### ప్రారంభ శుభవచనము (1:1-5)

**[1]మనుష్యుల మూలముగానైనను ఏ మనుష్యునివలనైనను కాక, యేసుక్రీస్తు వలనను, ఆయనను మృతులలోనుండి లేపిన తండ్రియైన దేవునివలనను అపొస్తలుడుగా నియమింపబడిన పౌలను నేనును, [2]నాతో కూడనున్న సహోదరులందరును,గలతీయలోనున్న సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. [3]తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు మీకు కృపయు సమాధానమును కలుగును గాక. [4]మన తండ్రియైన దేవుని చిత్తప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను. [5]దేవునికి యుగయుగములకు మహిమ కలుగును గాక. ఆమేన్.**

**వచనము 1.** పౌలుకు చాలా చిహ్నాత్మకమైన శైలిలో పౌలు ఈ పత్రికను ప్రారంభించి ఈ పత్రికకు అతనే రచయితనని గుర్తించుకున్నాడు: **అపొస్తలుడనైన పౌలు** (రోమా. 1:1; 1 కొరింథీ. 1:1; 2 కొరింథీ. 1:1; ఎఫెసీ. 1:1; కొలస్సీ. 1:1; 1 తిమోతి 1:1; 2 తిమోతి 1:1; తీతుకు 1:1 చూడండి). పౌలు అపొస్తలత్వము యొక్క అధీకృతత్వమును

గలతీయలోని సంఘములు ప్రశ్నించి ఆ మీదట కొరింథులోని సంఘములు కూడా ప్రశ్నించునట్లు చేసిన నేపథ్యంలో (1 కొరింథీ. 9; 2 కొరింథీ. 10-13), ఈ విధమైన వివరణ సరైనదిగానే అనిపిస్తుంది. ప్రభువు ఈ భూమిపై పరిచర్య చేసిన కాలంలో వ్యక్తిగతముగా ఆయనతో పాలుపొందలేదు గనుక పౌలు యొక్క అపొస్తలత్వము అనుమానించబడడం జరిగినది అని పౌలుకు తెలుసు. కానీ, "అకాలమందు పుట్టినట్టున్న" వానిగా (1 కొరింథీ. 15:8), దమస్కు మార్గములో ఉండగా పునరుత్థానుడైన క్రీస్తు యొక్క మహిమాయుతమైన ప్రత్యక్షతను ఆయన అనుభవించాడు (అపొ. 9:1-19; 22:6-16; 26:12-18).[1] ప్రజలందరికీ, ప్రత్యేకముగా అన్యజనులకు, ఆయన చూచినదానిని గూర్చియు వినిన దానిని గూర్చియు సాక్ష్యమిచ్చుటకు ఆయన పిలువబడియున్నాడని ఆయనకు బాగుగా తెలిసేయున్నది.

పౌలు అధీకృతమైన "అపొస్తలుడు," యేసుక్రీస్తు కొరకు దైవికముగా పిలువబడిన ప్రతినిధి (1:11, 12, 15-17 చూడండి). ఇతర అపొస్తలుల వలెనే, ఈయన కూడా "పరలోకమందును భూమిమీదను సర్వాధికారము ఇవ్వబడియున్న" యేసు (మత్తయి 28:18) నుండే తన పిలుపును పొందాడు. ఇతరుల వలెనే, ఈయన కూడా పరిశుద్ధాత్మచే బలపరచబడ్డాడు. నిజానికి, ఈయన క్రీస్తు "రాయబరులలో" ఒకరిగా ఎంచబడ్డాడు, "సమాధాన వాక్యము" అప్పగింపబడిన వారిలో ఎంచబడ్డాడు (2 కొరింథీ. 5:18-20).

"అపొస్తలుడైన పౌలు" అనే ఈ ప్రారంభ మాట తరువాత ఈ మాటలను చదువుతాము: **మనుష్యుల మూలముగానైనను ఏ మనుష్యునివలనైనను కాక, యేసుక్రీస్తు వలనను, ఆయనను మృతులలోనుండి లేపిన తండ్రియైన దేవునివలనను.** గొప్ప ఉద్ఘాటనతో, అపొస్తలునిగా తన పిలుపు మనుష్యుల ఇచ్ఛపై ఆధారపడినది మాత్రము కాదు అని పౌలు ధృవీకరించాడు. దీనికి విరుద్ధముగా అనుకూలమైన ప్రత్యామ్నాయం ఆయన యొక్క పిలుపు దైవము నుండి వచ్చినదనే సంగతి; యేసుక్రీస్తు యొక్క పిలుపు ద్వారాను మరియు తండ్రియైన దేవుని చిత్తము ద్వారాను అపొస్తలునిగా ఉండుటకు ఈయన పిలువబడ్డాడు.

దమస్కునకు వెళ్లే మార్గములో ప్రభువును చూచిన తరువాత, ఆ పట్టణములోనికి వెళ్లి ఆ తరువాత ఏమి చేయాలో చెప్పబడతాడు అని పౌలు (సౌలు) సూచించబడడం వాస్తవమే (అపొ. 9:3-6). కానీ, ఈ నిర్దేశములను పౌలుకు ఇచ్చుటకు ఉపయోగించబడిన మానవ సాధనమైన అననీయ తన పాత్రను చేయుటకు ఎంతటి విముఖంగా ఉన్నాడు అంటే మొదటిలో ఆయన ఏమి చేయాలి అనే విషయముపై ప్రభువుతోనే వాదించాడు (అపొ. 9:10-14). క్రైస్తవులను కిరాతకమైన హింసలకు గురిచేసిన ఈ హింసాత్ముని ఎదుర్కోవడం నిర్ణయాత్మకంగా అననీయ యొక్క ప్రాధాన్యత కాదు. అయినప్పటికీ, ఇది దేవుని చిత్తములో జరుగవలసియున్నదని ఆయనకు స్పష్టమైనప్పుడు, ప్రభువు చిత్తమునకు అననీయ అప్పగించుకొని బాప్తిస్మమిచ్చుటకుగాను అపొస్తలుని నీటియొద్దకు నడిపించాడు (అపొ. 22:12-16). ఆ సందర్భములో, "పితరుల దేవుడు . . . నిన్ను నియమించియున్నాడు" aని అననీయ చెప్పాడు (అపొ. 22:14; 1 కొరింథీ. 1:1; 2 కొరింథీ. 1:1; గలతీ 1:15-17

చూడండి).

"తండ్రియైన దేవుని" పౌలు "[యేసుక్రీస్తును] **మృతులలోనుండి లేపిన** వానిగా గుర్తించాడు. పునరుత్థానము కంటే మరింత ప్రాముఖ్యమైన క్రైస్తవ సందేశము ఏముంది? మానవజాతి చరిత్ర అంతటిలోనే ప్రధానమైన ఈ ఘట్టమును గూర్చి యేసు మరలా మరలా తన శిష్యులకు చెప్పినప్పటికీ కూడా (మార్కు 8:31; 9:9, 31; 10:34), పెంతెకొస్తు అనే పండుగ దినమున వారందరు పరిశుద్ధాత్మ శక్తిచే ఆవరింపబడనంత వరకు వారు నిజముగా ఈ మాటలను అర్థం చేసుకోలేదు (అపొ. 2:22-24, 29-33; యోహాను 7:39; 12:16; 14:26 చూడండి). యేసు యొక్క పునరుత్థానమునకు సాక్ష్యులుగా ఉండడం అనేది (ఇదే ఏకైకమైన సంగతి కాకపోయినా) అపొస్తలులు ప్రధానముగా పోషించవలసిన పాత్ర ఇది (అపొ. 1:8, 21-26; 2:22-24, 29-33; 3:14, 15; 5:30-32; 10:39-43).

పౌలు యొక్క పత్రికలలో, యేసు దేవుని కుమారుడు అని చెప్పడానికి ఆయన యొక్క పునరుత్థానము అవివాదమైన ఆధారముగా ఇవ్వబడినది (రోమా. 1:4; కొలస్సీ. 1:18). ఇంకా చూస్తే, క్రైస్తవులు ఆయనతో కూడా లేపబాడతారు అనడానికి ఇది ఒక నిదర్శనం (రోమా. 8:11; 1 కొరింథీ. 15:12-24; 1 థెస్స. 4:13-18). పౌలుకు, "సిలువవేయబడిన క్రీస్తే" ఒక సందేశము - "దేవుని శక్తియు దేవుని జ్ఞానమును" అయి ఉన్నాడు (1 కొరింథీ. 1:23, 24). తమ వద్దకు ముందుగా వచ్చినప్పుడు తన మనసులో ఒకే ఉద్దేశము ఉన్నది అని ఆయన కొరింథీయులతో చెప్పాడు: "నేను, యేసుక్రీస్తును అనగా, సిలువవేయబడిన యేసుక్రీస్తును తప్ప, మరి దేనిని మీమధ్య నెరుగకుందునని నిశ్చయించుకొంటిని" (1 కొరింథీ. 2:2). కాగా, అపొస్తలుని యొక్క సందేశము సిలువతో ముగియలేదు. పునరుత్థానముపై విశ్వాసముంచినప్పుడే రక్షణ పరిప్రాప్తమవుతుందని రోమాలో ఉన్న క్రైస్తవులకు జ్ఞాపకము చేసాడు. ఆయన వ్రాస్తూ, ". . . యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు" అన్నాడు (రోమా. 10:9). తన యొద్ద యౌవన ఆశ్రితుడుగా ఉన్న తిమోతికి తన తుది సూచనలు ఇస్తూ, ఆయనను హెచ్చరించడం చాలా ప్రాముఖ్యం అని పౌలు భావించాడు: "నా సువార్త ప్రకారము, దావీదు సంతానములో పుట్టి మృతులలో నుండి లేచిన యేసుక్రీస్తును జ్ఞాపకముచేసికొనుము. నేను నేరస్థుడనై యున్నట్టు ఆ సువార్తవిషయమై సంకెళ్లతో బంధింపబడి శ్రమపడుచున్నాను" (2 తిమోతి 2:8, 9).

**వచనము 2.** తన శుభవచనములో పౌలు **నాతో కూడనున్న సహోదరులందరును** అని మాట్లాడుతున్నాడు. "సహోదరులు" (ἀδελφοὶ, *adelphoi*) లేదా "సంగాతులు" అనే పదము క్రొత్తనిబంధనలో పలువిధాలగా ఉపయోగించబడింది. (1) ఒక కుటుంబములో ఉన్న మగ సంతానమును సూచించవచ్చు, ఉదాహరణకు యేసు యొక్క సహోదరులు (మత్తయి 13:55). (2) కొన్నిసార్లు ఈ పదము యూదా సహోదరులను సూచిస్తుంది, అంటే, ఒకేవిధమైన వంశావళి కలిగిన తోటి ఇశ్రాయేలీయులు (రోమా. 9:1-5).[2] (3) "సహోదరులు" అనే మాట తోటి క్రైస్తవులను, వారు యూదులైనా అన్యజనులైనా లేదా పురుషులైనా స్త్రీలైనా, సూచిస్తుంది (గలతీ.

3:26-29; ఎఫెసీ. 2:11-22 చూడండి). ఈ ఆఖరు అర్థమే క్రొత్తనిబంధనలో తరచుగా ప్రయోగించబడిన అర్థము.

ఈ పత్రికను వ్రాసినప్పుడు పౌలుతో కూడా ఉన్న సహోదరుల యొక్క గుర్తింపు ఖచ్చితముగా తెలియదు, ఎందుకంటే ఈ పత్రికను వ్రాసిన స్థలము మరియు తేదీ పూర్తి ఖచ్చితత్వముతో చెప్పలేము. ఒకవేళ ఈ పత్రిక మొదటి సువార్త ప్రయాణము తరువాత వ్రాయబడినట్లయితే, సుమారు క్రీ.శ. 48-49 మధ్యలో, పౌలుతో కూడా ఉన్న సహోదరులలో బర్నబా మరియు అంతియొకయ సంఘమునకు చెందిన మరికొంత మంది సహోదరులు ఉండియుంటారు (అపొ. 14:26-28).

పౌలుకు ఉన్న ఎన్నో ఆకర్షణీయమైన తలాంతులలో ఒకటి, సువార్తను వ్యాప్తిపరచే క్రమంలో ఎంతో ఇష్టతను చూపే అనేకమైన పురుషులను మరికొంత మంది స్త్రీలను కూడ తనతో కలుపుకొనే సామర్థ్యం ఆయనకుంది.[3] కొంతమంది వాక్యపరిచర్యలో ఆయనతో పాలుపంచుకున్నారు (ఉదాహరణకు, బర్నబా మరియు సీల). ఒక ఊరిలో తన పరిచర్యను ముగించుకొని వేరొక స్థలమునకు వెళ్లినప్పుడు ఆ విడువబడిన స్థలములో ప్రారంభింపబడిన పనిని కొనసాగించుటకు మరికొందరు సహోదరులు ఉంచబడ్డారు (ఉదాహరణకు, లూకా ఫిలిప్పీలో ఉంచబడ్డాడు[4]). కొంతమంది ఆయనకు సహకారులుగా పనిచేసారు (అపొ. 13:5; 24:23; 2 తిమోతి 4:11). మరికొంత మంది సందేశకులుగా లేదా తపాలాగా ఉపయోగపడగా (ఎఫెసీ. 6:21; కొలస్సీ. 4:7), మరికొందరు యూదయలోని పేదల కొరకు పౌలు అర్థించిన వస్తువులను సేకరించుటకు సహాయపడ్డారు (అపొ. 20:4; 2 కొరింథీ. 8:16-24). “ప్రియుడైన వైద్యుడు”గా పిలువబడిన లూకా కూడా పౌలు యొక్క కఠినమైన సువార్త ప్రయాణములలోను మరియు వృద్ధుడైన తరువాత చెరసాల జీవితములో కష్టాలను అనుభవిస్తున్నప్పుడు కూడా పౌలుకు వ్యక్తిగతమైన వైద్యునిగా కొన్నిసార్లు పనిచేసి ఉంటాడు (కొలస్సీ. 4:14; ఫిలేమోను 24; 2 తిమోతి 4:11).

పౌలు తన పత్రికను **గలతీయలోనున్న సంఘములకు** వ్రాసాడు. ఈ సంఘములు బహుశ ఎక్కడ ఉన్నాయా అనే విషయముపై రెండు ప్రధానమైన ఆలోచనలను ప్రతిపాదించడం జరిగింది. “ఉత్తర గలతీ సిద్ధాంతము” ప్రకారము ఆసియా మైనర్ నకు ఉత్తరమధ్య భాగములో ఉన్న గలతీ జాతి ప్రజల మధ్యలో ఉన్న పట్టణముగా గుర్తిస్తారు. రోమా పాలిత ప్రాంతమైన గాలు (నేటి ఫ్రాన్సు) నుండి వలస వచ్చిన గాలు అనబడే గోత్రములవారు ఈ ప్రాంతములో స్థిరపడ్డారు. ఈ క్రమంలో, ఈ సంఘములు పెస్సినస్, తావియం, మరియు అంకిరా (నేటి అంకరా) అనే పట్టణములో ఉండి ఉంటాయి. ఇట్లుండగా, “దక్షిణ గలతీ సిద్ధాంతము” అంతియొకయ, ఈకొనియ, లుస్త్ర మరియు దెర్బే అను పట్టణములను సూచిస్తుంది. తమ ప్రారంభ సువార్త ప్రయాణములలో ఈ పట్టణములు పౌలు మరియు తన అనుచరగణము ద్వారా సువార్తీకరణ చేయబడినవి (అపొ. 13; 14). ఉత్తర పట్టణములు లేఖనములో కనీసం ఒక్కసారి కూడా పేర్కొనబడలేదు గనుక “దక్షిణ గలతీ సిద్ధాంతము”నకు ఉన్న ఆధారములు చాలా బలమైనవి. ఒకవేళ పౌలు ఉత్తర గలతీయ ప్రాంతములో సువార్తీకరణ చేసినట్లయితే, తన రచనలలో మరియు/లేదా అపొస్తలుల కార్యములు పుస్తకములో పౌలు సువార్త

ప్రయాణములను గూర్చి లూకా నివేదించిన నివేదికల్లో అయినా ఈ ప్రస్తావన ఉండేదే. (అధిక సమాచారము కొరకు, *ఉపోద్ఘాతము: గ్రహీతలు,* పేజీలు 1-6 చూడండి.)

**వచనము 3.** పౌలు గలతీయలోని సంఘములనుద్దేశించి మాట్లాడుతుండగా, వారికి ఈ శుభవచనమును ఇచ్చాడు: **తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన యేసుక్రీస్తునుండియు మీకు కృపయు సమాధానమును కలుగును గాక.** తన పత్రికల అన్నిటిలో కూడా ఇది ఒక వాడుకైన శుభవచనము (రోమా. 1:7; 1 కొరింథీ. 1:3; 2 కొరింథీ. 1:2; ఎఫెసీ. 1:2; ఫిలిప్పీ. 1:2; 2 థెస్స. 1:2; 2 థెస్స. 1:2; ఫిలేమోను 3).

పౌలు ఉపయోగించిన విధముగా "కృప" అనేది గ్రీకు పదమైన χαίρειν (*chairein*) నుండి సాధారణముగా క్రైస్తవులు సంగ్రహించుకున్న పదము, దీని అర్థము అక్షరాలా "సంతోషించడం." అన్యజనుల మధ్యలో శుభవచనమునకు ఉపయోగపడే క్రమములో ఈ పదమునకు అర్థము "శుభములు" అని (అపొ. 15:23; 23:26; యాకోబు 1:1 చూడండి) చెప్పవచ్చు. ఇట్లుండగా, "కృప" (χάρις, *charis*) అనే పదము చాలా ప్రాముఖ్యతతో కూడుకొన్నది. నశించకుండా మానవుని రక్షించగల ఏకైక దేవుని ప్రేమను ఇది సూచిస్తుంది. ఆదరణకరమైన ఈ పదము ఒకని ఆలోచనలను మహిమాయుతమైన ఆత్మీయ వాతావరణములోనికి తీసుకెళ్తుంది. క్రీస్తు యొక్క సువార్త ద్వారా బయలుపరచబడిన దేవుని గూర్చిన రహస్యమును మనసుకు తెస్తుంది ఈ పదము.

"కృప" అనే పదమునకు పౌలు వాడుకైన యూదా శుభవచనమును "సమాధానము" εἰρήνη (*eirēnē*) ను కూడా జతచేసాడు, ఈ పదము హెబ్రీ/అరమీ పదమైన שָׁלוֹם (*shalom*)ను కూడా సూచిస్తుంది. ఈ రెండు శుభవచనముల యొక్క కలయిక అనేది "పౌలు యొక్కయు మరియు పౌలేతర పత్రికలలో కూడా . . . ఒక క్రొత్తదైన మరియు స్వాభావికమైన పురోగతి."[5] "సమాధానము" అనేది కేవలము యూదులకు మాత్రమే వాడుకైన శుభవచనము అని ఒకరు అనుకొనకూడదు, ప్రత్యేకముగా ఈ కలయికలో మరియు సందర్భములో ప్రయోగించినప్పుడు. పౌలు యొక్క పత్రికలు చదువబడినప్పుడు, క్రీస్తులో ఉన్న రక్షణ ద్వారా దేవునితో కలిగే సమాధానమును గూర్చి సహజముగా క్రైస్తవులు ఆలోచించేవారు. అయిననూ, "కృప" మరియు "సమాధానము"లను గూర్చిన ఈ శుభవచనము "మన తండ్రియైన దేవుని నుండియు కుమారుడైన యేసుక్రీస్తు నుండియు" కలుగునట్లుగానే చెప్పబడింది. యూదులు మరియు అన్యజనులను గూర్చి వేరొకచోట పౌలు ఈ విధంగా వ్రాసాడు:

> అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నారు. ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును, తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను. ఇట్లు సంధిచేయుచు, ఈ యిద్దరిని తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి, తన సిలువవలన ఆ ద్వేషమును సంహరించి, దాని ద్వారా వీరిద్దరిని ఏకశరీరముగా చేసి, దేవునితో సమాధానపరచవలెనని యీలాగు చేసెను గనుక ఆయనయే మనకు సమాధానకారకుడై యున్నాడు (ఎఫెసీ. 2:13-15;

చూడండి గలతీ. 3:28).

**వచనము 4.** యేసుక్రీస్తును గూర్చి ఈ వాక్యములో **మన తండ్రియైన దేవుని చిత్తప్రకారము . . . మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను** అని చెప్పబడింది. మానవుని రక్షణను సంపాదించుటకు గాను తన ఏకైక కుమారుని ఇచ్చుటలో దేవుడు చూపిన ప్రేమకంటే ఉన్నతముగా దేవుని ప్రేమను మరే విధముగానూ చూపలేము (యోహాను 3:16; రోమా. 5:8). ఈ ప్రస్తుత సందర్భములో, క్రీస్తు యొక్క ప్రేమ ప్రధానముగా చెప్పబడుతుంది, కానీ తండ్రి యొక్క చిత్తము మరియు కుమారుని యొక్క విధేయత అను ఈ రెంటికి మధ్య వాస్తవముగా అసలు ఏమైనా వ్యత్యాసము ఉందా అనేది గ్రహించడం అసాధ్యమయ్యేంతగా ఈ రెండూ లేఖనములలో పెనవేయబడి ఉన్నాయి.

దైవికమైన ప్రేమకు ఉచ్ఛమైన రూపముగా యేసు "తన్నుతాను అప్పగించుకొ"న్నప్పటికి (1 యోహాను 3:16 చూడండి), తనపై ముంచుకొస్తున్న మరణముపై ఆయన ఎంతగానో పోరాడాడు మరియు వేరొక మార్గము ఏదైనా ఉంటే బాగుండును అని తన ప్రార్థనలో వేదన పొందాడు. వేరొక మార్గము అందుబాటులో లేనందున, ఆయన తండ్రి చిత్తమును స్వీకరించాడు (మత్తయి 26:36-46; లూకా 22:39-46). "ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను" అని హెబ్రీ పత్రిక రచయిత అన్నాడు (హెబ్రీ. 5:8). ఆత్మీయ కోణములో, ఆయన "దేవుని పరిశుద్ధుని"గా మరణమునకు అప్పగింపబడడం, పాపమునకే కాక శాపమునకు కూడా ప్రతిరూపముగా మారి మానవజాతి పాపమంతటి కొరకు భయంకరమైన శిక్షను అనుభవించడం అనేది తలచుకొనుటకే అత్యంత దుర్భరమైన సంగతి అయి ఉంటుంది (మార్కు 1:24; 2 కొరింథీ. 5:21; గలతీ. 3:13).

క్రీస్తు బలియాగములోని తుది గమనం **మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింపవలెనని** అని పౌలు చెప్పాడు. "విమోచించడం" అనే మాటకు మూలమైన (ἐξαιρέω, *exaireō*) అనే గ్రీకుపదము అనేక రూపములలో ఉంది అపొస్తలుల కార్యములు పుస్తకములోనే అయిదు సార్లు సంభవిస్తుంది (అపొ. 7:10, 34; 12:11; 23:27; 26:17), "ప్రతి పర్యాయము కూడా ఈ పదము ఒకరిని సరాసరి సమయమునకు వచ్చి నాటకీయ పరిస్థితుల మధ్య విడిపించడం" అనే అర్థాన్ని ఇస్తుంది.[6]

"ప్రస్తుతపు దుష్టకాలము" అనే మాటకు అర్థము ఏమిటి? "కాలము" అని ఇక్కడ అనువదింపబడిన పదము "age" αἰών (*aiōn*) అను గ్రీకు పదము నుండి గ్రహించబడింది, ఇది ఒక కాలమును (ఒక "యుగము" లేదా "కాలము") లేదా భౌతికమైన ప్రపంచమును సూచించవచ్చు. చరిత్రలోని ఒక కాలమునకు స్వాభావికముగా ఇది సూచిస్తున్నప్పటికీ, అట్టి ఒక కాలములో నివసిస్తున్న ప్రజలను ఉద్దేశించి అయితే ఈ పదము ఎన్నడు వాడబడలేదు.[7] ఈ సందర్భములో, "పౌలు [మాట్లాడుతున్న] విమోచన అనేది వస్తుపరమైన లోకమునుండి కాక అట్టి లోకములో అధికముగా ఉండే చెడుతనము నుండి వచ్చే విమోచన"ను గూర్చి మాట్లాడుతుంది.[8]

ఇట్టి ఆలోచన యోహాను 17:15లో యేసు చేసిన ప్రార్థనకు పోలినదిగా ఉంది: “నీవు లోకములో నుండి వారిని తీసికొనిపొమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టుని నుండి (లేదా మామూలుగా “దుష్టత్వము నుండి) వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను.” ఇక్కడ చెప్పబడిన విమోచన “శోధన నుండి, పాపము నుండి, మరియు న్యాయబద్ధమైన శిక్షావిధి నుండి.”[9]

**వచనము 5.** పౌలు తన శుభవచనమును ఒక సంక్షిప్త వీడ్కోలు మాటలతో ముగిస్తున్నాడు, ఇది గలతీ పత్రిక యొక్క ప్రత్యేకత. **దేవునికి యుగయుగములకు మహిమ కలుగును గాక. ఆమేన్** అని ఆయన వ్రాసాడు. క్రైస్తవ సోదరులకు సాధారణముగా ఆయన లేఖ వ్రాసేటప్పుడు పలికే కృతజ్ఞతా వచనములకు బదులుగా ఈ మాటలను పలికినట్లుగా అనిపిస్తుంది (రోమా. 1:8; 1 కొరింథీ. 1:4; ఫిలిప్పీ. 1:3; కొలస్సీ. 1:3; 1 థెస్స. 1:2; 2 థెస్స. 1:3; ఫిలేమోను 4 చూడండి). వేరొక మాటలలో చెప్పాలంటే, గలతీయలో ఉన్న సహోదరులను మెచ్చుకొనుటకు ఈయనకు స్తుతివచనములు లేనందున, తన స్తుతిని దేవునికి చెల్లించాడు. మరొక ఆలోచన ఏమంటే 1:4లో సువార్తను గూర్చి ఇవ్వబడిన సారాంశము వలన ఇది చెప్పబడినది అని కూడా అనుకొనవచ్చు.

“ఎవరికైతే [whom]” (ᾧ, *hō*) అనే పదమునకు (ఆంగ్ల అనువాదములో “whom” అనే మాట 5వ వచనమునకు ముందు ప్రయోగించబడినది) సమీప పూర్వపదము 4వ వచనములో ఉన్న “మన దేవుడును మరియు తండ్రియునైన” అనే మాటలు. 5వ వచనములో “మహిమ” అనేది 3వ వచనమునకు చివరిలో ఉన్న “మన ప్రభువైన యేసుక్రీస్తు”నకు ఆరోపించబడుటకు అవకాశము ఉన్నప్పటికీ కూడా, తండ్రియైన దేవునికి ఆరోపించబడుతున్నట్లుగా అనిపిస్తుంది. “ఎవరికైతే [whom]” అనే పదమునకు సమీప పూర్వపదము ఏమైనప్పటికీ కూడా, తండ్రి యొక్క మహిమ కుమారునితో కూడా పంచుకొనబడింది. మన పాపముల కొరకు యేసు బాధననుభవించి మరణించాడు గనుక, ఆయన ఇప్పుడు “మహిమాప్రభావములతో కిరీటము ధరించిన”వానిగా ఉన్నాడు (హెబ్రీ. 2:9). తన భూలోక పరిచర్య కాలములో, ఈ భూసంబంధమైన కార్యమును అంగీకరించినప్పుడు ఆయన విడిచిపెట్టిన మహిమ తిరిగి పునరీకరించబడాలని యేసు ప్రార్థించాడు: “తండ్రీ, లోకము పుట్టికమునుపు నీయొద్ద నాకు ఏ మహిమనయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము” (యోహాను 17:5). “లోకము పుట్టకమునుపు” యేసు తండ్రితో ఎన్ని యుగముల పాటు తన మహిమలో పాలుపంచుకొని ఉంటాడు?

4వ వచనములో “ఈ దుష్టకాలములో” అనే మాటలో ప్రయోగించిన తరువాత *aiōn* (“యుగము”) అనే పదము మరలా 5వ వచనములో ప్రయోగించబడింది, ఈ సందర్భములో దీని అర్థము “నిరంతరము” అని చెప్పవచ్చు (εἰς τοὺς αἰῶνας τῶν αἰώνων, *eis tous aiōnas tōn aiōnōn*). ఈ పదములను అక్షరార్థముగా “యుగముల యుగముల వరకు ఉండునుగాక” అని చెప్పవచ్చు, అంటే “అంతములేని సమస్త భవిష్యత్తు యుగాములకు” అనే అర్థము వస్తుంది. నాణ్యతాపరంగా చూస్తే, ఇక్కడి ఆలోచన “పోల్చశక్యముగాని రాబోయే మహిమాయుతమైన యుగముల ఆద్యంతము”

అని చెప్పవచ్చు.

## భిన్న సువార్త పట్ల పౌలు యొక్క వ్యతిరేకత (1:6-10)

### భిన్నమైన సువార్తను ప్రకటించేవారిని పౌలు ఖండించడం (1:6-9)

**6క్రీస్తు కృపనుబట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. 7అది మరియొక సువార్త కాదుగాని, క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు. 8మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక. 9మేమిది వరకు చెప్పినప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక.**

ఈ పత్రిక యొక్క ప్రధాన అంశమును ప్రారంభించుచుండగా, వేరొక సువార్తను ప్రకటించుచున్న వారి విషయమై పౌలు క్రైస్తవులను హెచ్చరిస్తున్నాడు. ఒకవిధంగా ఆయన "వేరొక సువార్త అనేది లేనే లేదు" అని చెప్తున్నాడు.

**వచనము 6.** గలతీయలోని క్రైస్తవులు తీసుకొనిన దిశను బట్టి పౌలు సమూలమైన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నాడు. **నాకాశ్చర్యమగుచున్నది** అనే మాట గ్రీకు పదమైన θαυμάζω (*thaumazō*)ను అనువదిస్తున్నది. ఇతర అనువాదములలో "నాకు వింతగా ఉంది" (KJV; NKJV); "నేను నిర్ఘాంతపోయాను" (NIV; NRSV), మరియు "నేను కంగుతిన్నాను" (CEV; NLT) ఇలా వేరువేరు మాటలతో అనువదించాయి. నిజాముగా *thaumazō* అనే పదమునకు అనుకూల అర్థమున్నదా లేక ప్రతికూల అర్థమున్నదా అనేది ఇవ్వబడిన సందర్భములోనే తెలుస్తుంది. ఈ సందర్భములో, ఖచ్చితముగా దీనికి ప్రతికూలార్థమే ఉన్నది.

గలతీయుల పక్షమున ఉన్న ఇట్టి అవగాహనా లోపమును బట్టి పౌలు నిశ్చేష్టుడయ్యాడు. ఈ పత్రికను వ్రాయుటకు ఎంతో మునుపు కాదు, ఆయన ఇంకను వారితో ఉన్నప్పుడు, ఆయన (తన సందేశముతో పాటు) ఈ సహోదరులచే హత్తుకొనబడ్డాడు. 4:15లో, వారి త్యాగపూరితమైన ప్రేమను గూర్చి వ్రాస్తున్నాడు: "శక్యమైతే మీ కన్నులు ఊడబీకి నాకిచ్చివేసి యుందురని మీ పక్షమున సాక్ష్యము పలుకుచున్నాను." అయినప్పటికీ, కొంతమంది ఆయనకు మరియు ఆయన ప్రకటిస్తున్న శుద్ధమైన సువార్తకు వ్యతిరేకముగా తిరిగారు. 3:1లో "ఓ అవివేకులైన గలతీయులారా, మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడినవాడైనట్టుగా యేసుక్రీస్తు మీ కన్నులయెదుట ప్రదర్శింపబడెనుగదా?" అని వారిని ప్రశ్నించాడు. వారు పరిశుద్ధాత్మను పొందుకున్నారు, మరియు వారి మధ్యలో దేవుడు అద్భుత క్రియలను కూడా చేసాడు (3:3, 5). మరి వారు ఎలా తిరిగిపోగలిగారు?

**మీరింత త్వరగా** (οὕτως ταχέως, *houtōs tacheōs*) అనే మాట గలతీయులకు పత్రిక మరింత పూర్వమే వ్రాయబడినది అనుటకు కొన్ని ఆధారములను ఇస్తుంది. ఈ మాట దానంతట అదే ఒక అంచనా వేయలేకపోయినప్పటికీ, "మీరింత త్వరగా" అనే యొక్క అర్థము ఈ పత్రిక యొక్క రచనా కాలమును గలతీయలోని సంఘములు స్థాపింపబడిన తరువాత కాలమునకు కాకుండా మొదటి సువార్త ప్రయాణము జరిగిన వెంటనే ఉన్న కాలమునకు కేటాయిస్తే బాగుగా తెలుస్తుంది (అపొ. 13; 14). ఈ ఆధారమునకు తోడు, తమ మొదటి సువార్త ప్రయాణములో పౌలుతో కూడ ఉండిన బర్నబా ఈ గలతీయ పత్రికలో ముమ్మారు ప్రస్తావించబడ్డాడు (2:1, 9, 13). కాగా, రెండవ సువార్త ప్రయాణములో పౌలు జతపనివాడైన సీల (అపొ. 15:40) ఈ పత్రికలో అసలు ప్రస్తావించబడనేలేదు. ఈ సత్యాలను ఆధారముగా చేసికొని ఈ పత్రిక మరింత మునుపటి తేదీలోనే రచింపబడినదని తెలుసుకోవచ్చు. (అధిక సమాచారము కొరకు, *ఉపోద్ఘాతము: ఈ పత్రిక ఉద్భవించిన తేదీ మరియు స్థలము,* పేజీలు 7-8 చూడండి.)

వారి మార్పు తరువాత వెనువెంటనే, గలతీయలోని క్రైస్తవులు క్రీస్తు నుండి **తిరిగిపోవుట** చూచినప్పుడు పౌలు ఆశ్చర్యపడిపోయాడు. "తిరిగిపోవుట" అనే పదము μετατίθημι (*metatithēmi*) నుండి అనువదించబడింది, దీని అర్థము "దూరముగా వెళ్లిపోవుట," లేదా "భ్రష్టత్వము చెందుట." ఖచ్చితముగా, క్రీస్తునుండి దూరముగా వెళ్లిపోవడం అనేది ఈ సహోదరుల ఆలోచనైతే కాదు, అసలు వారు అలా చేస్తున్నారు అని కూడా వారు గ్రహించలేకపోయారు. అయినప్పటికీ, క్రీస్తులో దేవుడు పథకము చేసిన విమోచనను పొందుటకు ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు అవసరమైయున్నవి అని ఒకరు చెప్పడం అంటే విశ్వాసభ్రష్టులవ్వడమే అనే విషయాన్ని పౌలు వారికి స్పష్టపరచాడు (5:4). ధర్మశాస్త్రమునకు తిరిగి వెళ్లడం అనేది ఒక స్థితి నుండి మరొక స్థితికి ఒక తీవ్రమైన మార్పు: క్రీస్తులో అందుబాటులో ఉన్న కృప నుండి వైదొలగి ధర్మశాస్త్రానుసారముగా నీతిక్రియలనబడే పద్ధతి వైపునకు వెళ్లడమే (3:11, 12; చూడండి నిర్గమ. 19:5, 8; లేవీయ. 18:4, 5). ధర్మశాస్త్రము ప్రకారమైన నీతి వాస్తవమే, అది తగినట్టుగానే స్వనీతిని తెచ్చిపెట్టేది (రోమా. 10:1-5; ఫిలిప్పీ 3:8, 9[10]).

గలతీ పత్రికలో, యూదావాదుల సమస్యే ఎక్కువ శాతము నేపథ్యముగా ఉంది, వీరు "కడగబడని" అన్యజనులు క్రీస్తులో ఉన్న నీతిని, ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను మరియు కార్యములను అనుసరించకుండానే, నేరుగా పొందగలరు అనే విషయాన్ని ఆలోచించలేక పోయారు (అపొ. 15:1 చూడండి). ఈ నేపథ్యమును దృష్టిలో ఉంచుకొనే ఈ గలతీయులకు వ్రాసిన పత్రిక మొత్తము వ్రాయబడింది. ఈ పత్రికలో పాతనిబంధనకు మరియు క్రొత్తనిబంధనకు మధ్యగల కొన్ని వ్యత్యాసాలను పౌలు అభివృద్ధి చేస్తున్నాడు అని, O. Palmer Robertson అభిప్రాయపడ్డాడు: "ఈ చర్చ ఆద్యంతము పౌలు యొక్క సమూల ఉద్దేశము ఏమంటే ప్రస్తుతమున్న యూదావాదుల శాస్త్రీయతను క్రొత్తనిబంధనలో ఉన్న కృపతో పోటీగా పెట్టి చూడాలనేదే (గలతీ. 2:14-16; 3:1; 4:31-5:2)."[11]

ధర్మశాస్త్రమును అనుసరించాలని చూడడం ద్వారా, **క్రీస్తు కృపనుబట్టి** [వారిని] **పిలిచినవానిని విడచి**యున్నారు. NASB అనువాదములో "ద్వారా" అని

అనువదించబడిన ἐν (*en*) అనే విభక్తి ప్రత్యయమును "లో" అని కూడా అనువదించవచ్చు (ASV; NKJV). కానీ, *en* అనేది రక్షణకు కృపయే సాధనము అనే అర్థాన్ని ఇస్తుంది గనుక, "ద్వారా"నే సరి. దేవుని చిత్త ప్రకారముగా క్రైస్తవుడు క్రీస్తు కృప ద్వారా పిలువబడ్డాడు. ఇదే విధమైన మాటలలో క్రీస్తు యొక్క పిలుపును హెబ్రీ పత్రిక రచయిత క్రైస్తవ యుగములో ప్రధాన యాజకుని వంటివాడు అని చెప్పాడు: "మరియు ఎవడును ఈ ఘనత తనకుతానే వహించుకొనడు గాని, అహరోను పిలువబడినట్టుగా దేవునిచేత పిలువబడినవాడై యీ ఘనతపొందును" (హెబ్రీ. 5:4). ". . . అనాదికాలములోనే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తుయేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడినదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను" అని పౌలు తిమోతికి వ్రాస్తూ అన్నాడు (2 తిమోతి 1:9). పాత మరియు క్రొత్త నిబంధనలలో పిలుపును గూర్చిన పూర్తి వేదాంతము ఉంది. అనాదికాలములోనే పరిశుద్ధులగుటకు మనము "ఆయన సొంత చిత్తానుసారముగా మరియు కృపద్వారా" పిలువబడ్డాము అనే విషయము మనలను భక్తితోను వణుకుతోను నింపాలి.

గలతీయులు "కృపనుబట్టి పిలువబడినప్పటికీ" **భిన్నమైన సువార్త** (εἰς ἕτερον εὐαγγέλιον, *eis heteron euangelion*) కొరకు కొందరు క్రీస్తును విడిచిపెట్టారు. εἰς (*eis*) అనే విభక్తికి "నకు," "లోనికి," లేదా "ఆ ఉద్దేశము కొరకు" అని అర్థము. ఈ సందర్భములో, వేరొకదాని *కొరకు* ఒకదానిని విడిచిపెట్టడం అనే ఆలోచన ఉంది, అంటే వేరొక స్త్రీ *కొరకు* పురుషుడు ఒక స్త్రీని విడచిపెట్టడం (లేదా విడాకులు ఇవ్వడం). ధర్మశాస్త్రము యొక్క విధులను సువార్తలో కలపడం ద్వారా ఇటువంటి భయంకరమైన వ్యాపారములోనికి వారు దిగజారుతున్నారు అనే విషయం గలతీయులు బహుశా గుర్తించి ఉండరు. అయినప్పటికి, అట్టి క్రియలు ఒక వ్యక్తి ఎన్నటికిని రక్షింపబడలేని ఒక న్యాయమైన విధానముతో క్రీస్తు రక్షణను మార్పిడి చేసుకొనేంత కంటే మరి లోతైన అర్థము ఏమీ ఇందులో లేదు అని పౌలు వారికి స్పష్టపరచాడు (3:10-12).

**వచనము 7.** ఈ "భిన్నమైన సువార్త" వాస్తవానికి **మరియొక సువార్త కాదు.** శాస్త్రీయంగా మాట్లాడితే, "భిన్నము" అనే మాటకు గ్రీకు పదము (ἕτερος, *heteros*) ఒక ప్రత్యేకమైన లేదా ఒకేవిధంగా లేనిదానిని సూచించవచ్చు. "వేరొక" (ἄλλος, *allos*) అనే మాట కొన్నిసార్లు "అదనంగా" అనే అర్థాన్ని కూడా ఇస్తుంది. శైలీబేధములను సూచించడానికి కొన్నిసార్లు ఈ పదములు పర్యాయపదములుగా ఉపయోగించబడ్డాయి.[12] ఈ రెండు పదములకు ఉన్న గొప్ప వ్యత్యాసములను బహుశా పౌలు అలోచించి ఉండడు. ఇక్కడ విషయమేమంటే - ఈ రెండు పదములలో ఏది వాడినప్పటికీ - గలతీయలో ఈయన మునుపు ప్రకటించిన సువార్తకు (మరియు "శుభవార్తకు") భిన్నమైనదేదైనా "వాస్తవానికి" అది శుభవార్తే కాదు. ఈ వాక్యభాగములో "వాస్తవానికి" అనే పదము లేకపోయినప్పటికీ, ఈ వాక్యభాగామంతటి నేపథ్యంలో NASB ఈ మాటను అదనంగా చేర్చడం మరింత అర్థాన్నిస్తుంది.

ఈ వచనము మిగిలిన భాగములో విషాదమైన పరిస్థితిని చూస్తాము: **క్రీస్తు సువార్తను చెరుపగోరి మిమ్మును కలవరపరచువారు కొందరున్నారు.** "కొందరు" అంటే

పౌలు వ్యతిరేకులు, యూదావాదులు. 2:4లో పౌలు "మనలను దాసులుగా చేసికొనవలెనని క్రీస్తుయేసువలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగుచూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరులవలన జరిగినది" అని చెప్పినప్పుడు ప్రస్తావించిన సహోదరుల వంటివారే ఈ వ్యక్తులు (4:17; 5:10; 6:12, 13 చూడండి). ఈ యూదావాదులు గలతీయులను కూడా "కలవరపెడుతున్నారు." "కరవరపెట్టడం" అనే మాట ταράσσω (*tarassō*) అను గ్రీకు పదము నుండి వస్తుంది, దీని అర్థము "అంతర్గత సంక్షోభమును కలిగించడం, రెచ్చగొట్టడం, కలవరపరచడం, కలయబెట్టడం, ఆందోళనలోనికి నెట్టడం."[13] అపొస్తలుల కార్యములు 15:24లో వ్రాయబడినట్లుగా యెరూషలేములో జరిగిన సభ ఫలితముగా అన్యులైన సహోదరులకు సంఘపెద్దలు వ్రాసిన పత్రికలో కూడా ఈ పదము వస్తుంది: "కొందరు మాయొద్దనుండి వెళ్లి, తమ బోధచేత మిమ్మును కలవరపరచి [*tarassō*], మీ మనస్సులను చెరుపుచున్నారని వింటిమి. వారికి మేమధికారమిచ్చి యుండలేదు."

వారి సందేశము ద్వారా, యూదావాదులు "క్రీస్తు యొక్క సువార్తను చెరుపుచున్నారు." "చెరుపుచున్నారు" అనేచోట పౌలు ప్రయోగించిన పదము (μεταστρέφω, *metastrephō*)ను "మార్చడం" లేదా "సవరించడం" అని కూడా చెప్పవచ్చు. ఈ పదము క్రొత్తనిబంధనలో వేరే రెండు వాక్యాలలో కూడా వస్తుంది. ఆ వాక్యములలో, ఒక విషయము దానికి పూర్తి వ్యతిరేకమైన విషయానికి మార్చబడినట్లు తెలుస్తుంది. యోవేలు 2:31ను సెప్టూజింట్ (LXX)లో ప్రస్తావిస్తూ, పేతురు అపొస్తలుల కార్యములు 2:20లో "సూర్యుడు చీకటిగాను చంద్రుడు రక్తముగాను *మారుదురు*" (ఉద్ఘాటన జోడించబడినది) అని చెప్పాడు. యాకోబు 4:9లో "మీ నవ్వు దుఃఖమునకును మీ ఆనందము చింతకును *మార్చుకొనుడి* (ఉద్ఘాటన జోడించబడినది) అని చదువుతాము. "మార్చడం" అనే మాటకు గ్రీకు భాషలో చెప్పబడిన గొప్ప పరివర్తనను గూర్చి ఈ వాక్యాలు ఉదాహరిస్తున్నాయి.

క్రీస్తులో ఉన్న స్వాతంత్ర్యములో పాలిభాగస్తులవ్వుతున్న వారిపై ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను బలవంతము చేయడం ఖచ్చితముగా సమూల వక్రబుద్ధి అని చెప్పవచ్చు. యోవేలు 2:31లో ఉన్న మాటలలో వివరించబడిన మార్పు యొక్క సమూలత వలెనే, క్రైస్తవులపై ధర్మశాస్త్రమును బలవంతము చేయడం అనేది "క్రీస్తు మహిమ యొక్క సువార్త ప్రకాశము" నుండి వారిని "ఈ యుగ సంబంధమైన దేవత అవిశ్వాసులైనవారి మనో నేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసెను" (2 కొరింథీ. 4:4) అని చెప్పబడిన వారియొక్క నిరీక్షణలేని చీకటిలోనికి నెట్టడంతో సమానము.

తన పేరులు ధర్మశాస్త్రములో లోతుగా ఉంచుకొని అన్యజనులతో ఏవిధమైన సహవాసమూ లేకుండా నిషేధింపబడిన ఒక యూదామతపు క్రైస్తవుడు వారిని తక్కువ చూపు చూడడానికి శోధింపబడతాడు అనే విషయమును చాల తేలికగానే అర్థం చెసుకొనవచ్చు. "గ్రుడ్డివారికి త్రోవచూపువాడను, చీకటిలో ఉండువారికి వెలుగును, బుద్ధిహీనులకు శిక్షకుడను, బాలురకు ఉపాధ్యాయుడనై యున్నానని" (రోమా. 2:19, 20) చెప్పుకొనుటకు అతడు చాలా స్థైర్యంతో ఉంటాడు. "తాము చెప్పువాటినైనను, నిశ్చయమైనట్టు రూఢిగా పలుకువాటినైనను గ్రహింపక పోయినను ధర్మశాస్త్రోపదేశకులై

యుండగోరి నిష్ ప్రయోజనమైన ముచ్చటలకు తిరిగిన" (1 తిమోతి 1:7) వారిలోనే వీరు కూడా చేర్చబడతారు.

క్రీస్తునందు విశ్వాసము వచ్చిన తరువాత, యూదామత వాద సహోదరులను అవిశ్వాసులుగా వర్గీకరించకూడదు. అయినప్పటికీ, పౌలు దినాలలో చాలామంది యూదా విశ్వాసులు అన్యులను వారితో సమానముగా అంగీకరించుటలోని అసమర్థత అనునది సంఘము యొక్క అత్యంత విస్తృతమైన సమస్యలలో ఒకటిగా ఉన్నది (2:11, 12; అపొ. 11:1-3 చూడండి).

**వచనము 8.** ఏ కారణము వలనైనను అపొస్తలుడు నిజమైన సువార్తను మార్చలేడు. స్థిరమైన పరిష్కారముతో, అతడు ఇలా ప్రకటించెను, **మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక**! కోయినే గ్రీకులో ("అయినను" ఉపవాక్యాలతో) షరతులతో కూడిన అనేక నిర్మాణాలు కలవు. సంభావనార్థక క్రియతో ఉన్న - ఈ ప్రత్యేకమైనది ἐάν (*ean*) - ఒక అసంభవ పరిస్థితిని సూచిస్తుంది. "మేము" అను బహువచన సర్వనామమును ఉపయోగించుట ద్వారా ఆయనను మరియు గలతీకి ఉన్న మొదటి సువార్త పనికొరకు సహకారియైన బర్నబాను పౌలు సూచిస్తున్నాడు. మరియొక సువార్తను గలతీయులు అంగీకరించుట అనునది ఊహించలేనిది.[14] "పరలోకము నుండి వచ్చు దూత" అను పౌలు యొక్క సూచన, 1 కొరింథీ. 13:1లో "దేవదూతల భాషలతోను . . ." ఉన్నదానివలె, అతిశయోక్తిసందర్భమై యుండాలి. అలాంటి పరలోక దూతయైనను మరియొక సువార్తను ప్రకటించుట ద్వారా ఈ దేవుని శాపము క్రింద పడునని అపొస్తలుడు చెప్పుచున్నాడు!

పౌలు యొక్క "అయినను" అనునది అలా జరిగినట్లైతే ఖచ్చితమైన ఫలాన్ని శక్తివంతంగా స్పష్టం చేస్తుంది; ఇది సువార్త సందేశమును మార్చుటకు ప్రయత్నించు ఎవరైనా, వారిపై దేవుని శాపమును (ἀνάθεμα, *anathema*) బలపరుస్తుంది. ఖండించబడుతున్న ఈ ముప్పు రక్షించే సువార్త యొక్క ఆదిమ సమయము నుండి, దేవుని హృదయములో దాగియున్న మర్మము యొక్క గొప్ప విలువను నొక్కిచెబుతుంది (ఎఫెసీ. 3:9 చూడండి). నశించిపోయిన వారికొరకు ఈ సందేశము దేవుడు ముందుగా నిర్ణయించిన ప్రణాళిక, సృష్టిలోని ఆయన ముఖ్య ఉద్దేశము ఆయన కుమారునిలో నెరవేర్పులోనికి వచ్చెను. అది ప్రేమ, కృప, దయ అను ఆయన స్వీయ-ప్రత్యక్షత. ఒకడు క్రీస్తులో మాత్రము ప్రత్యేకముగా కనిపించు ఈ "నిత్యజీవపు వాక్కుల" జోలికి పోకూడదు (యోహాను 6:68)!

"మేము మీకు ప్రకటించినదానికి విరుద్ధముగా," అను వాక్యములో "విరుద్ధముగా" అనునది విభక్తిని παρά (*para*) అనువదిస్తుంది. ఈ పదమును "పాటు," "అతీతముగా," "దానికన్నా," "మించి," "అది కాకుండా" అని కూడా చెప్పవచ్చు. ఈ సందర్భములో, పౌలు యొక్క అర్థము స్పష్టమైనది: దేవుని యొక్క వాక్యమునకు ఒకడు ఎప్పుడూ ఏమీ "చేర్చకూడదు" లేదా "తీసివేయకూడదు". ఈ హెచ్చరిక పాతనిబంధన మరియు అదేవిధముగా క్రొత్త నిబంధనలో కూడా కనబడుతుంది (ద్వితీ.

4:2; 12:32; సామెతలు. 30:5, 6; ప్రకటన. 22:18, 19). సువార్తకు ధర్మశాస్త్ర సిద్ధాంతాలను చేర్చుట నిషేధించబడినది అనునది గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క ముఖ్య ఉద్దేశం.

"అతడు శాపగ్రస్తుడవును గాక!" అని 8వ వచనము యొక్క చివరి భాగమును NASB అనువదిస్తుంది. ἔστω (*estō*) క్రియ అనేది εἰμί (*eimi*) యొక్క తృతీయా వాచక ఆజ్ఞరూపకము, మరియు దీనిని ఆంగ్లములో పునరిత్పత్తి చేయుట కష్టము. బహుశా అత్యుత్తమ అనువాదము ఏమనగా "అతడు శపింపబడును గాక!" లేదా "అతడు శాపగ్రస్తుడవును గాక!" ఇది కేవలం పౌలు యొక్క కోరిక కాదు.[15] బదులుగా, పౌలు ప్రభువు కొరకు దేవునిచేత నియమించబడిన రాయబారియైనందున (1:1) అతడు ఈ శాపమును ప్రకటించినప్పుడు, ఇది దేవునికి సంబంధించిన ఒక ప్రకటన యొక్క శక్తిని కలిగియుంది.

**వచనము 9.** 8వ వచనపు మాటను పౌలు పునరుద్ఘాటించాడు: **మేమిదివరకు చెప్పినప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక!** ఈ సంఘాలలో అతడు మరియు బర్నబా ప్రకటించిన సువార్తలో ఏదైనా మార్పును పౌలు ఎంత తీవ్రముగా చూచెనో పునరావృతం చూపిస్తుంది. క్రొత్త నిబంధనలో శక్తిమంతమైన వాక్కులను మనము వెదికినప్పుడు, కొన్ని వాక్యభాగాలు 8 మరియు 9 వచనాల యొక్క తీవ్రతతో సరిపోలవచ్చు. సాంస్కృతిక పరిగణలు అప్పుడు, శతాబ్దాలుగా వెళ్లిపోతాయి, మరియు ఇటీవలి వేదాంతపరమైన భ్రమలు పౌలు మాటల యొక్క శక్తిని మరియు నిశ్చయత్వమును మార్చవు. సువార్తను మార్చుట అనునది శపింపబడాలి! ఈ బోధను పట్టించుకోకుండా ఉండుటకు ఎంపిక చేసుకొనే వారికొరకు విపత్తు దాగియుంది.

## మనుష్యులను కాదు, దేవుని సంతోషపెట్టాలను పౌలు యొక్క కోరిక (1:10)

**[10]ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోష పెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును.**

**వచనము 10.** పౌలు వివిధ కోణాలలో తన యూదా ప్రత్యర్థుల నుండి దాడికి లోనవుతున్నాడు. **ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా?** అని అతడు అడిగెను. ధర్మశాస్త్రంలోని ముఖ్యమైన అవసరాలను-ముఖ్యంగా అన్యులు అసహ్యముగా కనుగొన్నవాటిని తొలగించుట ద్వార తన శ్రోతలను ప్రోత్సహించుటకు సువార్తను చెప్పుటను బట్టి యూదులు పౌలును నిందించారు. వారితో-ఇశ్రాయేలు యొక్క పురాతన విశ్వాస

విజేతలు సహవాసము చేయుటకు అంగీకరించబడుటకు ఈ అవసరాలు అనునవి ఒకనికి ముఖ్యమని యూదులు గ్రహించారు.

ఒకడు యూదుల యొక్క మనసును అర్థముచేసుకోవాలంటే, దేవుని యొక్క ప్రత్యేకమైన నిబంధనా జనముగా ఉండుటకు దేశములలో నుండి దేవుడు ఇశ్రాయేలును ఎంపిక చేసికొనెను అని అతడు జ్ఞాపకముచేసికొనవలెను (నిర్గమ. 19:5, 6). కొర్నేలి కుటుంబము యొక్క మార్పుతో ప్రారంభించిన, అన్యజనుల అంగీకారం అనునది, యెరూషలేములో ఉన్న సంఘమును ఆశ్చర్యపరచింది (అపొ. 11:1-3). ఈ సంఘటనతో సంబంధం ఉన్న అసాధారణమైన దృగ్విషయం ఉన్నప్పటికీ, పేతురు తన ఆత్మ రక్షణ కొరకు పోరాడుచున్నాడు: "దేవుని అడ్డగించుటకు నేను ఏపాటివాడిని?" (అపొ. 11:17). మరియు, పేతురు సాక్ష్యమును, దానియొక్క స్పష్టమైన ప్రాముఖ్యతకు సంఘము యొక్క అంగీకారం అసూయతో వచ్చినట్లు కనిపిస్తోంది; ఎందుకనగా "వారు ఈ మాటలు విని మరేమి అడ్డము చెప్పక [ἡσυχάζω, *hēsuchazō*[16]] 'అట్లైతే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని చెప్పుకొనుచు దేవుని మహిమపరచిరి'" (అపొ. 11:18).

సంఘం సూత్రప్రాయంగా క్రైస్తవ మత ప్రచారానికి అంగీకరించినప్పటికీ, ఆ పని ఎలా విజయవంతమవుతుందని వారు ఊహించలేదు. అంతేగాక, అన్య విశ్వాసులు ధర్మశాస్త్రమును పాటించుటకు మినహా కొందరు యూదా క్రైస్తవులు సంఘములోని సమానత్వమును అడ్డగించుట కొనసాగించారు. పౌలు రోమా సామ్రాజ్యమంతట సంబంధం కలిగియున్న అనేక సమాజాలలో ఇదే జరిగింది (2:11-14; 5:1-6; రోమా. 2:25-29; 3:19-31; ఫిలిప్పీ. 3:1-3; కొలస్సి. 2:8-17). చివరకు అపొస్తలుల మరియు పెద్దల పాలక సంస్థ యొక్క శాసనం బయటకు పోయిన (అపొ. 15:22-29), యెరూషలేములో కూడా, యూదా క్రైస్తవులు ధర్మశాస్త్రానికి కట్టుబడి యుండి మరియు తరువాత సంవత్సరాలలో అన్యుల సహవాసాలను అడ్డుకోవడమే కొనసాగించారు (అపొ. 21:20-26).

వారికి అసహ్యమైన సున్నతి అను విషయమును తొలగించుట ద్వారా పౌలు వారి మధ్యలో ప్రీతిని పొందుటకు ప్రయత్నించుట వలన పౌలు నిందించబడెను.[17] వాస్తవముగా, హింసను తప్పించుకొనుటకు అన్యులైన యూదుల యొక్క ప్రీతిని పొందుటకు ప్రయత్నించేది ఆయన యొక్క యూదా క్రైస్తవ ప్రత్యర్థులు. "శరీరవిషయమందు చక్కగా అగపడగోరువారెవరో వారు తాము క్రీస్తు యొక్క సిలువ విషయమై హింసపొందుకుండుటకు మాత్రమే సున్నతిపొందవలెనని మిమ్మును బలవంతము చేయుచున్నారు," అని చెప్పే, 6:12 నుండి ఇది స్పష్టమవుతున్నది. (6:12, 13పైనున్న వ్యాఖ్యలు చూడండి.)

యూదుల మనస్సుకు, సున్నతి, అనునది "ఒడంబడికకు సూచనగా" ముఖ్యమైనది-మొదట అబ్రాహాముతో, తరువాత ఇశ్రాయేలు ప్రజలతో కూడా (ఆది. 17:10, 11; లేవీ. 12:1-3; అపొ. 7:8). ఒక ఆచార, శస్త్రచికిత్స క్రియ కన్నా చాలా ఎక్కువ, అది మోషే ధర్మశాస్త్రానికి ఒక ముఖ్యమైన సంబంధాన్ని సూచిస్తుంది. అందుకే, చాలామంది యూదా క్రైస్తవులు దానిని రక్షణ కొరకు అవసరమైనదిగా దృష్టించారు

(అపొ. 15:1, 5). గలతీయుల లేఖలో తరువాత, పౌలు ఈ అభిప్రాయాన్ని నిరాకరించాడు (5:1-4).

**నేనిప్పటికిని మనుష్యులను సంతోష పెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును** అని చెప్పుట ద్వారా, అపొస్తలుడు తన సొంత ప్రశ్నలకు జవాబిచ్చెను. ఆయన పరిచర్య అంతటిలో, దేవుని సేవించుటను గూర్చియున్న పౌలు యొక్క లక్ష్యం, క్రీస్తుకు మరియు సంఘముకు వ్యతిరేకముగా ఉన్నవారితో అనేక పోరాటాలకు దారితీసింది. అతడు "క్రీస్తు దాసుడు కాకపోతే" (రోమా. 1:1; ఫిలిప్పీ. 1:1 చూడండి) తాను అనేక హింసలను మరియు కష్టాలను తప్పించుకొని యుండవచ్చును (2 కొరింథీ. 11:23-28 చూడండి). "దాసుడు" అను పదమునకు గ్రీకు పదము δοῦλος (*doulos*), దీనికి "బానిస" అని అర్థము. క్రీస్తునకు పౌలు యొక్క ఏకపక్ష విధేయతను ఈ పదము నొక్కి చెబుతుంది.

పౌలు యొక్క జవాబులోని "ఇప్పటికి" (ἔτι, *eti*) అను పదము, తన మార్పునకు ముందు, మనుష్యులను సంతోషపెట్టుటకు చూచెను-కానీ అతడు తరువాత అలా చేయలేదు అనుదానిని సూచిస్తుంది.[18] తాను క్రైస్తవునిగా మారుటకు ముందు పౌలును గూర్చియున్న ఇతర వాక్యభాగాలతో ఈ ఆలోచనను ఎలా అనుబంధించవచ్చు?

ఒకటి కంటే ఎక్కువ సందర్భాలలో, క్రైస్తవులను హింసిస్తున్నప్పుడు కూడా, దేవుని గూర్చి మంచి మనసాక్షిని కలిగియున్నానని అపొస్తలుడు ప్రకటించెను (అపొ. 23:1; 26:9). ఏదేమైనా, ఆశ్చర్యకరంగా, ఆ సమయంలో తన మనస్సాక్షి ఈ కార్యకలాపానికి సంబంధించిన కొన్ని దుర్వినియోగాలతో పోరాడడం మొదలైంది. అలాంటి ప్రశ్న పౌలు సహజ స్వభావాన్ని సూచిస్తుంది. ఒకడు తన బలమైన నమ్మకాలను మరియు అంకితమైన ఉత్సాహాన్ని సహేతుకముగా ప్రశ్నించలేకపోయినప్పటికీ, పౌలు యొక్క వ్రాతలలోని సున్నితత్వము మరియు దయ కొరకు ఉన్న తన గొప్ప సామర్థ్యాన్ని అతడు గ్రహించుటలో విఫలము కాడు (4:19, 20; 1 థెస్స. 2:7, 8). బహుశా, ఈ సమయములో, ఇతరుల బాధలను-ముఖ్యంగా తాను వారిపై దాడిని మరియు హింసను జరిపించినప్పుడు స్థిరమైన విశ్వాసాన్ని కొనసాగించినవారి యొక్క శ్రమలను చేసినప్పుడు పౌలు స్వయంగా పౌలు శ్రమపడుట ప్రారంభించియుండవచ్చు. ఇది స్తెఫనుపై రాళ్లు విసురుటలో ప్రత్యేకముగా నిజం కావచ్చు (అపొ. 6:8-8:1), ఈ వాదన పౌలు యొక్క మనస్సులో కొనసాగియుండవచ్చు. దమస్కు రహదారిపై యేసు పౌలుతో (సౌలు అని కూడా పిలువబడెను) మాట్లాడిన పదాలకు ఈ అంతర్గత సంఘర్షణ నేపథ్యముగా పనిచేయవచ్చు: "మునికోలలకు ఎదురు తన్నుట నీకు కష్టము" (అపొ. 26:14).

పౌలు దేవుని సేవ చేయునని ఎన్నడూ అనుకోకపోయినా, తన సమకాలికుల యొక్క మెప్పు ద్వార అతడు సగం ప్రేరేపించబడియుండవచ్చు. నిలబడాలను కోరిక ఒక యువకునిగా పౌలును గూర్చిన క్రొత్త నిబంధన యొక్క వివరణతో బాగా సరిపోతుంది. అతడు మంచి కుటుంబము నుండి వచ్చిన స్వతంత్ర రోమా పౌరుడు అదే విధంగా ప్రఖ్యాతి కలిగిన బోధకుని (గమలీయేలు) యొద్ద, అతడు తన వయస్సులోని అనేక మందికిపైగా సమర్థవంతమైన ఒక తెలివైన విద్యార్థి (1:14; అపొ. 22:3, 27, 28).

క్రైస్తవులను వెదకి వారిని హింసించుటకు తన సొంత చొరవతోనే ప్రధాన యాజకుని యొద్దనుండి అధికారపత్రాలను పొందాడు (అపొ. 9:1, 2). బహుశా అతడు యూదా మతములో విశ్వాసం యొక్క ఒక గొప్ప సంరక్షకునిగా తెలుపబడాలి అని అనుకున్నాడు.

## పౌలు యొక్క దైవిక పిలుపు మరియు ప్రారంభ పరిచర్య (1:11-24)

1:11-2:21 యొక్క కథనంలో, పౌలు తన అపొస్తలత్వాన్ని మరియు తాను బోధించిన సువార్తను కాపాడుకున్నాడు. తాను వాస్తవముగా గలతీయులకు ప్రకటించిన సందేశము దేవుని యొద్ద నుండి వచ్చినదే కానీ, మనుష్యుల వద్ద నుండి కాదని స్థాపించుట అనునది అతని ఉద్దేశము. ఈ విభాగం యొక్క మొదటి భాగం, 1:11-24, పౌలు యొక్క దైవిక పిలుపును మరియు తన పరిచర్య యొక్క ఆదిమ సంవత్సరములను కలిగియుంది.

### దర్శనము ద్వారా పొందుకొనిన సువార్త (1:11, 12)

**[11]సహోదరులారా, నేను ప్రకటించిన సువార్త మనుష్యుని యోచనప్రకారమైనది కాదని మీకు తెలియ జెప్పుచున్నాను. [12]మనుష్యునివలన దానిని నేను పొందలేదు, నాకెవడును దాని బోధింపనులేదు గాని యేసుక్రీస్తు బయలుపరచుటవలననే అది నాకు లభించినది.**

**వచనము 11.** పౌలు పరిచయ నిబంధనతో తన లేఖలో ఈ క్రొత్త విభాగాన్ని ప్రారంభించాడు: **సహోదరులారా, మీకు తెలియ జెప్పుచున్నాను.** γάρ (*gar*, “for”) నకు బదులుగా, δέ (*de*, “and” or “but”) అని అనేక గ్రీకు రాతప్రతులు కలిగియున్నవి. ఆ పఠనం ఆధారముగా, NKJV ఈ అనువాదాన్ని అందిస్తుంది: “సహోదరులారా, నేను మీకు తెలియచేసితిని.” NASB లో ఉన్న “నేను మీకు తెలియ జేసితిని” అను దానికన్నా “నేను తెలియ జెప్పుచున్నాను” అనునది γνωρίζω (*gnōrizō*) క్రియ యొక్క మరింత శబ్దార్థ ప్రకారమైన అనువాదము. ఈ లేఖలో ఒక క్రొత్త విభాగాన్ని లేదా ఉప విభాగాన్ని ప్రారంభించుటకు “సహోదరులారా” అను పదము తరచూ ఉపయోగించబడినది (1:11; 3:15; 4:12, 31; 5:11, 13; 6:1, 18).

తాను **ప్రకటించిన సువార్త మనుష్యుని యోచనప్రకారమైనది కాదని** తన పాఠకులకు అపొస్తలుడు తెలియజేస్తున్నాడు. “ప్రకారము” అనునది κατά (*kata*) అను విభక్తి యొక్క శబ్దార్థ అనువాదము. “మనుష్యుని యోచనప్రకారమైనది కాదు” అను వాక్యమును క్రియాశీలకమైన సమానార్థమిచ్చు “మానవుడు చేసినది కాదు” అను వాక్యముగా NIV1984 అనువదించినది. ఈ అనువాదం ఆలోచన యొక్క సారమును బంధిస్తుంది. పౌలు మరియు తన జతపనివారిచే ప్రకటించబడిన సువార్త మనుష్యుని నుండి వచ్చినది కాదు. ఇది మానవ చాతుర్యము యొక్క పరిధిని మరియు సమతలమును మించినది.[19]

పౌలు యొక్క ఉద్దేశమేమనగా, తాను ప్రకటించిన సువార్త ఏ మానవ సంస్థ కన్నా స్వతంత్రంగా ఉందని చెప్పడమే. ఏ విధముచేతనైనను అది ఇతర అపొస్తలులపై ఆధారపడలేదు (అందువలన వారు ప్రకటించిన సందేశము కన్నా నాసిరకమైనది లేదా తక్కువ నమ్మకమైనది).

**వచనము 12.** ఈ సువార్తను గూర్చిన అనేక సత్యములు ఇప్పుడు నిర్ధారించబడినవి. మొదటిగా, పౌలు ఈ సువార్తను **మనుష్యుని నుండి పొందలేదు.** "పొందుట" అనునది παραλαμβάνω (*paralambanō*) అను క్రియ నుండి వచ్చినది, ఇది తరచుగా మౌఖిక సాంప్రదాయం యొక్క స్వీకరణను సూచిస్తుంది.[20] మనుష్యుని ద్వార సందేశము అతని యొద్దకు రాలేదు.

రెండవదిగా, పౌలునకు సువార్త **బోధింప**లేదు. "బోధించుట" అనునది διδάσκω (*didaskō*) అను క్రియ నుండి వచ్చినది, ఇది అనధికార బోధనను మరియు అధికారిక బోధనను సూచిస్తుంది ("ఒక తరగతిలో లేదా ఒక గురువు పాదాల యొద్ద"[21]). అతడు దానిని పొందుకున్న విధానం అనునది మానవ సమాచారము యొక్క సాధారణ సందేశాత్మక ప్రక్రియ కాదు.

మూడవదిగా, **యేసుక్రీస్తు బయలుపరచుటవలననే** పౌలునకు సందేశం లభించినది. "బయలుపరచుట" (ἀποκάλυψις, *apokalupsis*) అను పదము ఒక దైవ బహిర్గతమును సూచిస్తుంది. అతడు ఒక ప్రేరేపిత ప్రవక్త ముఖాంతరము సువార్తను స్వీకరించాడు. దేవుని యొద్ద నుండి అలాంటి సందేశములను పొందిన వారి యొక్క ఉదాహరణలను పాతనిబంధనలో అదే విధముగా క్రొత్త నిబంధనలో కనుగొనగలము.

"యేసుక్రీస్తు" అనే పదబంధం, దేవుని నుండి వచ్చిన దర్శనం యొక్క విషయం (లేదా అంశం) యేసు అని సూచిస్తుంది. మరియొక సాధ్యమైన అనువాదమేమనగా "యేసు క్రీస్తు నుండి," ఆయనే దర్శనము యొక్క మూలము (లేదా కర్త) అని ఇది సూచిస్తుంది. ఈ ఐచ్ఛికం ముందు పంక్తులతో బలమైన విరుద్ధమును రూపిస్తుంది. "ఏ *మనుష్యుని నుండి* నేను దానిని పొందుకొనలేదు, నేను ఎవరిచేత బోధింపబడలేదు; కానీ, *యేసు క్రీస్తు* యొక్క ప్రత్యక్షత వలననే నేను దానిని పొందుకొన్నాను," అని NIV చెప్పుచున్నది (ఉద్ఘాటన జోడించబడినది; NCV; CEV; NLT చూడండి).

ఈ సందర్భములో పౌలు సూచించుచున్నది ఏ దైవిక "ప్రత్యక్షత"? దమస్కునకు ఉన్న మార్గములోని దర్శనములో కనిపించిన పునరుత్థానుడైన ప్రభువు యొక్క ప్రత్యక్షతా (అపొ. 9:3-6)? అది బాప్తిస్మం పొందిన వెంటనే, "నీవు దృష్టి పొంది, పరిశుద్ధాత్మతో నింపబడునట్లు" (అపొ. 9:17) అను అననీయ పదాల ద్వారా ఊహించబడినదా? కొంతకాలము తరువాత, "ఆయనే దేవుని కుమారుడు అని చెప్పుట ద్వారా పౌలు సమాజమందిరాలలో యేసుని ప్రకటించుట ప్రారంభించెను" (అపొ. 9:20). "అయితే సౌలు మరి ఎక్కువగా బలపడి - ఈయనే క్రీస్తు అని రుజువు పరచుచు దమస్కులో కాపురమున్న యూదులను కలవరపరచెను" అని కూడా వాక్యము చెబుతుంది (అపొ. 9:22).

"పరిశుద్ధాత్మతో నింపబడెను" (అపొ. 9:17) అనునటువంటి వ్యక్తీకరణలు లేఖనములలో ఎప్పుడూ ఒకే అర్థమునివ్వవు, ప్రత్యేకముగా లూకా వ్రాతలలో.

ప్రతిఫలంగా, అపొ. 9:20ను గూర్చి అనేక ప్రశ్నలు తలెత్తవచ్చు. ప్రవచనాత్మకంగా మాట్లాడుటకు పౌలు వెంటనే ప్రేరేపించబడెనా, అది ప్రేరేపణ ద్వారా? అతడు "ఎక్కువగా బలపడుట" అతనిలో ఉన్న ప్రవచనాత్మక సామర్థ్యత పెరుగు ప్రక్రియకు ప్రారంభమని అపొ. 9:22 సూచించుచున్నదా? అలాగైతే, తాను అరేబియాలో నివసించిన సమయములో (1:17) ఈ సామర్థ్యత దానియొక్క పూర్తి పరిపక్వతకు వచ్చినదా?

అలాంటి ప్రశ్నలకు ఖచ్చితమైన జవాబు ఇచ్చుట అనునది అసాధ్యము మరియు వాటిని గూర్చిన ఊహాగానాలు తక్కువ విలువను కలిగియున్నవి. కొన్ని సందర్భాలను ఎలా నిర్వహించాలో అని అతనికి ప్రత్యేక సమాచారము మరియు సూచనలు ఇచ్చుట ద్వారా, ప్రభువు పౌలునకు ప్రత్యక్షమగుట కొనసాగించెనని లేఖనాలు సూచిస్తున్నాయి (అపొ. 18:9, 10; 23:11; 2 కొరింథీ. 12:9; అపొ. 16:9; 27:23, 24 చూడండి).

ఎప్పుడు, ఎక్కడ, ఎలా, లేదా ఎన్ని వాయిదాలలో పౌలు సువార్తను పొందుకొనెను అను దానియొక్క విషయమేమిటి? ఆ విషయాలన్నీ - స్పష్టతతో వాక్యము మనకు చెప్పేది ఏమనగా - "యేసుక్రీస్తు బయలుపరచుటవలననే అతడు [దానిని] పొందుకొనెను." సువార్త అంతటిని ఒకే ఒక్క, అకస్మికముగా వెల్లడైనట్టుగా దీనిని అర్థముచేసుకొనుటకు ఒకడు శోధింపబడవచ్చు. అయితే, గ్రీకులో అనిర్దిష్టికమైన ఉపపదము ("a" or "an") వలె అలాంటి విషయం లేనందున, ఈ వ్యాకరణ కొనపై ఒక ఉదాహరణను నిర్మించుటకు ప్రయత్నించకూడదు. బహుశా ఉపపదము లేకుండా మనము వాక్యమును అనువదించవలెను: "యేసు క్రీస్తు ప్రత్యక్షత ద్వారా." ఆంగ్లములో ఇది కొంచెం ఇబ్బందికరమైన శబ్దం అయినప్పటికీ, పౌలు వక్కాణించుచున్న ముఖ్య విషయమును అది బయటకు తెస్తుంది: అతడు మనుష్యుని ద్వారా సువార్త సందేశమును పొందుకొనలేదు, కానీ బదులుగా యేసు నుండి కలిగిన దైవిక దర్శనం ద్వారానే పొందుకొనెను.

## సువార్త యొక్క రూపాంతర శక్తి: హింసకుని నుండి బోధకుని వరకు

## (1:13-17)

**[13]పూర్వమందు యూదమతస్థుడనై యున్నప్పుడు నేను దేవుని సంఘమును అపరిమితముగా హింసించి నాశనముచేయుచు [14]నా పితరుల పారంపర్యాచారమందు విశేషాసక్తి గలవాడనై, నా స్వజాతీయులలో నా సమానవయస్కులైన అనేకులకంటె యూదుల మతములో ఆధిక్యతనొందితినని నా నడవడినిగూర్చి మీరు వింటిరి.**
**[15]అయినను తల్లిగర్భము నందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, తన కృపచేత నన్ను పిలిచిన దేవుడు నేను అన్య జనులలో తన కుమారుని ప్రకటింపవలెనని**
**[16]ఆయనను నాయందు బయలుపరప ననుగ్రహించినప్పుడు మనుష్యమాత్రులతో నేను సంప్రతింపలేదు. [17]నాకంటె ముందుగా అపొస్తలులైన వారి యొద్దకు యెరూషలేమునకైనను వెళ్లనులేదు గాని వెంటనే అరేబియా దేశములోనికి వెళ్లితిని; పిమ్మట దమస్కు పట్టణమునకు తిరిగి వచ్చితిని.**

సంఘమును హింసించుట దగ్గర నుండి సువార్త యొక్క బోధకునిగా మారుట అనునది పౌలు యొక్క జీవితములోని సువార్త యొక్క పరివర్తనా శక్తిని చూపిస్తుంది.

**వచనము 13.** ఈ వచనం మరియు తరువాతది పౌలు యొక్క క్రైస్తవ జీవితమునకు యూదా మతంలో ముందు ఉన్న జీవితమును సంగ్రహంగా తెలుపుతుంది. ఈ విభాగము గొప్పది ఎందుకనగా, పాపులకు "ప్రధాని"గా (1 తిమోతి. 1:15; KJV) తనను తాను దృష్టించుటకు పౌలును నడిపించిన వృత్తిని అది ఏర్పరచినప్పటికి, ఇది హెచ్చు యొక్క గుణాలైన అంశాలను కూడా కలిగియుంది. అపొస్తలులు అందరిలో పౌలు యొక్క సాక్ష్యం ప్రత్యేకమైనది, మరియు అది ఆయన ప్రకటించిన సువార్తకు ఒక శక్తివంతమైన సాక్షిగా ఉండేలా అతనిని చేసినది.

క్రీస్తు దగ్గరకు వచ్చు ప్రతివాడు ఒక పాపిగా రావలెను, అతనికి క్షమాపణ అవసరమైయున్నదని మరియు ఒక గొప్ప మార్పు తన జీవితానికి అవసరమైయున్నదని గ్రహించాలి. అతడు తనను మరియు తన పాపాలను ఎలా దృష్టిస్తున్నాడు అనుదానిని ఈ మార్పు కలిగియుంటుంది. అన్నింటికి పైగా, అతడు క్రీస్తులో దేవుని ఎలా చూచుచున్నాడు అనుదానిని కలిగియుంటుంది, క్రీస్తులో - దాదాపు లోతైన క్రియలో స్వీయ - అధోకరణం, ప్రేమ మరియు ఆ పాపాలను ఆయనపై వేసుకొని, సిలువలో గొల్గొతా వరకు మోసే దయ ఉన్నాయి.

పౌలు తన పాపాల యొక్క దౌష్ట్యమును బాగా ఎరిగినవాడు, అందుకని తన సాక్ష్యం చాలా ఒప్పించేదిగా ఉన్నది: **యూదామతంలో నా పూర్వ నడవడిని గూర్చి మీరు వింటిరి**. నిజంగా, తార్సువాడైన ప్రసిద్ధిగాంచిన సౌలును గూర్చి మరియు తాను ఎంత క్రూరముగా క్రైస్తవులతో వ్యవహరించెనో అనుదాని గూర్చి అందరు విన్నారు. తన మారుమనస్సులో సౌలునకు సహాయము చేయమనే ప్రభువు యొక్క సూచనను అననీయ ప్రశ్నించుటకు సౌలు యొక్క కీర్తి కారణమైనది: "అందుకు అననీయ ప్రభువా, యీ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతనిగూర్చి అనేకులవలన వింటిని" (అపొ. 9:13).

తన "ప్రధానపాపుల" ఉపన్యాసంలో (1 తిమోతి. 1:12-16), తాను కనికరింపబడుటకు పౌలు మూడు కారణములనిచ్చెను: (1) క్రీస్తు శరీరమును హింసించుట ద్వారా తాను ఏమి చేయుచున్నాడో తనకు తెలియకపోవుట, (2) యేసే క్రీస్తు అని తన అపనమ్మిక మరియు (3) "నిత్యజీవము నిమిత్తము తనను విశ్వసింపబోవువారి" (1 తిమోతి. 1:16) పట్ల దేవుని యొక్క హద్దులేని కృప ఎలా ఉందో ఒక మాదిరిగా ఈ లోకము ముందు తన సామర్థ్యమును ఎత్తి పట్టుట. "పాపులలో నేను ప్రధానిగా *ఉండే*వాడను," అని పౌలు చెప్పలేదు కానీ "నేను ప్రధాన . . ." అని చెప్పెను (1 తిమోతి 1:15; ఉద్ఘాటన జోడించబడినది).

ఆతర అపొస్తలుల వలె, దినదినము పౌలు యేసుతో కూడా నడువలేదు, ఆయనతో బల్ల వద్ద ఆనుకొనలేదు, సులువైన కానీ అత్యంత జ్ఞానము కలిగిన కొండ మీద ఆయన నోట నుండి వచ్చిన మాటలను వినలేదు. మోషే మరియు ఏలియ యొక్క సహవాసంలో మహా పర్వతంపైన క్రీస్తు యొక్క నమ్మశక్యంకాని ఆగమనమును అతడు చూడలేదు. ఆయనే దేవుని కుమారుడైన, క్రీస్తు అను గొప్ప సత్యమును వారి హృదయములపై

అచ్చువేయుటకు అనేక అద్భుతమైన సంఘటనలు రూపొందించబడ్డాయి. నిస్సందేహముగా, పౌలుకు దమస్కు దారిలో తిరిగిలేచిన మరియు మహిమపరచబడిన ప్రభువు యొక్క వ్యక్తిగత కలయిక అతని హృదయంపై పోల్చదగిన ప్రభావమును కలిగియుంది.

లేఖనాలలో గానీ క్రైస్తవ విశ్వాసమును గూర్చిన బైబిలు సంబంధమైన అదనపు రికార్డులలో గానీ - అపొస్తులుడైన పౌలు వలె ఏ ఇతర అపొస్తలుని పరిచర్యయైనా ప్రపంచాన్ని ప్రభావితం చేసినట్టు - సాక్ష్యము ఉన్నదా? పరిశుద్ధులకు సంక్రమింపజేయుటకు దేవుడు ఆత్మ ద్వారా సరిపోయేదిగా చూచే రికార్డులో, ఈ పాపులలో "ప్రధాని" యొక్క అలసిపోని భక్తికి మరియు అనంతమైన శక్తికి ఏ ఇతర మనుష్యుడు (ప్రభువు తప్ప) సరితూగడు. పౌలు క్రైస్తవునిగా మారుట అనునది మారుమనస్సు నిజముగా ఏమి అర్థిస్తుందో అనుదానికి లోకములో ఇంకను ఒక ధ్వజముగా నిలబడుతుంది. ప్రభువు వైపు తిరుగుట ద్వారా తార్సువాడైన సౌలు రక్షింపబడగలిగితే, దేవుని యొక్క కృపకు అందకుండా దాటిపోయిన ఏ వ్యక్తి ఉండడు. 1 తిమోతి. 1:16లో పౌలు యొక్క పదాలకు ఇది లోతైన అర్థము. దోషిలు కాక ఎవరు కృపను ఉన్నత స్థాయిలో రుచి చూడగలరు?

లేఖనాల్లో అనేక ఇతర వృత్తాంతాలు కూడా పౌలు యొక్క "యూదా మతములోని పూర్వ నడవడిని" గూర్చి తెలుపుతున్నాయి (అపొ. 22:3-16; 26:4-18; రోమా. 11:1; 2 కొరింథీ. 11:22; ఫిలిప్పి. 3:5-7 చూడండి). తన పూర్వ-క్రైస్తవ "జీవిత నడవడికను" (ἀναστροφή, *anastrophē*) - అదేమనగా, తన "ప్రవర్తన," "వైఖరి," లేదా"జీవిత విధానం గూర్చి మరింత చెప్పవచ్చు. ఉదాహరణకు, కిలికియలోని తార్సులో పౌలు పుట్టెను, కానీ యెరూషలేములో ధర్మశాస్త్రసంబంధమగు నిష్టయందు అత్యంత గౌరవనీయమైన పాఠశాలలో, గమలీయేలు I యొద్ద బోధకుని శిక్షణను పొందెను (అపొ. 22:3).

ప్రభువుచేత తాను పిలువబడే వరకు, పౌలు సంఘము యొక్క తీవ్రమైన ప్రత్యర్థిగా ఉన్నాడు. దమస్కునకు ఉన్న మార్గంలో క్రీస్తు యొక్క ప్రత్యక్షత అనునది యూదా మతంలో తాను అనుభవిస్తున్న ప్రతీ ప్రయోజనాన్ని కోల్పోయేలా అతనిని ప్రేరేపించినది. అది హింసకుని నుండి హింసింపబడేవానిలా పూర్తి పరివర్తనతో కూడుకొనియున్న నష్టమును, బాధను, త్యాగమును అతడు అంగీకరించేలా చేసినది. పునరుత్థానుడైన క్రీస్తు యొక్క ఘర్షణ జరుగకపోతే ఈ త్యాగాలను సహించుట కొరకు ఏ సాధ్యమైన ఉద్దేశం తాను కలిగియుండేవాడు అని పరిశీలించుటకు వారికి సవాలు చేయుట ద్వారా, పౌలు తన పాఠకుల యొక్క మంచి భావాన్ని నివేదించాడు.

**నేను హింసించేవాడిని** అనునది గ్రీకు క్రియ యొక్క చట్టబద్ధమైన అనువాదము, ఇది διώκω (*diōkō*) యొక్క అసంపూర్ణ కాలము. చాలా అనువాదాలు దీనిని సాధారణ భూతకాలములోకి అనువదించాయి, "హింసింపబడినట్లు." అసంపూర్ణము నిరంతర లేదా సమతుల్య చర్యను వ్యక్తం చేస్తుంది మరియు "హింసించబడుతూ ఉండుట" లేదా "నిరంతరం హింసించుట" అని అనువదించవచ్చు. ఇక్కడ అసంపూర్ణతను ఉపయోగించుటలో పౌలు ఖచ్చితముగా ఒక కారణము కలిగియున్నాడు అదేమనగా

మత విరోధమైన విభాగముగా నజరేయులను ఎలా చూసెనో, ఒకప్పుడు అతడు హింసించుటలో సమయమును ఎలా గడిపెనో అనునది వ్యక్తం చేయుటకు.

"శిష్యులు," "సహోదరులు," "క్రీస్తు సంఘాలు," "జ్యేష్ఠుల సంఘము," "క్రైస్తవులు," మరియు "క్రీస్తు శరీరము"తో పాటు, దేవుని యొక్క ప్రజల కొరకు క్రొత్త నిబంధనలో కనిపించే అనేక పదాలలో **దేవుని సంఘము** అనునది ఒకటి. ఈ విశేషణాలలో ఒకటి కూడా పేరును కలిగి లేదు; బదులు, సువార్తకు విశ్వాసపాత్రమైన వారియొక్క విధేయత ద్వారా, యేసు యొక్క పిలుపును అంగీకరించిన వారిని సూచిస్తున్న వివరణాత్మకమైన పదములు. ఆయన ఎంపిక చేసుకున్నవారి యొక్క సమాజానికి (ἐκκλησία, *ekklēsia*), ఇచ్చిన ప్రాంతమునకు మరియు సార్వత్రిక సంఘము మొత్తములో అలాంటి ప్రజలు జతచేయబడినారు.

ప్రత్యామ్నాయ పదబంధమైన **అపరిమితముగా** (καθ' ὑπερβολήν, *kath' huperbolēn*) అనుదానికి "పూర్తిగా," "తీవ్రమైన" అని అర్థము. ὑπερβολή (*huperbolē*) అను పదము ఆంగ్లములో ఉన్న "అలంకారము" అను పదమునకు మూలము, దీనికి "విపరీత అతిశయోక్తి" అని అర్థము. అయితే, ఇది కేవలము ఆంగ్లములో ఉన్న అర్థమే. నిజంగా, పౌలు కేవలం అతిశాయోక్తికి అనుకోలేదు. గ్రీకులో, వాస్తవ శబ్దార్థం ఏమనగా "అధికంగా," లేదా "అత్యధిక మెట్టు." పలు ఆంగ్ల అనువాదాలు ఈ పదబంధాన్ని "హింసాత్మకంగా" (NRSV), "బలముగా" (NIV), "అమితమైన ఆసక్తితో" (Phillips), "దయ లేకుండా" (GNT) అని అనువదించాయి.

పౌలు దగ్గరనున్న సహోదరుడైన మరియు సువార్త బృందములో సభ్యుడైన లూకా, తన సొంత పదాలను ఉల్లేఖిస్తూ, పౌలు క్రైస్తవులకు ఏమి చేయుచున్నాడో అనుదాని గురించి మరియొక వృత్తాంతం ఇచ్చెను: "అనేక పర్యాయములు సమాజ మందిరములన్నిటిలో వారిని దండించి దేవదూషణ చేయునట్లు బలవంతపెట్ట చూచితిని. మరియు వారిమీద మిక్కిలి క్రోధము గలవాడనై ఇతర పట్టణములకును వెళ్లి వారిని హింసించుచుంటిని" (అపొ. 26:11). "మిక్కిలి క్రోధము గలవాడనై" అను పదములు ἐμμαίνομαι (*emmainomai*) అను గ్రీకు క్రియను అనువదించుచున్నవి, అపొ. 26:24లో ఫేస్తు పౌలును సంబోధించుటకు ఉపయోగించిన రెండు పదాలతో ఇది సంబంధం కలిగియుంది: "పౌలా, నీవు వెఱ్ఱివాడవు [μαίνομαι, *mainomai*]! అతి విద్యవలన నీకు వెఱ్ఱిపట్టినది [μανία, *mania*]." "వెఱ్ఱి" మరియు "ఉన్మాది" అను ఆంగ్ల పదముల వెనుక ఈ గ్రీకు పదాలు కలవు.

సంఘమును నశింపజేయుటను గూర్చి పౌలు యొక్క ఏకాభిప్రాయమును గలతీ. 1:13 మరియు అపొ. 26:11లో ఉపయోగించిన భాష నొక్కి చెబుతుంది. నజరేయుడైన యేసును అనుసరించిన యూదా మతభ్రష్టత విభజన విభాగంగా ఆయన పరిగణించినవారిని నిర్మూలముచేయుటకు తన ప్రయత్నంలో పిచ్చి వేదనకు గురయ్యెనని అతను వెంటనే ఒప్పుకున్నాడు (అపొ. 24:5 చూడండి).

**వచనము 14.** తన పూర్వ జీవిత నడవడికను వక్కాణిస్తూ, **నా పితరుల పారంపర్యాచారామందు విశేషాసక్తిగలవాడనై, నా స్వజాతీయులలో నా సమానవయస్కులైన అనేకులకంటే యూదుల మతములో ఆధిక్యతనొందితిని,** అని

అతడు చెప్పగా, అపొస్తలుడు అసంపూర్ణ క్రియా పదమును ఉపయోగించుట కొనసాగించెను. తన స్వభావం ఆశయం ద్వారా గుర్తించబడుతుంది, మరియు తాను చేయాలని నిశ్చయించిన అంతటిని అతని శక్తంతటితో చేయాలను తాను ప్రయత్నించాడు.

గమలీయేలు I పాఠశాలలో పోటి మూలకమును గూర్చిన పౌలు యొక్క ప్రకటన మనకు ఆశ్చర్యానికి కారణమవుతుంది. బోధకులు వారి సామర్థ్యానికి అనుగుణంగా వారి విద్యార్థులకు స్థానాన్ని చేకూర్చునని మిష్నా సూచిస్తుంది.[22] యెరూషలేము యొక్క ప్రధాన పట్టణములో ప్రధాన యాజకుని యొద్ద నుండి అధికారిక పత్రములు (అపొ. 9:1, 2) సౌలు పొందినందున, అతడు తన సమకాలికుల మధ్యలో నిలబడియుండాలి. సందేహము లేకుండా యూదా పరిపాలకుల మధ్యలో అతడు అహంకారమునకు మూలము మరియు ఈ విభజన శాఖలో చేరాలని ధైర్యం చేసిన యూదులు భయపడుటకు మూలము. వారియొక్క గొప్ప బోధకుని పాదముల యొద్ద తనతో పాటు కూర్చొనిన తన సమవయస్కులకు బహుశా అతడు అసూయకు మూలము. అపొ. 5:33-39లో చెప్పబడిన గమలీయేలు "దేవుని యొక్క వీరభక్తుడైన" ఈ యువకుడు చేయుచున్న హింసను బహుశా ఆమోదించకపోవచ్చు. ఇవి అపొ. 22:3లో గ్రీకు వాక్యములో ఉన్న పౌలు యొక్క సొంత పదములు. అతని ఆసక్తి ఆ రోజులలో ఉన్న సమాజమందిరాలలో భయకంపమును పుట్టించింది.

పౌలులో మండుతున్న ఆసక్తి యొక్క కేంద్రము ఏమిటి? అతడు ఖచ్చితముగా పాలస్తీనా యొక్క రోమా నియంత్రణను పారద్రోయాలను ఆశించే అమితమైన మత-రాజకీయ జిలేతు పార్టి యొక్క సభ్యుడు కాడు. పౌలు "యూదా మతములో" (Ἰουδαϊσμός, *Ioudaismos*) పురోగమిస్తున్నాడు అను వాస్తవమును వాక్యము నొక్కిచెబుతోంది. పౌలు ఎలా యూదుల మధ్యలో పురోగతిని మరియు ప్రసిద్ధిని పొందుతున్నాడు అని ప్రకటించే, ఈ పదము క్రొత్త నిబంధనలో 1:13, 14లో మాత్రమే కనబడుతుంది.[23] మోషే ధర్మశాస్త్రం కన్నా మరింత ఎక్కువ యూదా మతం కలిగియుంది; ఇది "పితరుల పారంపర్యాచారాలను" కూడా కలిగియుంది. "సాంప్రదాయము" (παράδοσις, *paradosis*) ద్వారా అనువదించబడినదిగా యువకుడైన సౌలును ప్రోత్సహించినది ధర్మశాస్త్రమే.

యూదామతంలో సౌలు బోధన చేయబడిన "పాఠశాల" యొక్క స్వభావంపై పండితులు విభేదిస్తున్నారు. ఇది Shammai యొక్క ఖచ్చితమైన పాఠశాలకు అనుగుణంగా ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు (అపొ. 26:5 చూడండి), అది Hillel యొక్క ఉదార ధోరణులను అనుసరించిదని కొందరు అంటున్నారు. ఈ ప్రసిద్ధిగాంచిన బోధకులు యూదా మతంలో రెండు ప్రధాన ఆదేశాలకు వ్యవస్థాపకులు, సౌలు విద్యార్థిగా ఉన్న దినములకు ముందు మరియు తరువాత, కొంతకాలము అధికారము చలాయించినవి.

అప్పుడు, సమస్య ధర్మశాస్త్రం కాదు, కానీ దాని యొక్క అనువాదము. యేసు మరియు సౌలు ఒకే హెబ్రీ బైబిలును చదివారు, కానీ దానిని దయచేసిన దేవుని యొక్క మనస్సు యేసుకు తెలుసు మరియు దానియొక్క దయాపూరితమైన అర్థమును

ఖచ్చితముగా అర్థము చేసికొనెను. ఉదాహరణకు, "మరియు విశ్రాంతిదినము మనుష్యుల కొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు," అని యేసు బోధించెను (మార్కు 2:27). విరుద్ధముగా, ధర్మశాస్త్ర లేఖకు విజేతగా ఉన్నవారు విశ్రాంతిదినమందు స్వస్థపరచిన వ్యక్తిని ఖండించుటకు లేదా చంపుటకు కూడా సంశయించలేదు (మార్కు 3:1-6; యోహాను 5:1-18). ఈ ఆసక్తిగల విద్వాంసుల మనస్సులలో, ధర్మశాస్త్రం కన్నా ధర్మశాస్త్రం యొక్క అధికారిక అనువాదం ముందుస్థానాన్ని తీసుకున్నది. ఈ ప్రాముఖ్యత పౌలు యొక్క తరువాత కాలములో ఉన్న మోదిన్ యొక్క బోధకుడైన ఎలియాజరుకు ఆపాదించబడిన ప్రకటన ద్వారా ఉదహరించబడినది: "ఒక వ్యక్తి . . . *Halakah* ప్రకారము కాని ధర్మశాస్త్రంలో ఉన్న అర్థాలను బహిర్గతము చేస్తే, ధర్మశాస్త్రంలో మంచి జ్ఞానమును మరియు మంచి పనులు చేస్తున్నప్పటికీ, రాబోయే ప్రపంచములో తనకు ఎటువంటి భాగస్వామ్యం లేదు."[24] "పెద్దల సంప్రదాయమును" (మత్తయి 15:2 చూడండి) లేదా "పూర్వీకుల సాంప్రదాయాలను" వివాదాస్పదం లేదా నిర్లక్ష్యం చేసినవారిని ఈ ప్రకటన ఖండిస్తుంది.

అనుసరణ అనునది విలువైనంత వరకు, "వృద్ధిచెందుట" (προκόπτω, *prokoptō*) అను పదము సానుకూల అర్థమును కలిగియుండవచ్చు. యేసుకు పన్నెండు సంవత్సరముల వయస్సు వచ్చినప్పుడు, "ఆయన జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్థిల్లుచుండెను [*prokoptō*]" (లూకా 2:52), అని వ్రాయబడినది. "నీ అభివృద్ధి [προκοπή, *prokopē*] . . . వీటియందే సాధకము చేసికొనుము," అని పౌలు తిమోతిని ప్రేరేపించెను (1 తిమోతి 4:15; NIV). యేసు మరియు తిమోతి యొక్క అభివృద్ధి దేవుని వాక్యము యొక్క వాస్తవికతపై ఆధారపడియున్నది, అయితే పౌలు యొక్క ఆసక్తి మానవ సాంప్రదాయంపై కేంద్రీకరించబడినది. అందువలన, యూదామతంలో "వృద్ధిపొందుట" అను తన ప్రస్తావన ప్రతికూల శబ్దార్థమును కలిగియుంది.

పౌలు - అప్పుడు తార్సువాడైన యౌవన సౌలు - "నజరేయుడైన యేసు నామమునకు విరోధముగా అనేక కార్యములు చేయుటకు" (అపొ. 26:9) తన దినములలోని వేదాంతులతో అతను ఒప్పించబడెను, కానీ బహుశా అతను తప్పు చేయలేదు. నాశనం చేయుటకు అతడు నిర్ధారించుకున్నది సత్యము యేసులో వ్యక్తీకరించబడింది (యోహాను. 14:6). అతడు మంచి మనసాక్షితో మరియు ఆసక్తి కలిగిన ఒప్పందముతో (మాదిరి కలిగిన లక్షణాలతో) పనిచేసెను, కానీ అతని మనసాక్షి మరియు విశ్వాసం తప్పు సమాచరమును పొందియున్నాయి. ఇది పండితుల (శాస్త్రులు మరియు పరిసయ్యులు), మత-రాజకీయ నాయకుల (సద్దూకయ్యులు), దేవుని యొక్క అత్యున్నత సత్యాన్ని చూడలేని వారియొక్క కుట్ర ద్వారా, యేసు ఖండించబడి మరియు సిలువ వేయబడెను.

**వచనము 15.** ఈ వచనం **అయినను** అనుదానితో మొదలవుతుంది, ఇది క్రొత్త నిబంధనలో అత్యంత సాధారణమైన సముచ్చయాలను (δέ, *de*) అనువదిస్తుంది. దానిని "మరియు" వలె కూడా అనువదించవచ్చు. కొన్ని సందర్భాలలో, ఆ పదమును

అనువదించకపోవుట మంచిది. "మరియు" (καί, *kai*) అను సముచ్చయం ఒక వాక్యం యొక్క సాధారణ ప్రవాహాన్ని అదే దిశలో కొనసాగిస్తుంది, అయితే "అయినను" (*de*) అనునది సాధారణంగా అవరోధం కలిగించు అంశాన్ని పరిచయం చేస్తుంది లేదా ప్రవాహాన్ని వ్యతిరేకిస్తుంది కూడా. అయితే, *de* అను సముచ్చయం ఒక బలహీనమైన వ్యతిరేకతగా ఉన్నది. ఈ వాక్యము యొక్క సందర్భమును మనము గమనించినప్పుడు, పౌలు అత్యంత శక్తివంతమైన వ్యతిరేకతను ἀλλά (*alla*, "but") ఉపయోగించనందున మనము ఆశ్చర్యపోతాము. అన్నింటి తరువాత, 1:13, 14 (యూదామతంలో తన జీవిత నడవడికను గూర్చి తెలుపుతుంది) నుండి 1:15, 16 (తన మారుమనస్సును గూర్చి తెలుపుతుంది) లోకి ఉన్న మార్పు తన పూర్వజీవితానికి సంబంధించిన ఒక సర్దుబాటును మాత్రం చూపించుట లేదు, కానీ పౌలు యొక్క వ్యవహారంలో ఒక పూర్తి నిరపాయం మరియు వ్యతిరేకతను చూపుతుంది.

15వ వచనంలో ముందే నిర్ణయించబడిన ఏదో విషయంపై చర్చించుటకు పౌలు పూనుకొనెను: **తల్లిగర్భము నందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, . . .** దేవుడు ప్రవక్తయైన యిర్మీయాకు చెప్పినటువంటి మాటలను ఈ మాటలు గుర్తు చేస్తున్నాయి: "గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని" (యిర్మీయా 1:5). ఖచ్చితముగా, దమస్కుకు ఉన్న మార్గములో క్రీస్తు యొక్క దర్శనమునకు ముందు పౌలుకు దైవిక ఎంపికను గూర్చిన జ్ఞానము లేదు. తరువాత, పట్టణములో ఉన్న పౌలు యొద్దకు ప్రభువు అననీయను పంపినప్పుడు, ఆయన చెప్పెను, "నీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు అతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు"[25] (అపొ. 9:15).

ఒక ప్రత్యేక పరిచర్య కొరకు "దేవుడు . . . [పౌలును] ప్రత్యేకపరచాడు." ఆంగ్ల పదమైన "దిజ్మండలము" వచ్చిన, ἀφορίζω (*aphorizō*) అను గ్రీకు క్రియ నుండి "ప్రత్యేకపరచాడు" అనునది అనువదించబడింది. దిజ్మండలము అనునది ఆకాశము నుండి భూమిని (భూమి లేదా సముద్రం) వేరుచేసే విలక్షణ దృశ్య రేఖ. అపొ. 13:2లో అదే గ్రీకు పదము ఉపయోగించబడినది, అక్కడ సిరియా అంతియొకయలోనున్న క్రైస్తవులకు పరిశుద్ధాత్మ యొక్క సూచనను లూకా నమోదు చేసాడు: "నేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడి" (అపొ. 13:2). ὁρίζω (*horizō*) అను క్రియకు అర్థము "పేరుబెట్టుట," లేదా "నియమించుట"; కానీ ἀπό (*apo*, "అది కాకుండా") అను విభక్తితో ఉపసర్గించబడినప్పుడు, అది *aphorizō* అవుతుంది మరియు వేరుపరచు అను ఆలోచనను తీవ్రతలం చేస్తుంది.

దమస్కు మార్గములో క్రీస్తు దర్శనమునకు అదనముగా (అపొ. 9:3-8; 26:12-18), అన్యుల సువార్తకు ఆయన పిలుపు యొక్క దైవిక స్వభావమును అపొ. 13:2 యొక్క సంఘటనలు పౌలు యొక్క మనస్సుపై అచ్చువేసియుండవచ్చు. గలతీ 1:15 లో *aphorizō* అను పదమును పౌలు యొక్క ఉపయోగం అనునది కూడా అతడు ఆత్మ

యొక్క మాటలను తనంతట తాను వినినప్పటి సందర్భములోని తన జ్ఞాపకము నుండి వచ్చినది: "నాకొరకు బర్నబాను మరియు సౌలును ప్రత్యేకపరచుడి [*aphorizō*]." ఈ సందేశము పరలోకము నుండి వినగలిగే శబ్దముతో వచ్చినదో లేదా అక్కడ కూడిన ప్రవక్తులలో ఒకని నోట నుండి వచ్చినదో అనునది వాక్యము పేర్కొనలేదు. అయితే ఇది వ్యక్తం చేయబడినది, "కాబట్టి వీరు పరిశుద్ధాత్మచేత పంపబడినవారై సెలూకయకు వచ్చి అక్కడనుండి ఓడయెక్కి కుప్రకు వెళ్లిరి," అని చెప్పుట ద్వారా, అపొ. 13:4లోని తన కథనమును లూకా కొనసాగించెను. పరిశుద్ధాత్మ యొక్క నిర్దేశాలను అనుసరించుట ద్వారా పౌలు దేవుని యొక్క చిత్తానికి లోబడెను (అపొ. 16:6-10; 18:9-11; 20:22, 23; 21:10-14; 27:21-26 చూడండి).

తన తల్లి గర్భము నుండి వేరుపరచబడి, దేవుడు **ఆయన కృప ద్వారా** [తనను] **పిలచెనని** పౌలు చెప్పెను (1:6పైనున్న వ్యాఖ్యలు చూడండి). ఈ పరిచర్య కొరకు పౌలు యొక్క దేవుని ఎంపిక అనునది తనకి ఆశ్చర్యపోయే స్థిరమైన వస్తువువలె కనబడినది, అది దాదాపు దైవిక దయ యొక్క అనూహ్యమైన కొలత. "ఈయన నామము నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు విధేయులగునట్లు ఈయన ద్వారా మేము కృపను అపొస్తలత్వమును పొందితిమి"[26] అని రోమా. 1:5లో తనను గూర్చి మాట్లాడెను. పౌలు అపొస్తలత్వమును పొందుట అనునది కృప యొక్క బహుమానము. దేవుడు ఆయన యొక్క పసిపిల్ల సంఘమునకు పరిచర్యలో వేగ అభివృద్ధి మరియు పురోగతి కొరకు ఇచ్చిన ఆకర్షణీయమైన ఆధ్యాత్మిక బహుమతులన్నిటిలో, అపొస్తలత్వము కన్నా ఎక్కువగా ఉన్నది ఏది లేదు (1 కొరింథీ. 12:27-31; ఎఫెసి. 4:7, 8, 11-13). అయినప్పటికీ, పౌలు ఖచ్చితముగా దీనికన్నా ఎక్కువ భావించాడు. మిగిలిన చోట్ల అతడు ఇలా చెప్పెను,

> పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు [διακονία, *diakonia*] నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన [ἐνδυναμόω, *endunamoō*] మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనైయున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని. మరియు మన ప్రభువు యొక్క కృపయు, క్రీస్తు యేసునందున్న విశ్వాసమును ప్రేమయు, అత్యధికముగా విస్తరించెను (1 తిమోతి 1:12-14).

ప్రభువు పౌలును అంగీకరించి (ఆయనను అతి ఘోరంగా హింసించిన తరువాత) మరియు తనకు రక్షణ అను బహుమానమును దయచేసెను: ఇది దానియొక్క స్వచ్ఛమైన రూపములో ఉన్న కృప. మనుష్యుల మధ్యలో అసమానమైనంత ఉన్నతంగా అతడు దేవుని కృపను అనుభవించెను. ఈ కృప రక్షణ యొక్క సంపాదించుకోలేని దయ మాత్రమే కాదు, కానీ తన ప్రియమైన ప్రభువును సేవించుటకు అవకాశము కూడా. దీనికి మించి, ఆయనకొరకు శ్రమపొందుటకు మరియు చనిపోవుటకు ఉన్న కృప కూడా (రోమా. 8:16-18; ఫిలిప్పీ. 3:8-10 చూడండి).

అపొస్తలునిగా తన హోదాను స్థాపించుకొనుటకు పౌలు యొక్క దేవుని పూర్వపు ఎన్నిక అనునది చాలా ముఖ్యమైనది. క్రీస్తు యొక్క అసలైన అపొస్తలునిగా అర్హత

పొందుటకు దృశ్యంపైకి ఆలస్యంగా వచ్చినందున తన ప్రత్యర్థులు వాదించియుండవచ్చు. అన్నింటి కన్నా, ఇతర అపొస్తలులు యేసు యొక్క భూమిమీద ఉన్న పరిచర్య అంతటికి, "యోహాను యొక్క బాప్తిస్మంతో మొదలుకొని ఆయన కొనిపోబడే దినము వరకు" (అపొ. 1:22) ప్రత్యక్ష సాక్షులు. "ఒకడు అకాలమందు పుట్టినవాని" వలె యేసు అతనికి ప్రత్యక్షమాయెను అని ఒప్పుకొనుటలో పౌలు వెనుకాడలేదు (1 కొరింథీ. 15:8). అయితే, తన సాక్ష్యం యేసు యొక్క భూసంబంధమైన జీవితము మీద దృష్టించలేదు; బదులు, పునరుత్థానుడై మహిమపరచబడిన క్రీస్తుపై కేంద్రీకరించబడింది. ఈ కారణము చేత, అతని సాక్ష్యం ప్రత్యేకమైనది మరియు పన్నెండు మంది యొక్క సందేశానికి అదనముగా ఉన్నది (అపొ. 22:14, 15 చూడండి). పౌలు యొక్క అపొస్తలత్వము పన్నెండు మంది తరువాత వచ్చినప్పటికీ, "[తన] తల్లిగర్భము నుండి" ఈ పరిచర్య కొరకు దేవుడు "[తనని] ప్రత్యేకపరచెను." ఒక విధంగా, అతని అపొస్తలత్వము వాస్తవముగా పన్నెండుమంది కన్నా ముందు ఇవ్వబడింది.

**వచనము 16. అన్య జనులలో ఆయనను [తాను] ప్రకటించవలెను** అనునది దేవుని పిలుపు యొక్క ఉద్దేశమని పౌలు చెప్పెను. అతని నియామకం విలక్షణమైనది, మరియు అది ఇతర అపొస్తలలు చేసిన పనిని పూర్తి చేయుటకు ఉద్దేశించబడింది (2:8, 9). క్రీస్తు ద్వారా అన్యజనులను రక్షించుట అనునది దేవుని ప్రణాళిక అని పౌలు తరచూ వ్రాసెను. "దేవునియందు పూర్వకాలమునుండి మరుగైయున్న మర్మము" (ఎఫెసీ. 3:9) అని పౌలు దానిని పిలుచెను. ఈ వాక్యాలలో కూడా అతడు దానిని వ్యక్తం చేసెను:

> . . . అన్యజనులు, సువార్తవలన క్రీస్తుయేసునందు, యూదులతో పాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారలునైయున్నారను నదియయే. దేవుడు కార్యకారియగు తన శక్తినిబట్టి నాకు అనుగ్రహించిన కృపావారముచొప్పున నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని (ఎఫెసీ. 3:6, 7).

పౌలునకు, బహుశా ఏ ఇతర అపొస్తలుల వలె కాకుండా, ఈ మర్మము స్పష్టముగా ప్రత్యక్షపరచబడింది. పేతురు వలె పౌలు తన యూదా సహోదరుల ఒత్తిడికి పాల్పడ్డాడని మనము ఊహించలేము, కాబట్టి "బర్నబాకూడ వారి వేషధారణముచేత మోసపోయెను" (2:11-13). క్షమాపణ యొక్క వాగ్దానము మరియు పరిశుద్ధాత్మ వరము యూదులకు మాత్రమే కాదు, అన్యజనులకు ("దూరముగా ఉన్న అందరికి"; అపొ. 2:39) కూడా అందుబాటులో ఉన్నవని పేతురు పెంతెకొస్తు దినమందు ప్రకటించెను. అయితే, పేతురు ఏమి చెప్పుచున్నాడో తనంతటతనకు కూడా పూర్తిగా అర్థముకాలేదు. అన్యజనులలో నుండి మొదట మారుమనస్సు పొందిన కొర్నేలి ఇంటికి వెళ్లుటకు మరియు ప్రసంగించుటకు పేతురును ఒప్పించుటకు ఒక అద్భుతమైన దర్శనం కలిగింది (అపొ. 10:9-20). తరువాత, తాను యెరూషలేమునకు తిరిగి వచ్చినప్పుడు, "సున్నతి పొందినవారు తనతో ఈ విషయమును వాదించిరి" (అపొ. 11:2), తాను ఇచ్చిన సాక్ష్యం ధైర్యమునకు ఒక ఉదాహరణగా నిలబడలేదు. ఆ సందర్భములో జరిగినది మానవాతీత దృగ్విషయంగా ఉన్నప్పటికీ, "దేవుని అడ్డగించుటకు నేను ఏ పాటివాడను?" అని

పేతురు చెప్పెను (అపొ. 11:17).

ప్రపంచములో దేవుని ఉద్దేశము ఇకమీదట యూదులకు మాత్రము పరిమితము చేయబడలేదు అని పూర్తిగా అర్థము చేసికొనుటలో పౌలు మొదటివాడని కనబడుతుంది (3:7, 28, 29; 6:15; రోమా. 9:3-8; ఎఫెసీ. 2:11-22; ఫిలిప్పీ. 3:2, 3). వాస్తవానికి, ప్రారంభములో సువార్త ప్రకటించుటకు పన్నెండు మందిని ప్రభువు నియమించిన విధంగా, "అన్నీ జాతులతో" కూడుకొనియున్న గొప్ప ప్రపంచ సంఘమును దేవుడు ఊహించాడు (మత్తయి. 28:19, 20; మార్కు. 16:15, 16 చూడండి). పన్నెండు (ఆ సమయములో పదకొండు మంది మాత్రమే) అక్కడ ఉండి మరియు ఈ మాటలను విన్నారు, కానీ పౌలు అక్కడ లేదు అనునది గమనించదగినది. అయినప్పటికీ, దానియొక్క సరైన అర్థమును గ్రహించుటకు పౌలు మొట్టమొదటివాడని తెలుస్తోంది. ఇది పౌలు యొక్క పిలుపునకు ప్రత్యేకమైన కారణం: "అన్యజనుల మధ్యలో ఆయనను [తాను] ప్రకటించవలెను" (2:7, 8; అపొ. 26:16-18; రోమా. 11:13, 14 చూడండి).

పౌలు పరిచర్య యొక్క ఏకైక గోళం ఈ లేఖలో అన్యజనులకు (ἔθνος, *ethnos*) ఉన్న పది సూచనల ద్వారా నొక్కి చెప్పబడింది (1:16; 2:2, 8, 9, 12, 14, 15; 3:8 [రెండుసార్లు[27]], 14), వాటిలో ఒకటి ఆదికాండము 12:3 నుండి ఉదహరించిన వాక్యము. 2:3 మరియు 3:28లో "అన్యజనుల" భావనలో రెండు అదనపు సూచనలు "గ్రీకులకు" (Ἕλλην, *Hellēn*) చేయబడినాయి.

**ఆయన కుమారుని** తనలో **ప్రత్యక్షపరచుటకు** (1:15) దేవుడు "ఇష్టపడెను" అని కూడా పౌలు చెప్పెను. అన్యజనులకు ఒక ప్రత్యేకమైన అపొస్తలునిగా, ఈ ప్రత్యేక సందర్భములో ఇతరులకు ఏమి ప్రత్యక్షమైనదో దానికి మించి ఉన్న దర్శనమును అతడు పొందుకొనెను. పౌలుకు లభించిన సువార్త "దర్శనము" ద్వారానే తన యొద్దకు వచ్చినది, అది మొత్తముగా మనుష్యునిమీద ఆధారపడనది అని మనము జ్ఞాపకము చేసికొనవలెను (1:12). అందుచేత, ఈ సువార్త దర్శనం యొక్క భాగాలు ప్రత్యేకముగా తన కొరకు, కనీసం తన ప్రకటన యొక్క ప్రారంభములో ఉద్దేశించబడినది అనుట విచిత్రం కాదు.

యేసు యొక్క భూలోక పరిచర్యకు పౌలు ప్రత్యక్ష సాక్షి కానప్పటికీ క్రీస్తును ప్రకటించుటకు తాను ఎలా అర్హత పొందెను? "క్రీస్తును ప్రకటించుట," "సిలువవేయబడిన క్రీస్తు" (1 కొరింథీ. 1:23; 2:2), అనునది సిలువవేయుట అను ప్రక్రియ ఎలా జరిగినదో అని చెప్పుట కన్నా ఎక్కువ అర్థమునిస్తుంది. ఇది లోతైన అర్థమును, సంభావ్య ప్రయోజనాలను మరియు సిలువ వేయుట యొక్క ప్రతిఫలమైన బాధ్యతలను కలిగియున్నది. క్రైస్తవులుగా మారుతున్న వారికి ఈ బోధనలు చాలా ప్రాముఖ్యమైనవి. ఇతర విషయాల మధ్యలో, నీటి బాప్తిస్మంలో ఆయన పట్ల ఉన్న వారియొక్క విధేయత యొక్క లోతైన ప్రాముఖ్యతను వారు అర్థము చేసుకొనవలసిన అవసరమున్నది (రోమా. 6:1-20; కొలస్సి. 2:8-17). ఆయనలో క్రైస్తవులు ఎలా జీవించాలి అనుదాని గూర్చి ఆయన బోధించినది కూడా వారు నేర్చుకొనవలసిన అవసరమున్నది. "క్రీస్తును నేర్చు[కొనుట]" (ఎఫెసీ. 4:20) వలె ఈ ప్రక్రియను పౌలు సూచించెను.[28]

"క్రీస్తును ప్రకటించుట" అనగా శిష్యులను చేయుట అను ఉద్దేశముతో యేసు

ఆయన యొక్క అపొస్తలులకు నియమించినవన్నీ బోధించుట, “తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికీ బాప్తిస్మమిచ్చుచు” “[యేసు] వారికి ఏ యే సంగతులను అజ్ఞాపించెనో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధించుడి” (మత్తయి 28:19, 20).[29] ఆయన పూర్తి అధికారము కలిగియున్న (అపొస్తలులు) మరియు “క్రీస్తును నేర్చుకొనుట” అను సందేశమును వినినవారు, ఆయనను గూర్చి ప్రసంగించిన విధముగా క్రీస్తు బోధింపబడితే, శిష్యులను చేయుట అను ప్రక్రియ విశ్వసనీయంగా ప్రారంభించబడినట్లే. ఈ ప్రక్రియ అప్పుడు కట్టుబడి, విధేయతగా జీవించు శిష్యులుగా వివరించబడే వారిలో కొనసాగుతుంది.

మానవుని వలన కాదు, దేవుని యొక్క సుసంపన్నత వలన, పౌలు అపొస్తలుడిగా తన పరిచర్యను కలిగియున్నాడు. **నాలో** (ἐν ἐμοί, *en emoi*) ఆయన కుమారుని ప్రత్యక్షపరచుట అనునది దేవుని చిత్తమని అతను చెప్పెను. పౌలు దేవుని యొక్క ప్రత్యక్షతకు-దేవుని యొక్క నోటిబూరకు ఒక పరికరంగా ఉన్నాడు. దేవుని నుండి వచ్చిన ప్రత్యక్షత తనను కేవలం ఒక మానవ ప్రతినిధిగా ఎంచినది.

పౌలు ప్రసంగించిన సందేశము ద్వారా మాత్రమే క్రీస్తు ప్రత్యక్షపరచబడలేదు, కానీ తన జీవితము ద్వారా కూడా, ఎందుకనగా అది ఆయన మహిమను ప్రతిబింబించినది. (“నీలోని క్రీస్తు, మహిమా నిరీక్షణను” గూర్చి కొలస్సి. 1:27 మాట్లాడుతుంది.) మోషే ద్వారా ఇచ్చిన నిబంధన యొక్క తక్కువ మహిమకు అపొస్తలుల ద్వారా ప్రత్యక్షపరచబడిన క్రొత్త నిబంధన యొక్క సాటిలేని గొప్ప మహిమకు మధ్య పౌలు ఒక పదునైన విరుద్ధతను చూపుతున్నాడు. 2 కొరింథీ. 3:18లో అతడు ఇలా వ్రాసెను, “మన మందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలిక గానే మార్చబడుచున్నాము” (NIV). 2 కొరింథీయులకు 3 క్రొత్త నిబంధనను ప్రత్యక్షపరచువారిని (అపొస్తలలు, మరియు ప్రవక్తలు) గూర్చి పౌలు ప్రధానంగా మాట్లాడుతున్నప్పటికీ, వారి పరిచర్య ద్వారా ఒక గొప్ప మార్పు సంభవించినది. పౌలు నోటి ద్వారా వచ్చిన సందేశము యొక్క ప్రత్యక్షతను మాత్రమే సూచించుట లేదు, కానీ ప్రేరేపిత ప్రకటనదారుల్లో ప్రభావితామి చేసిన ప్రగతిశీల మార్పును కూడా సూచిస్తున్నాడు. ఈ మార్పు వారి జీవితాల ద్వారా క్రీస్తును మరింత సంపూర్ణముగా చిత్రించుటకు వారికి సహాయపడింది.

క్రీస్తును బోధించుటకు దేవుని యొక్క ఆయన ఎన్నికను గూర్చి చెప్పిన తరువాత, **మనుష్యమాత్రులతో నేను సంప్రతింపలేదు,** అని పౌలు వ్రాసెను. గ్రీకు వాక్యంలో, అనువదించబడిన “వెంటనే” (εὐθέως, *eutheōs*) అను పదము ఒక క్రియను ప్రారంభిస్తుంది.[30] అందువలన దానిని ఇలా కూడా అనువదించవచ్చు, “వెంటనే నేను మనుష్యమాత్రులను సంప్రతింపలేదు [‘చర్చించలేదు’]”. పౌలు యొక్క మారుమనస్సు తర్వాత వచ్చు సంఘటనల క్రమము గూర్చి తెలుపుతున్న అపొ. 9:19, 20లో ఉన్న లూకా యొక్క కథనమునకు ఈ ప్రకటన గుర్తుగా ఉన్నది: “పిమ్మట అతడు దమస్కులోనున్న శిష్యులతోకూడ కొన్ని దినములుండెను. వెంటనే [*eutheōs*] సమాజమందిరములలో యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి ప్రకటించుచు

వచ్చెను." పౌలు ప్రేరణ మరియు సువార్త స్వాధీనం యొక్క స్వభావమును బాగుగా అర్థము చేసికొనుటకు "వెంటనే" అను పదము ముఖ్యమైన ఆధారముగా ఉండొచ్చు. పౌలుతో జతపనివాడును, అపొస్తలుల కార్యములను వ్రాసిన లూకా, గలతీయుల లేఖతో సుపరిచితమైయున్నాడో లేదో అని ఒకరు ఆశ్చర్యపోవలసినదే.

"సంప్రదించుట" (προσανατίθημι, *prosanatithēmi*) లేదా "చర్చించు" (NKJV; NRSV), అను పదాలకు సంబంధించి ఒకడు ఒక ఆరోగ్య సమస్యను గూర్చి వైద్యుని సంప్రదించుట లేదా పన్ను సలహాను గూర్చి గణకుడుని సంప్రదించుటను గుర్తు చేసికొనును. GNTలో భావము వెల్లడిపరచబడింది: "సలహా కొరకు నేను ఎవని యొద్దకు వెళ్లలేదు." "నేను ఒక్కసారిగా వెళ్లి దానిని గూర్చి ఎవరితోనూ మాట్లాడలేదు," అని పౌలు LBలో చెప్పుచున్నాడు. విషయము స్పష్టంగా ఉంది: "దర్శనము" ద్వారా పౌలుకు సువార్త ఇయ్యబడినది (1:11, 12). దానినిబట్టి ఏ మనుష్యునికి అతడు అప్పు లేడు, కానీ ప్రభువు యొద్ద నుండి నేరుగా దానిని పొందుకొనెను.

లేఖనాలలో "రక్తమాంసములు" అను పదబంధం సాధారణమైనది, అది కొద్దిపాటి వ్యాఖ్యానాన్ని కోరుతుంది. ఇది "మానవాళి," "ఒక మనుష్యుడు," "మనుష్యుని పోలికలవలె" అనువాటితో సమానమైనది. "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవగు క్రీస్తు," అను మత్తయి 16:16లోని పేతురు యొక్క ఒప్పుకోలు తరువాత, "పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనేకాని నరులు నీకు బయలుపరచలేదు" అని యేసు ఒక దీవెనను అతనిపై ప్రకటించెను (మత్తయి 16:17). మనుష్యుని (సాధారణ శారీరక జీవి) మరియు (ఆత్మయైన) దేవుని మధ్య వ్యత్యాసమైన విరుద్ధత కలదు. అదే విధంగా, సాధారణ వస్తుపరమైన సృష్టి యొక్క విషయములలో నుండి ఆత్మపరమైన విషయములలోకి వెళ్లుటకు మనుష్యుడు వెళ్లవలసిన మార్పునుగూర్చి పౌలు, చెప్తూ, ఈ విధంగా చెప్పెను, "రక్త మాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొన నేరవు; క్షయత అక్షయతను స్వతంత్రించుకొనదు" (1 కొరింథీ. 15:50; ఫిలిప్పి. 3:20, 21 చూడండి). మరలా, విషయమేమిటంటే తాను ప్రకటించిన సువార్తను గూర్చి పౌలు ఏ మనుష్యునికి ఋణపడిలేడు. అతడు దానిని ప్రభువు యొద్ద నుండి పొందుకొనెను.

**వచనము 17.** అపొస్తలుడు కొనసాగిస్తూ, **నాకంటే ముందుగా అపొస్తలులైన వారియొద్దకు యెరూషలేమునకైననూ వెళ్లలేదు.** ఈ ప్రకటన మొదటి భాగము యొక్క సందర్భము వెంటనే పౌలు యొక్క మార్పు తరువాత సంఘటనల క్రమంలో కొనసాగుతుంది. అతడు యెరూషలేముకు అనేకసార్లు పర్యటన చేసాడు గనుక ఇది ఒక సాధారణ ప్రకటనగా ఉద్దేశించబడలేదు. పత్రిక మరియు అపొస్తలుల కార్యములు రెండింటిలో, పౌలు అప్పటికే "సమాజ మందిరములలో 'ఆయన దేవుని కుమారుడని' యేసును ప్రకటించుటకు" (అపొ. 9:20) తననుతాను ఏర్పరచుకొన్నాడని స్పష్టమగుచున్నది. ఇది "వెంటనే" అతని మార్పు తరువాత, లూకా ప్రకారము, ఈ ప్రసంగము దమస్కులో జరిగింది. పౌలు సమాజమందిరాలలో ప్రభువును ప్రకటించుట ఆరంభించిన తరువాత మరలా మరలా జరగబోవు ప్రక్రియకు పరిచయంగా ఉన్నట్లు, లూకా అంటాడు "యూదులు అతనిని చంపనాలోచింపగా," అతడు ప్రాణముతో

తప్పించుకొనెను (అపొ. 9:23-25). ఈ వచనముల తరువాత, యెరూషలేములోని శిష్యులతో సహవసించడానికి పౌలు చేసిన తొలి ప్రయత్నాల గూర్చి మరియు అతనికి కలిగిన ఇబ్బందుల కారణంగా అతడు నిజమైన శిష్యుడు అని ఎవరూ విశ్వసించలేదు అని లూకా తెలిపాడు (అపొ. 9:26). పౌలు గలతీయులకు వ్రాసిన పత్రికలో యెరూషలేముకు తన మొట్టమొదటి సందర్శనను గూర్చి తన సొంత వివరణ ఇచ్చినప్పుడు ఈ వాస్తవాన్ని పరిగణలోకి తీసుకోలేదు, కానీ అతడు లూకా తెలియజేయని అదనపు సమాచారం మనకు ఇచ్చాడు. గలతీయులకు వ్రాసిన పత్రికలో, తాను అరేబియాకు వెళ్లాడని, దమస్కుకు తిరిగి వచ్చాడని, తాను మార్పు చెందిన తరువాత ఈ మొదటి పర్యటనకు ముందు మూడు సంవత్సరములు గడిచాయని, మరియు ఈ మొదటి పర్యటనను చేపట్టడంలో తన ఉద్దేశము పేతురుతో పరిచయం కొరకు అని పౌలు మనకు తెలిపాడు (1:17, 18).

ఈ రెండు వృత్తాంతాల మధ్య ఏ వైరుధ్యము లేదు, మరియు ఆ రెండింటిని కలిపి సమ్మేళనపరిస్తే అది మరింత ఆసక్తికరముగా అవుతుంది. సంఘటనల యొక్క క్రమమును గురించి ఖచ్చితముగా తెలుపుట కష్టం. మరింత ఉదారముగా ఉన్న కొందరు వాటిని ఏకీకృతం చేసే ప్రయత్నంలో ఎదుర్కొన్న కష్టాల కారణముగా ఒక అనువాదమును లేదా మరొక అనువాదమును ఉపేక్షిస్తారు. అయితే, ప్రత్యేకంగా అపొస్తలుల కార్యాలలో నివేదించినట్లుగా యెరూషలేముకు పౌలు యొక్క తర్వాత పర్యటనలను సమీక్షించి మరియు పౌలు గలతయులు 2లో నమోదు చేయబడిన వాటిని క్రమపరచడానికి ప్రయత్నిస్తే కొన్ని నిజమైన సమస్యలు కలిగి ఉన్నాయి. అపొస్తలుల కార్యాలలో లూకా విడిచిపెట్టిన ఒక సంఘటన, అంతియొకయలో పేతురుతో అతడు ఆకస్మికముగా కలవడం యొక్క తేదీని గుర్తించుట కష్టసాధ్యం.

ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నపుడు, వృత్తాంతము పూర్తికాలేదు అని గ్రహించడం అత్యవసరం. అపొస్తలుల కార్యములలో తన వృత్తాంతము వ్రాసేటప్పుడు లూకాకు ప్రత్యేకమైన తన సొంత ఉద్దేశము కలిగి ఉన్నాడు, మరియు పౌలు, తన అపొస్తలత్వము అను ఒక అంశముపై కేంద్రీకరించి (అనగా, దాని అధీకృత్వము యొక్క సమర్ధన) వేరే ఉద్దేశము కలిగి ఉన్నాడు. ఒక రచయతకు పొందికగా ఉన్న సంగతి మరొక రచయత యొక్క వాదనకు అసంబద్ధమైనది కావచ్చు. విచారకరమైన విషయం ఏమిటంటే ఏ బైబిలు పండితుడైనా తన సొంత మేధో చతురతపై ఎంతటి విశ్వాసం కలిగి ఉంటాడంటే, అతడు ఇబ్బందులను ఎదుర్కొన్నప్పుడు, అతడు ప్రేరేపిత రచయతలపై ఈ అభియోగాలు వేసి ధైర్యం కలిగి దేవుని యొక్క దేవోక్తులను ప్రశ్నిస్తాడు. మనము రెండు వృత్తాంతముల అనుగుణంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నామని భావించనప్పటికీ, మన ఉద్దేశము ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్న సాక్ష్యమును పరిశీలించడమే. ఒకవేళ క్లిష్టమైన సమస్యలు ఏమన్నా ఉన్నట్లయితే, అవి దేవుడు మనకు ప్రత్యక్షపరచదలచిన ఆ విషయములపై స్పష్టత విషయములో అసమర్థుడు అని చెప్పడం కంటే ఈ సమస్యాత్మకమైనవి మన అజ్ఞానము నుండే వస్తాయి.

17వ వచనము ప్రకారము, యెరూషలేముకు వెళ్లుటకు బదులుగా, పౌలు

**అరేబియా దేశమునకు వెళ్లి పిమ్మట దమస్కు పట్టణమునకు తిరిగి** వచ్చెను. అపొస్తలుల కార్యములలో లూకా యొక్క సమాచారముకు ఈ వివరాలు ఎలా సరిపోతాయి? పౌలు (సౌలు) దమస్కుకు వెళ్లే మార్గములో పునరుత్థానుడైన ప్రభువు యొక్క దర్శనము ద్వారా చూపుపోగొట్టుకున్న తరువాత, అతడు పట్టణమునకు తిసుకొనిపోబడ్డాడు. అన్నపానములు లేకుండా, అతను ఈ పరిస్థితిలో మూడు రోజులు గడిపాడు. తన చూపు పునరుద్ధరించడానికి మరియు క్రీస్తులోనికి బాప్తిస్మము ఇచ్చుటకు అననీయ పంపబడ్డాడు (అపొ. 9:8-18; 22:11-16). "వెంటనే [పౌలు] సమాజమందిరములలో 'యేసే దేవుని కుమారుడని' ఆయనను గూర్చి ప్రకటించుచూ వచ్చెను" (అపొ. 9:20). అతడు "యేసే క్రీస్తు అని రుజువుపరచుచు దమస్కులో కాపురమున్న యూదులను" కలవరపరచెను (అపొ. 9:22). ఈ సమయంలో, అతడు అరేబియాకు వెళ్లి దమస్కుకు తిరిగి వచ్చెను. కొంత కాలం పాటు పౌలు అక్కడ ప్రకటించిన తరువాత, నమ్మని యూదులు అతనిని చంపుటకు పన్నాగం పన్నారు. అతడు కిటికీ గుండా గోడ మీద నుండి గంపలో నగరం వెలుపలకు దింపబడి తప్పించుకొని, తరువాత యెరూషలేముకు వెళ్లెను (అపొ. 9:23-26; 2 కొరింథీ. 11:32, 33).

పౌలు "అరేబియా దేశమునకు వెళ్లి" అనే మాట పండితులలో ఎంతో అధికమైన ఊహాగానాలకు దారితీసింది. సాధారణంగా ఆమోదయోగ్యమైన విషయం ఏమంటే పౌలు దక్షిణ దశగా ప్రయాణము చేసి అరేబియాలో భాగముగా పరిగణింపబడిన సీనాయి పర్వతము (4:25 చూడండి) వరకు ప్రయాణము చేసి మోషే మరియు ఏలియాలకు కలిగినటువంటి దైవప్రత్యక్షతను పొందాడు (నిర్గమ. 33:17-23; 1 రాజులు 19:9-14). ఇది చాలా ఆశర్యపరచే ఆలోచన, ప్రత్యేకంగా రూపాంతర కొండమీద పేతురు, యాకోబు, యోహాను అనువారలకు మహిమపరచబడిన క్రీస్తుతో మోషే మరియు ఏలియాలు ప్రత్యక్షపరచబడిన నేపథ్యంలో (మత్తయి 17:1-3; మార్కు 9:2-4; లూకా 9:28-31) ఇది చాలా అబ్బురపరచే విషయం. ఇట్లుండగా, దేశములకు గొప్ప అపొస్తలునిగా ఉండిన పౌలు పేతురునకు కలిగిన ఆ గొప్ప ఆకర్షణీయమైన అనుభూతిని పొందకుండా ఎందుకు నిరాకరించబడ్డాడు? అయిననూ, అట్టి ఒక సంఘటన యొక్క ఉద్దేశము ఏమిటి? దమస్కు పట్టణమునకు వెళ్లే మార్గములో పునరుత్థానుడైన మరియు మహిమపరచబడిన క్రీస్తును చూడలేదా? పౌలు జ్ఞానోదయమును పొంది తన మార్పునకు "వెనువెంటనే" ప్రభువును ప్రకటించు నిమిత్తమైన సువార్త ఆజ్ఞను పొందలేదా? (అపొ. 9:20). ఆయన దమస్కు మార్గములో అనుభవించిన దానికంటే గొప్పదైన దైవప్రత్యక్షత అనుభవమునకు ఏమి ఉంటుంది?

పాతనిబంధనలో "అరేబియా" ఆరుసార్లు ప్రస్తావించబడి ఉండగా, దానిలో నివసిస్తున్న ("అరబులు" లేదా "అరేబియన్లు") మరొక పదిసార్లు ప్రస్తావించబడింది. క్రొత్తనిబంధనలో, "అరేబియా" కేవలము ఇక్కడ 1:17 మరియు మరలా 4:25లో గలతీయులకు పత్రికలో మాత్రమే ఉంది. పెంతెకొస్తు పండుగ దినమున పరిశుద్ధాత్మ కుమ్మరించబడిన సందర్భములో కూడా అరబులు ఉన్నారు. పెంతెకొస్తు దినమున యెరూషలేములో బహుశ అరేబియన్లు కూడా బాప్తిస్మము పొందియుంటారు గనుక, అపొస్తలుడు అరేబియాకు వెళ్లినప్పుడు ఈ క్రైస్తవులతో కూడా ఉండి ఉంటాడు అనే

ఆలోచన ఈ సందర్భములో అరేబియాను ప్రస్తావించుట ద్వారా తెలుస్తుంది. ఈ విధమైన ఆలోచన ఆసక్తికరముగాను సాధ్యముగాను ఉన్నప్పటికీ, లేఖనములలో ఇందునుగూర్చిన ఆధారము ఏమియు లేనందున ఇది ఒక అపోహ మినహా ఏమీ కాదు.

భౌగోళికపరంగా ఆలోచిస్తే, అరేబియా (అంటే "ఎడారి" లేదా "అరణ్యము") అనేది చాలా విశాలమైన భూభాగము, ఎక్కువ శాతము అరణ్యము, దరిదాపుగా పది లక్షల చదరపు మైళ్లు విస్తీర్ణంలో ఉంది.[31] అరేబియా ద్వీపకల్పం భూమిపైని అతిపెద్ద ద్వీపకల్పం, దాని అరణ్యప్రాంతమే అమెరికా ఖండములో సుమారు ఒక మూడవ భాగము ఉంటుంది. కాగా, ప్రాచీన కాలములో "అరేబియా" అంటే ఎఱ్ఱ సముద్రము, పార్సీ అగాధము మరియు యూఫ్రటీసు నది ప్రాంతములోని మొత్తము లేదా సగభాగము అయి ఉంటుంది.[32] ఇది మూడు భాగములుగా విభజింపబడింది: అరేబియా పెట్రేయా (సీనాయితో కలిపి వాయువ్య సౌదీ అరేబియా), అరేబియా డెసర్టా (సిరియా మెసొపొతామియా మధ్యగల ఉత్తర భాగము), మరియు అరేబియా ఫెలిక్స్ (ద్వీపకల్పము యొక్క ప్రధాన భాగము).[33]

1:17లో పౌలు "అరేబియా" అనే పదమును ప్రయోగించినప్పుడు, ఉత్తరమున ఉన్న పెట్రాకును దమస్కు పరిసరప్రాంతములో విస్తరించిన నెబాతుల రాజ్యమును సూచిస్తున్నాడు. నెబాతుల యొక్క రాజ్యము సుమారు క్రీ.పూ. 9 నుండి క్రీ.శ. 40 మధ్య అరేబియా పెట్రయా దేశ చరిత్రలోనే ఘనమైన కాములో పరిపాలించిన "రాజైన అరెతా" ఆధీనములో ఉండేది (2 కొరింథీ. 11:32, 33).[34] కాబట్టి, పౌలు బహుశ దమస్కునకు దక్షిణముగా మరియు తూర్పుగా మాత్రమే పయనించి ఉంటాడు, ఈ దరిదాపులో అనేకమైన పట్టణములు ఉండేవి. తరువాత కాలములో యెరూషలేమునకు వెళ్లుటకు మునుపు పౌలు దమస్కును దర్శించిన నేపథ్యంలో ఈ వాస్తవికత సాధ్యపడుటకు అవకాశము ఉంది.

## పౌలు ప్రసంగించిన సువార్త ఇతరుల మీద ఆధారపడినది కాదు (1:18-24)

**18అటుపైని మూడు సంవత్సరములైన తరువాత కేఫాను పరిచయము చేసికొనవలెనని యెరూషలేమునకు వచ్చి అతనితో కూడ పదునయిదు దినములుంటిని. 19అతనిని తప్ప అపొస్తలులలో మరి ఎవనిని నేను చూడలేదు గాని, ప్రభువుయొక్క సహోదరుడైన యాకోబును మాత్రము చూచితిని. 20నేను మీకు వ్రాయుచున్న ఈ సంగతుల విషయమై, యిదిగో దేవుని యెదుట నేను అబద్ధమాడుట లేదు. 21పిమ్మట సిరియ, కిలికియ ప్రాంతములలోనికి వచ్చితిని. 22క్రీస్తునందున్న యూదయసంఘములవారికి నా ముఖపరిచయము లేకుండెను గాని 23-24- మునుపు మనలను హింస పెట్టినవాడు తాను పూర్వమందు పాడుచేయుచు వచ్చిన మతమును ప్రకటించుచున్నాడను సంగతిమాత్రమే విని, వారు నన్ను బట్టి దేవుని మహిమ పరచిరి.**

**వచనము 18.** 1:13-17లో క్రీస్తులోనికి తన మార్పును ప్రస్తావించిన తరువాత, **అటుపైన మూడు సంవత్సరములైన తరువాత కేఫాను పరిచయము చేసుకొనవలెనని**

**యెరూషలేమునకు వచ్చితిని**, అని పౌలు వ్రాసెను. ఈ మాట యొక్క మొదటి భాగమునకు సంబంధించి, ప్రశ్న "మూడు సంవత్సరాల తరువాత ఏమిటి?" అపొస్తలుల కార్యములులోని కథనము నుండి, ఇది దమస్కులో నుండి ఒక బుట్టలో పౌలు తప్పించుకొనుటకు సంబంధించినదిగా కనిపిస్తుంది, ఈ సందర్భంలో లూకా యొక్క "అనేక దినములు గతించిన తరువాత" మరియు యూదులు పౌలును చంపనాలోచించుటను సూచిస్తుంది (అపొ. 9:23). అయితే, లూకా అరేబియాలో పౌలు యొక్క నివాసమును గూర్చి పేర్కొనలేదు, మరియు పౌలు యెరూషలేముకు నేరుగా వెళ్లినట్లు అతని కథనము ద్వారా పాఠకునికి అనిపిస్తుంది. పౌలు యొక్క కథనం ప్రకారం, అలా జరగలేదు, గలతీయులకు 1:17లో అతడు "అరేబియాకు వెళ్లాడని" మరియు తరువాత దమస్కుకు మరియొకసారి తిరిగి వచ్చాడని వ్రాసాడు గనుక.

మరొక వాస్తవికమైన సమస్య ఏమిటంటే అరెత అను రాజుక్రింద ఉన్న అధిపతి "[పౌలు]ను పట్టుకొనగోరి కావలియుంచి దమస్కీయుల పట్టణమును భద్రము చేసెను," కానీ అపొస్తలుడు "కిటికీగుండా గోడమీద నుండి గంపలో దింపబడి అతని చేతిలోనుండి తప్పించుకొనిపోయెను" (2 కొరింథీ. 11:32, 33) ఖచ్చితముగా, దమస్కులో ఉన్న క్రైస్తవులు "[పౌలును] గంపలో ఉంచి, గోడగుండ అతనిని క్రిందికి దింపిరి" (అపొ. 9:25) అని లూకా వర్ణించినది మనము అదే సంఘటనగా అర్థం చేసుకోవాలి. 2 కొరింథీలో అరెత నాయకత్వములో స్థానిక పాలకుడు ("ethnarch") నుండి అపాయములో పౌలు ఉన్నాడని చెప్పబడింది, కానీ అపొ. 9లో అతనిని వ్యతిరేకించినది యూదులు. స్పష్టంగా, ఈ అధికారి యూదుల కోరికతో ఈ ఆలోచనలో నడుచుకుంటున్నాడు. అపొస్తలుల కార్యాలలో పౌలు మిషనరీ ప్రయత్నాల గురించిన లూకా చెప్పిన కథనాలలో తరచుగా పునరావృతమయ్యే ఒక నమూనా.

"మూడు సంవత్సరములైన తరువాత" అను వాక్యమునకు, మూడు పూర్తి సంవత్సరములు (ముప్పై ఆరు నెలలు) అని ఉద్దేశించినది కాదు; యూదుల లెక్క ప్రకారం, సమయము ఒక పూర్తి సంవత్సరం మరియు ముందు సంవత్సరము యొక్క తరువాత భాగము మరియు తరువాత సంవత్సరం యొక్క మొదటి భాగము కంటే ఎక్కువ అయి ఉండకపోవచ్చు. ఈ రెండు కథనాలను ఏకీకృతం చేయడంలో ఏ విధమైన పర్యవసానానికీ సమస్య లేదు. "మూడు సంవత్సరములైన తరువాత" అనునది పౌలు యొక్క మారుమనస్సుపొందిన తరువాత కాలాన్ని సూచిస్తుంది, అనగా అరేబియాలో తాత్కాలిక నివాసముతో సహా, మారుమనస్సు తరువాత యెరూషలేముకు తన మొదటి సందర్శనకు ముందు, అప్పుడు అతడు "కేఫాను పరచయం చేసుకొనవలెనని" అనుకొనెను (1:18). పైన పేర్కొన్న విధముగా, సంఘటనల క్రమము ఈ క్రింది విధముగా ప్రతిపాదించబడినది:

1. పౌలు దమస్కులో క్రీస్తులోనికి మార్పు చెందాడు (అపొ. 9:10-19; 22:12-16).
2. అతడు "వెంటనే" దమస్కు యొక్క సమాజమందిరములలో క్రీస్తును బోధించుట ప్రారంభించాడు (అపొ. 9:19-22).

3. అతడు నెబాతీయుల అరేబియాలో కుడా ప్రయాణించాడు, చాలా మట్టుకు ఆ ప్రాంతాన్ని కుడా సువార్తీకరించాలని (1:17).
4. అతడు దమస్కుకు తిరిగివచ్చాడు (1:17), అతని బోధలు చాలా విజయవంతమయ్యాయి, విరోధులైన యూదా అవిశ్వాసులు అతనికి వ్యతిరేకంగా పన్నాగం చేసారు (అపొ. 9:23-25). స్పష్టంగా, వారు అతనిని బంధించి చంపుటకు స్థానిక అధికారులను ప్రేరేపించారు (2 కొరింథీ. 11:32, 33).
5. అతడు పేతురుతో పరిచయము చేసుకొనేందుకు యెరూషలేము తిరిగి వచ్చాడు; అతని మార్పు తర్వాత మొట్టమొదటి సందర్శన (అపొ. 9:26, 27). అతడు పేతురుతో పదిహేను రోజుల పాటూ నివసించాడు (1:18, 19).[35]
6. యెరూషలేము విరోధులైన యూదులతో అపాయము ఉందని, సహోదరులు కిలికియలోని తన స్వస్థలమైన తార్సుకు అతనిని పంపారు, అతడు అక్కడ కొన్ని సంవత్సరములు గడిపాడు (అపొ. 9:28-30; 22:17-21). ఈ సమయంలో తన కార్యకలాపాల గురించి లేఖనాలు ఏమీ తెలియజేయుటలేదు.

అరేబియా నుండి తిరిగి వచ్చిన తరువాత, తన యెరూషలేము పర్యటనకు ముందు పౌలు ఎంతకాలం దమస్కులో ఉన్నాడు అనునది మనకు తెలియదు. గలతీయుల లేఖలో జరిగిన సంఘటనలలో పౌలు యొక్క ఉద్దేశమును వివరించుట అసంబంధమైనదిగా కనిపిస్తుంది. తాను ప్రకటించు సువార్త కొరకు, అతడు ఎవనిమీద ఆధారపడలేదని నొక్కి చెప్పాడు, ప్రత్యేకంగా ఏ ఇతర అపొస్తలుని మీద.[36] అతడు ప్రత్యక్షంగా దేవుని నుండి ఈ సువార్తను దర్శనం ద్వారా పొందాడని నొక్కిచెప్పాడు (1:11, 12, 16; 2:6-9 చూడండి).[37]

పౌలు యెరూషలేమును సందర్శించినప్పుడు, అతడు [పేతురు]**తో పదిహేను దినములు నివసించెను.** "పేతురు" గ్రీకులో పేరు అరామిక్ పేరు "కేఫా"కు సరిసమానమైనది (యోహాను 1:42). రెండు పేర్ల అర్థము "బండ."

ఈ రెండు వారాల వ్యవధిలో, యేసుతో కలసి నడచిన మూడు సంవత్సరాలలో తాను మరియు ఇతర అపొస్తలులు కన్నులారా చూచినా అనేక ఆశ్చర్యకరమైన మాటలు మరియు కార్యాలను పేతురు అతనికి తెలియజేసి ఉండవచ్చు.[38] వారు నిరంతరం ఆయనతో ఉన్నారు; యేసు "[వారి] మధ్య నివసించాడు - యోహాను బాప్తిస్మము మొదలుకొని [వారి] యొద్ద నుండి పైకి కొనిపోబడు వరకు" (అపొ. 1:21, 22). అంతేగాక, పేతురు ఈ పూర్వపు క్రైస్తవుల హింసకుని యొక్క నోటి నుండి కొన్ని వివరాలను వినుటకు ఆసక్తి కలిగి పేచియున్నాడు: తార్సులో అతని చిన్ననాటి దినములు, గౌరవ బోధకుడు గమలీయేలు యొద్ద నేర్చుకొనిన విద్యాభ్యాస దినములు, మరియు నజరేయులలో నుండి పుట్టిన ఒక అబద్ధ బోధకుల సమూహాము అని తాను తలంచి వారిని నిర్మూలము చేయాలని చేసిన ఆసక్తితో కూడిన ప్రయత్నం (అపొ. 22:3-

5; 26:9-11 చూడండి). పేతురు పౌలు మార్కుకు సంబంధించిన అద్భుతమైన సంఘటనలను గూర్చి అదే విధముగా పౌలు యొక్క సిద్ధాంతములలోని ప్రాముఖ్యమైన అంశాలను గూర్చి తెలుసుకొనుటకు ఆసక్తి కలిగియున్నాడు. అతని యొక్క బోధన మాత్రమే క్రీస్తు సువార్తను ఇప్పటి వరకు ఇశ్రాయేలు యొక్క ఏక సత్యదేవుని గూర్చి తెలియని లేక కొంచము మాత్రమే తెలిసిన విస్తారమైన ప్రపంచ దేశాలకు తీసుకువచ్చింది.

వాస్తవానికి, నేటి సువార్త విద్యార్థులు ఎందరు క్రీస్తు కొరకు గొప్ప యోధులైన ఈ ఇద్దరు మనుష్యులను కలుసుకొన్న మొదటి సందర్భమును గూర్చి విస్తుపోయి వారి మధ్య జరిగిన సంభాషణను వినుటకు తాపత్రయపడరు? దేవుడు, తన సొంత మంచి కారణముల వలన, వాటిని మనకు ప్రత్యక్షపరచకూడదని అనుకొనెను. అయినను, పేతురు సువార్త ప్రకటనలో భూలోకంలోని యేసు పరిచర్యను గూర్చి వివరంగా ఉంది,[39] అయితే పౌలు యొక్క విచిత్రమైన ప్రకటన పునరుత్థానుడైన (విజయవంతుడైన) క్రీస్తుపై ఉంది. పౌలు బాప్తిస్మమునకు ముందు, దమస్కు అనుభవము యొక్క ప్రాముఖ్యతను గూర్చి అననియ చెప్పిన మాటలలో ఈ పరిశీలన అంగీకరిస్తుంది: "నీవు కన్నవాటిని గూర్చియు విన్నవాటిని గూర్చియు సకల మనుష్యుల యెదుట ఆయనకు సాక్షివై యుందువు" (అపొ. 22:15). తదుపరి, పౌలు సాక్ష్యములో కొంత భాగము అపొస్తలుల కార్యములో మరియు పౌలు పత్రికలలో చెప్పబడిన కొన్ని భవిష్యత్తుక విషయాలకు సంబంధించినవి (అపొ. 18:9, 10; 27:23, 24; 2 కొరింథీ, 12:1-4 చూడండి). పౌలు ప్రకటించిన సువార్తలో ఈ దృగ్విషయం ప్రత్యేకంగా ఒక భాగంగ ఉంది. అలాంటి విషయాలను గూర్చి ఆయన పేతురుకు చెప్పినప్పటికీ, ఇవి ఇప్పుడు పేతురు సువార్త కాదు, గానీ ప్రభువు భూలోకములో మూడు సంవత్సరాలలో చేసిన సంఘటనలకు సంబంధించినవి మాత్రమే.

స్పష్టంగా, పేతురు కంటే కూడా పౌలు సువార్తను పరిపూర్ణంగా అర్థం చేసుకొని అన్యులకు ప్రకటించెను, అంతియొకయలో వీరిద్దరి మధ్య జరిగిన బాధాకరమైన కలయికను వివరిస్తుంది (2:11-14). అయితే, ఆ సందర్భంలో పేతురు చేసిన కార్యములను ఇది సమర్థించదు. ఇద్దరు వ్యక్తులు స్పష్టంగా సమాధానపడితిరి, ఏలయనగా పౌలు అపొస్తలత్వము యొక్క ప్రేరణను గూర్చి ఆయన సాక్ష్యమిచ్చాడు. ఇప్పటికీ పౌలు బోధనను అర్థం చేసుకొనుటకు పేతురుకు కష్టంగా ఉండవచ్చు. పౌలు ఇలా వ్రాసెనను ఆయన చెప్పెను, "కొన్నిసంగతులు కష్టమైనవి, విద్యావిహీనులు మరియు అస్థిరులైనవారు అపార్థము చేసికొందురు" (2 పేతు. 3:15, 16).

ఏ సందర్భంలోనైనను, అపొస్తలుల మధ్య ఈ పదిహేను రోజుల సంబంధం - వారు చేసినవి మరియు చర్చించుకొనినవి- నిత్యత్వమును గూర్చి సమాధానములు ఇవ్వలేని ప్రశ్నలను రేకెత్తించాయి. అయితే, మనం ఖచ్చితంగా చెప్పగలిగినది ఏమనగా వీరిద్దరు చర్యలు జరిగించు వారు మరియు వీరిద్దరూ తమ సంభాషణల కంటే ఎక్కువగా నశించినవారికి (అపొ. 9:28, 29) సువార్తను ప్రకటించుటలో ఎక్కువ సమయమును గడిపిరి.

ఇద్దరు అపొస్తలుల మధ్యనున్న వ్యత్యాసం అద్భుతమైనది. పేతురు

కఠినమైనవాడు మరియు తన అపరిశుభ్రతకు ఆకర్షణీయమైన స్వభావమును బట్టి ప్రసిద్ధి చెందినవాడు. విరుద్ధంగా, పౌలు అతని యొక్క బలమైన నమ్మకాలకు మరియు రోషముకు ప్రసిద్ధి చెందిన ఒక విద్యావంతుడైన పండితుడు. పేతురు ఒక సాధారణమైన గలిలయకు చెందిన యూదుడు, అన్యులను అంగీకరించుటకు ఒక అద్భుతమైన దర్శనము యొక్క అవసరములో ఉన్నాడు. పౌలు ఒక సంపన్నమైన diaspora యూదుడు, అదే విధంగా రోమా పౌరత్వం కలిగిన వాడు. అతడు గ్రీకు సంస్కృతితో అతనికి ఉన్న పరిచయమును బట్టి అన్యులకు సువార్త ప్రకటించుట అతనికి సులభం అయ్యింది.

ఈ మొదటి కలియికలో ఇతర అపొస్తలులు లేరు (1:19పై వ్యాఖ్యానం చూడండి). పేతురును గూర్చి పౌలు తెలుసుకొనాలని అనుకొనెను. అతడు అనుమానం లేకుండా పన్నెండుగురి యొక్క నాయకుడు. పేతురును పిలచిన పిలుపులో పౌలు చర్య అతని యొక్క సాధారణ క్రమంగా మరియు దేవుని ఉద్దేశ ప్రకారముగా ఉండెను; ఆయన ఉన్నత అధికారుని యొద్దకు వెళ్లెను. పౌలు ఫిలిప్పీలో (అపొ. 16:35-39) మరియు యెరూషలేములో (అపొ. 22:24-29) అతని యొక్క అదే పద్ధతిని అనుసరించెను. తరువాత ఉదాహరణలో, తన్నుతాను వ్యక్తిగతంగా రక్షించుకొనుట కొరకు రోమా పౌరత్వమును ఉపయోగించెను. అలా చేయుట ద్వారా, రోమా సామ్రాజ్యానికి ఉన్నతాధికారియును చక్రవర్తియైన నీరో యెదుట నిలువబడుటకు వీలుగా అతడు అధికారుల క్రమమును దాటుకువెళ్లాడు.[40]

**వచనము 19.** యెరూషలేములో పేతురును మందలించిన విషయమును గూర్చి చర్చిన తరువాత, **అతని తప్ప అపొస్తలులలో మరి ఎవనిని నేను చూడలేదు గాని, ప్రభువుయొక్క సహోదరుడైన యాకోబును మాత్రము చూచితిని** అని పౌలు వ్రాస్తున్నాడు. ఈ వచనము అనేకమైన ప్రశ్నలను లేవనెత్తుతుంది: (1) యాకోబునకు సంబంధినంత వరకు "మాత్రము" అనే మాటకు గల అర్థము ఏమిటి? (2) ఈ సందర్భములో "అపొస్తలులు" అనే మాటకు అర్థము ఏమిటి? (3) బర్నబా పౌలును "అపొస్తలుల" (బహువచనము) వద్దకు తీసుకొనివచ్చాడనే వాక్యముతో ఈ మాట ఎలా ఏకీభవిస్తుంది (అపొ. 9:27)?

ఈ ప్రశ్నలకు సమాధానమును ఇవ్వాలంటే, "ప్రభువు సహోదరుడైన యాకోబు" యొక్క పాత్రను కొంచెం పరిశీలన చేద్దాం. యాకోబు యెరూషలేము సంఘములో ఉన్నతమైన హోదాను మరియు స్థాయిని పొందినట్లుగా అపొస్తలుల కార్యముల పుస్తకము మరియు గలతీయుల పత్రిక సూచిస్తున్నాయి. చెరసాల నుండి పేతురు అద్భుతరీతిగా విడిపింపబడినప్పుడు, మరియ గృహములో కూడుకుంటున్న క్రైస్తవులకు "యాకోబుకును సహోదరులకును ఈ సంగతులు తెలియజేయుడని" (అపొ. 12:17) చెప్పాడు. యెరూషలేము సభలో, దేవుని రాజ్యములో అన్యజనులను చేర్చుకొనే అంశముపై దేవుని చిత్తమును గూర్చి యాకోబు చెప్పిన మాటలను సంఘ పెద్దలు విని అన్యజనులైన క్రైస్తవుల నుండి ఏమి ఆశించాలో అనే విషయముపై యాకోబు యొక్క తీర్పును అనుసరించారు (అపొ. 15:13-29). పౌలు యొక్క మూడవ సువార్త ప్రయాణము తరువాత, ఆయన "యాకోబును మరియు పెద్దలందరిని" కలిసాడు (అపొ.

21:17, 18). యెరూషలేము సంఘములో “యాకోబు, కేఫా మరియు యోహాను” అనువారలను “స్తంభములు”గా పౌలు ఎంచాడు; ఈ మనుష్యులు పౌలుకు మరియు బర్నబాకు “[వారు] అన్యజనులకు అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి కుడిచేతిని ఇచ్చారు.” (2:8, 9). “యాకోబు నుండి కొందరు” రాకమునుపు అంతియొకయలో అన్యులైన సహోదరులతో తినడం ఆపేసిన పేతురు ఆలోచనను బట్టి చూస్తే, “సున్నతి పొందినవారికి భయపడి [φοβέω, *phobeō*]”నట్లుగా తెలుస్తుంది (2:11, 12).

*“మాత్రము” అను మాటకు అర్థము.* యెరూషలేములోని సంఘములో యాకోబు యొక్క పలుకుబడి కాదనలేనిది, కాని ఆయన కూడా అపొస్తలుడే అనే విషయం రెండు చిన్న గ్రీకు పదములను అనువదించే విధానముపై ఆధారపడి ఉంటుంది (εἰ μή, *ei mē*). NASB అనువాదము ఈ మాటను “తప్ప” అని అనువదిస్తుంది; కాని ఇతర సాధ్యపడు అనువాదములు “ఇది కాకపోతే,” “మినహా,” “అయితే మాత్రమూ,” లేదా “ఇదిగాక.” ఈ మాట గ్రీకు క్రొత్తనిబంధనలో అనేకమారులు కనబడుతుంది. అట్టి పర్యాయములలో మూడు గలతీయులకు పత్రికలో చూడగలము (1:7, 19; 6:14); వీటిలో, ఒక పర్యాయము మాత్రమే సందర్భానుసారముగా “తప్ప” అని అనువదింపబడవచ్చు (6:14). మిగిలిన రెండిటిలో, 1:7లో ఉన్న సందర్భమును బట్టి దానిని “కాని,” “ఇదిగాక,” లేదా “అయితే మాత్రము” అని అనువదించాలి (అంటే ఒకే రకమునకు చెందినదిలా కాకుండా, వేరే రకమునకు చెందినదనే అర్థములో). 1:19లో సందర్భము చూస్తే ఎలా అయినా అనువదించబడుటకు అవకాశము ఉంది, అంటే ఇతర ఆధారమును తీసికొని యాకోబును కూడా పరిగణలో ఉన్న బృందములో భాగముగానే చూడాలా (“యాకోబు తప్ప అపొస్తలులలో ఎవరైనా వేరొకరు”) లేదా ఆయనను అలా పరిగణించకుండా ఉండాలా (“ఇతర అపొస్తలులు ఎవరు కాదు, కాని యాకోబు మాత్రామే”) అనే దానిపై ఆధారపడి ఉంటుంది.[41] ఈ సందర్భములోనే రెండింటికీ అవకాశము ఉన్నది గనుక, మనము వేరొక ఆలోచనలను పరిశీలించాలి.

*“అపొస్తలులు” అను మాటకు అర్థము.* మునుపు తెలిపినట్లుగా, అపొస్తలుల మరియు పెద్దల సభలో తీసుకొన్న నిర్ణయాలు యాకోబు మాటలను ఆధారము చేసికొని తీసికొనబడినవని తెలుస్తుంది. అన్యజనులు సున్నతిని పొంది ధర్మశాస్త్రమును అనుసరించాలా వద్దా అనే విషయముపై సహోదరులు యాకోబు యొక్క సలహాపైనే ఎక్కువగా ఆధారపడ్డారు (అపొ. 15:13-22). ఈ సభ యొక్క నివేదికలో ఎక్కడా కూడా యాకోబు “అపొస్తలుని” గా కాని లేదా “పెద్ద”గా కాని పిలువబడలేదు. అయినను, ఆయన ఈ రెండిటిలో ఒకటి అయి ఉండవచ్చు, లేదా పేతురువలె రెండూ కూడా అయి ఉండవచ్చు (1 పేతురు 5:1); కాని నిర్ణయాత్మక ప్రశ్న అలానే ఉంది: యాకోబు అపొస్తలుడు అని చెప్పుటకు లేఖనానుసారమైన ఆధారము ఏమైనా ఉందా?[42]

పండ్రెండ్రుగురు “తనతో కూడ ఉండునట్లును” మరియు తన లోకపరమైన సువార్తకు వీరు సాక్ష్యులుగా ఉండునట్లును యేసు వారిని ఎన్నుకున్నాడు (మార్కు 3:13, 14). “శిష్యులు” అని మునుపు పిలువబడిన ఈ మనుష్యులకు ఆయన “అపొస్తలులు అని పేరు” పెట్టాడు (లూకా 6:12, 13). వారి పేరులు మత్తయి 10:2-4; మార్కు 3:16-19; లూకా 6:13-16; మరియు అపొ. 1:13లో ఇవ్వబడినవి. ఈ

జాబితాలలో "యాకోబు"గా పిలువబడిన ఇద్దరిలో ఒకరు కూడా ప్రభువు యొక్క సహోదరునిగా గుర్తింపబడలేదు. యేసు వారికి చెప్పినట్లుగానే అపొస్తలులు సాక్ష్యమిచ్చుటకు అర్హతను పొందారు, ఎందుకంటే "మొదటనుండి" వారు ఆయనతో ఉన్నారు (యోహాను 15:27). ఈ పండ్రెండ్రుగురికే ఆయన ఆత్మను గూర్చిన వాగ్దానమునిచ్చాడు, ఈ ఆత్మయే "[వారిని] సర్వసత్యములోనికి నడిపిస్తుంది" (యోహాను 16:13) - అంటే తాను అప్పగింపబడిన రాత్రి ఎవరి కాళ్లయితే శుభ్రపరచాడో వారిని సర్వసత్యములోనికి నడుపుతుంది (యోహాను 13:1-5). ప్రభువు సహోదరుడైన యాకోబు (మత్తయి 13:55; మార్కు 6:3) ఈ సంఖ్యలో లేడు. నిజానికి, యేసు యొక్క భూమి మీద చేసిన పరిచ్యర దినాలలో పరిచర్యలో ఎక్కువ కాలము పాటు, ఆయన సహోదరులు ఆయనను నమ్మలేదు (యోహాను 7:1-5). కొన్నిసార్లు, ఆయనకు పిచ్చి పట్టిందని కూడా వారు భావించారు (మార్కు 3:20, 21)! యూద ఇస్కరియోతు పడిపోయి ఆయన స్థానములో వేరొకరిని ఎన్నుకోవాల్సి వచ్చినప్పుడు, పేతురు మాట్లాడుతూ అన్నాడు,

> కాబట్టి యోహాను బాప్తిస్మమిచ్చినది మొదలుకొని ప్రభువైన యేసు మనయొద్దనుండి పరమునకు చేర్చుకొనబడిన దినము వరకు, ఆయన మన మధ్య సంచరించుచుండిన కాలమంతయు మనతో కలిసియున్న వీరిలో ఒకడు, మనతో కూడ ఆయన పునరుత్థానమును గూర్చి సాక్షియై యుండుట ఆవశ్యకమని చెప్పెను (అపొ. 1:21, 22).

అపొస్తలులు చీట్లు వేసికొని, పదకొండుగురితో కలుచుటకు మత్తీయ ఎన్నుకొనబడ్డాడు (అపొ. 1:25, 26).

యాకోబు పండ్రెండ్రుగురిలో ఒకడు కాదు అని చెప్పడమంటే ప్రభువు యొక్క సహోదరుని తక్కువ చేయడం కాదు. యెరూషలేములో వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ కొరకు కనిపెట్టుటకు కూడుకొనిన 120 మందిలో "యేసు తల్లియైన మరియ" మరియు "ఆయన సహోదరులు" కూడా పాలుపొందారు అని తెలుసుకోవడం కొంత సంతృప్తినిచ్చే విషయం (అపొ. 1:12-14). యేసు పునరుత్థానము తరువాత జరిగిన ప్రత్యక్షతలను గూర్చి పౌలు వివరిస్తున్నప్పుడు "ఆయన యాకోబుకును, అపొస్తలుల కందరికిని కనబడెను" అని చెప్పాడు (1 కొరింథీ. 15:7). సంఘములో "పునాది" రాళ్లగా ఉన్న పండ్రెండ్రు అనే ప్రాముఖ్యమైన అంకెగల అపొస్తలుల సమూహములో ఒకరిని చేర్చుటకు మత్తీయ ఎన్నుకొనబడ్డాడు అనే కథనము కంటే వేరొక కథనము లేదు (ఎఫెసీ. 2:19, 20; ప్రకటన 21:10-14 చూడండి).

ఈ పండ్రెండ్రుగురు కాకుండా ఇతరులు కూడా "అపొస్తలులు"గా పిలువబడ్డారు, వీరిలో బాగా తెలిసిన వ్యక్తి బర్నబా. ఈయన పండ్రెండ్రుగురిలో ఒకడు కాదు, కాని అపొస్తలుల కార్యములు 14:14లో లూకా పౌలుతో పాటు ఈయనను కూడా అపొస్తలునిగా ప్రస్తావించాడు. కొంతమంది సంఘములకు "అపొస్తలులు", అనేక ఉద్దేశములతో పంపబడిన వారు. ఉదాహరణకు, పౌలుతో ప్రయాణించుటకు మరియు యూదయలో ఉన్న బీదలైన పరిశుద్ధులకు కొంత సామాగ్రిని అందజేయుటకు

సంఘములు కూడా కొందరిని ఎన్నుకున్నాయి (2 కొరింథీ. 8:16-23). "సంఘముల యొక్క ప్రతినిధులు" (NIV) లేదా "సంఘముల యొక్క దూతలు" (NASB) అనే మాటలతో కొన్ని ఆంగ్ల అనువాదములు 2 కొరింథీయులకు 8:23 లాంటి వచనములను మరుగుపరుస్తున్నప్పటికీ, మూల వాక్యములోని పదము ἀπόστολος (*apostolos*). ఈ పదమే "అపొస్తలుడు"గా అనువదించబడింది, మరియు పండ్రెండ్రుగురి విషయములో కూడా ఇదే పదము ప్రయోగించబడింది.

*Apostolos* అనే పదము ఈ సందర్భముల అన్నిటిలో కూడా తగినదే ఎందుకంటే దీని ప్రధానమైన ఆలోచన ఏమంటే ఒక ప్రత్యేకమైన కార్యముతో "ముందుకు పంపబడిన"వాడు లేదా "బయటకు పంపబడిన"వాడు. సాంప్రదాయబద్ధంగా "గొప్ప ఆజ్ఞ"గా (మత్తయి 28:18-20) పిలువబడుతున్న మాటలతో పదకొండుగురు (యూదా మరణము తరువాత) యేసుచే బయటకు పంపబడ్డారు. లాటిన్ భాష నుండి గ్రహింపబడిన "commission" అనే పదములోని ఆఖరు భాగము "mission" అనే మాట (ఇది లాటిన్ క్రియావాచకమైన *miseo* నుండి వచ్చినది, దీని అర్థము "పంపుట"). *apostolos* అనే మాటకు సరియైన అనువాదము "సువార్తీకుడు" అని చాలామంది అంటారు, ఈ పదాన్ని అందరు కూడా క్రీస్తును గూర్చిన సువార్తను ప్రకటించు నిమిత్తము ఒక విదేశానికి లేదా దూర ప్రాంతమునకు పంపబడిన వ్యక్తి అని అర్థం చేసుకుంటారు.

"అపొస్తలుడు" అనే పదమును అనుకరించి క్రొత్తనిబంధనలో ప్రయోగించిన పదములు ఈ మూడు విధములుగా ఉన్నాయి: ἀπόστολος (*apostolos*) అనే నామవాచకము, దీని అర్థము "అపొస్తలుడు" లేదా "పంపబడినవాడు"; ἀποστολή (*apostolē*) అనబడే మరొక నామవాచకము నకు అర్థము "అపొస్తలత్వము" లేదా "రాయభార పని"; మరియు ἀποστέλλω (*apostellō*) అనబడే క్రియావాచకమునకు అర్థము "పంపుట." ఈ మూడు పదములలో కూడా నిక్షిప్తమైయున్న ఆలోచన ఏమంటే ఒక ప్రత్యేకమైన ఉద్దేశముతో బయటకు పంపడం. యేసు కూడా ఒక పర్యాయము "మనము ఒప్పుకొనిన దానికి అపొస్తలుడును ప్రధానయాజకు"డుగా పిలువబడ్డాడు (హెబ్రీ. 3:1), అంతేకాక ఎన్ని మారులు తన్నుతాను పంపబడినవాడిగా యేసు చెప్పుకున్నాడో అనేది కూడా గమనార్హం (మత్తయి 10:40; 15:24; లూకా 4:18, 43; యోహాను 3:17; 5:36, 37; 6:29; 7:28, 29; 8:42; 9:4; 17:18; 20:21).

పండ్రెండ్రు మంది యొక్క పని ఈ సర్వలోకమునకు యేసులో లభించే రక్షణను గూర్చిన సువార్తను ప్రకటన చేయడమే (మత్తయి 28:18-20). పౌలు అన్యజనులకు పంపబడిన ప్రత్యేకమైన అపొస్తలుడు (రోమా. 11:13). పండ్రెండు మందిలో ఒకడు కాకపోయినప్పటికీ, పండ్రెండ్రు మందిలో ప్రముఖుడైన పేతురుకు ఈయన ఏ మాత్రం తీసిపోయినవాడు కాదు (2:6-10). అంతియొకయలోని ప్రవక్తలు మరియు బోధకులు బర్నబా మరియు పౌలు అనువారిని పంపారు; పరిశుద్ధాత్మ వారితో మాట్లాడి "నేను బర్నబాను సౌలును పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడి" అని చెప్పాడు (అపొ. 13:1-4). పండ్రెండ్రు మంది మరియు పౌలు మరియు బర్నబాల విషయములో వలెనే, అందరు కూడా తగినట్లుగానే "సువార్తీకులు"గా లేదా "సేవకులు"గా పిలువబడవచ్చు. యెరూషలేములో ఉన్న బీదలైన పరిశుద్ధులకు ఈ వివిధ

సంఘముల వారు ఇచ్చిన విరాళములను అందజేసే బాధ్యత "సంఘముల యొక్క అపొస్తలుల"పై ఉన్నది. వారి పరిచర్య సందేశము కంటే ఎక్కువగా ధనముతో కూడుకొనినదిగానే ఉన్నందున, 2 కొరింథీయులకు 8:23లో NASB అనువాదము "సేవకులు" అని అనువదించడం సందర్భమునకు కొంచెం తగినట్లుగా లేనట్లు అనిపిస్తుంది.

"అపొస్తలుడు" అనే పదమునకున్న మూల అర్థము వెలుగులో, యాకోబు ఏ విధముగా అపొస్తలుడు అని పిలువబడగలడు? పైన పరిశీలించిన అన్ని సందర్భములలో కూడా, ఒక ప్రత్యేకమైన ఉద్దేశమును లేదా కార్యమును నెరవేర్చుటకు పంపబడడం అనేది సాధారణంగా చూస్తాము. పండ్రెండ్రు మంది కూడా పూర్తిగా బలోపేతము చేయబడిన క్రీస్తు రాయబారులు, వారిలో అనేక ఆకర్షణీయమైన వరములు కూడా ఉన్నాయి. ఈ వరములు సూచనలుగా పనిచేస్తూ, ఆ సందేశమును అందించేవారికిని మరియు ఆ సందేశమునకు కూడా అధీకృతను మరియు అధికారాన్ని చేకూర్చే ఉద్దేశముతో ఇవ్వబడినవి (మార్కు 16:15-20; 1 కొరింథీ. 14:18, 19, 22; 2 కొరింథీ. 12:12; హెబ్రీ. 2:4).

"అపొస్తలుడు" అనే పదము మొట్టమొదటిగా కేవలము ఒక హోదా కంటే కూడా ఒక పనిని సూచిస్తుంది. ఇతర కారణములన్నిటికంటే కూడా ఈ విధమైన ఆలోచనే ప్రభువు సహోదరుడైన యాకోబును ఒక అపొస్తలునిగా, ప్రత్యేకముగా పండ్రెండ్రు మందిలో ఒక సభ్యునిగా ఉండటానికి ఆయనకు వ్యతిరేకముగా పనిచేస్తుంది. ఆయన ఎవరి ద్వారా పంపబడ్డాడు, మరియు ఎక్కడకి పంపబడ్డాడు? క్రొత్తనిబంధనలో యాకోబును గూర్చి చెప్పబడిన దానంతటి నుండి చూస్తే, ఆయన యెరూషలేములోని ఒక ప్రముఖమైన వ్యక్తిగా కనబడతాడు. ఈయన ఏ విధమైన పని నిమిత్తమైనను ఎక్కడికైనను పంపబడినట్లుగా లేదు - అది ప్రభువు ద్వారా కావచ్చు, అపొస్తలుల ద్వారా కావచ్చు, లేదా యెరూషలేము సంఘము ద్వారా కావచ్చు. ఈ విషయముపై ఉన్న ఆధారములన్నీ కూడా యాకోబు స్థానికముగా పనిచేసే ఒక సంఘపెద్ద అనే సంగతిని బలపరుస్తున్నాయి. యెరూషలేములో పౌలు పేతురును సందర్శించిన నేపథ్యంలో గలతీయులకు పత్రిక 1:19 "అతనిని తప్ప అపొస్తలులలో మరి ఎవనిని నేను చూడలేదు గాని, ప్రభువుయొక్క సహోదరుడైన యాకోబును మాత్రము [*ei mē*] చూచితిని" అని చదవబడాలి అని పైన తెలుపబడిన ఆలోచన సారాంశం.

యెరూషలేములో పౌలు రెండు వారముల పాటు ఉండి అపొస్తలులలో వేరే ఎవరినీ కూడా చూడలేకుండడం ఎలా సాధ్యం? బహుశా, అపొస్తలులుగా వారి కనీస ధర్మాన్ని నిర్వర్తించడం (సువార్తీకులుగా వెళ్లిపోవడం) వలన ఈ పరిస్థితి వచ్చి ఉంటుంది. సాధారణంగా, అవకాశము లేదా అవసరత ఉన్నప్పుడల్లా రక్షణను గూర్చిన సందేశాన్ని ప్రబలపరుస్తూ లేదా సంఘములను బలపరుస్తూ వారు కార్యనిమగ్నంలో ఉన్నారని తెలుస్తుంది - అంటే, "ద్వారము తెరువబడి" ఉన్న చోట్లనెల్లా (చూడండి అపొ. 14:27; 1 కొరింథీ. 16:9; 2 కొరింథీ. 2:12; కొలస్సీ. 4:3). ఈ వాక్యభాగములన్నీ కూడా పౌలును గూర్చి మాట్లాడుతున్నప్పటికీ, క్రైస్తవ ఉద్యమపు ఆరంభ దినములలో, అపొస్తలులైన యోహాను మరియు పేతురు అనువారలు సమరియ ప్రాంతములో పర్యటించారు (అపొ.

8:14). దీనికి తోడు, పేతురు లుద్ద (అపొ. 9:32), యొప్పె (అపొ. 9:36), కైసరయ (అపొ. 10:24), ఆఖరుకు అంతియొకయ అంత దూరము వరకు పర్యటించినట్లుగా (గలతీ. 2:11, 12) చూస్తాము. ప్రకటన గ్రంథములోని పత్మాసు ద్వీపమును గూర్చిన లేఖన భాగములో యోహాను మరలా తెరపైకి వస్తాడు (ప్రకటన 1:9).

చాలా పురాతన బైబిలేతర సంప్రదాయాలు వివిధమైన అపొస్తలులను మధ్యధరా ప్రపంచమునకు మరియు దానికంటే దూర ప్రాంతములకు వెళ్లినట్లుగా తెలుపుతున్నాయి. అపొస్తలత్వము అనే దాని యొక్క సహజ గుణము వలననే ఈ మనుష్యులు గొప్ప ఆజ్ఞను నెరవేర్చే క్రమములో సమీప సుదూర ప్రాంతములకు క్రీస్తును గూర్చి ప్రకటన చేస్తూ కొంతమంది తమ భార్యలను సహితము తమ వెంట తీసుకొని వెళ్లినట్లుగా చూస్తాము (1 కొరింథీ. 9:5). అయినప్పటికీ, లేఖనములు సూచించునట్లుగా యాకోబు మాత్రము యెరూషలేములో మిగిలిపోయాడు.

ఒక పెద్దగా తను నివసిస్తున్న స్థానిక సంఘమునకు కాపరిగా ఉండడం అనేది యాకోబునకు తగినది (1 పేతురు 5:1-3 చూడండి). ఆయన ఒక పెద్ద అని చెప్పడానికి ఎటువంటి ఖచ్చిత ఆధారాలు లేకపోయినప్పటికీ, ఆయన యెరూషలేములో జీవించాడని, అక్కడి సంఘములో ఒక నాయకునిగా పరిగణించబడ్డాడని అనడానికి మాత్రము ఆధారాలు ఉన్నాయి. కాబట్టి, యాకోబు ఒక అపొస్తలుడు అని చెప్పడం కంటే ఒక పెద్ద అని చెప్పడానికి ఆధారాలు సరిపోతున్నాయి.

*గలతీయులకు 1:19 మరియు అపొస్తలుల కార్యములు 9:27ను సంధించడం.* యెరూషలేములోని అపొస్తలులందరిలో పౌలు కేవలం పేతురును మాత్రమే చూచినట్లయితే, "అయితే బర్నబా అతనిని [పౌలును] దగ్గరతీసి *అపొస్తలుల యొద్దకు తోడుకొనివచ్చి*" (ఉద్ఘాటన జోడించబడినది) అని లూకా అపొస్తలుల కార్యములు 9:27లో వ్రాసిన మాటలను ఎలా అర్థం చేసుకోవాలి? ఒక ఆలోచన ఏమంటే పేతురు మిగిలిన అపొస్తలులకు ప్రతినిధిగా పేర్కొనబడ్డాడు అనడం, ఎందుకంటే పౌలు యెరూషలేమును దర్శించినప్పుడు మిగిలిన అపొస్తలులందరు సువార్త పరిచర్య నిమిత్తము పట్టణములో ఉన్నారు గనుక. ఈ నేపథ్యంలో, "అపొస్తలులు" అనే పదము "సాధరణీకరించే బహువచనము"గా[43] ప్రయోగించబడింది. ఇక్కడ ప్రయోగించబడిన పరిభాషలోని ఆంతర్యము ఈ ఇద్దరి రచయితల యొక్క వేరు వేరు ఉద్దేశముల కారణముగా వచ్చినవి అని David J. Williams అభిప్రాయపడ్డాడు. "పౌలు అపొస్తలుడుగా అంగీకరించబడ్డాడు అని చూపడం లూకాకు చాలా ప్రాముఖ్యం (అపొస్తలుల కార్యములు పుస్తకములో), అలాగే అపొస్తలులపై ఆయన ఆధారపడి లేడని గలతీయులకు పత్రికలో పౌలు ఉద్ఘాటించడం ఆయనకు ప్రాముఖ్యం."[44]

మరొక ఆలోచన ఏమంటే "అపొస్తలులు" అనే పదమును లూకా పండ్రెండ్రు మంది ప్రస్తావనలోనే కాకుండా మరింత ఉదారమైన నేపథ్యంలో ప్రయోగించి ఉండవచ్చు. J. W. McGarvey ఈ ఆలోచనను అనుసరిస్తూ, లూకా "అపొస్తలుల అందిరిని" గూర్చి లేదా "వారిలో అధిక శాతమును" గూర్చి లేదా "ఈ పదము ఆ పండ్రెండ్రు మందికి మినహా ఎవరికీ వర్తించదు" అనే ఆలోచనతో అన్నాడు అనడం సరికాదు అని చెప్పాడు. "యాకోబు పండ్రెండ్రు మందిలో ఒకడు కాకపోయినప్పటికీ, ఒక విధముగా

అపొస్తలునిగానే పరిగణించబడ్డాడు" అని ఆయన వాదించాడు.[45] ఒకవేళ ఇదే నిజమైతే, "అపొస్తలులు" అని లూకా ప్రయోగించిన బహువచన పదములో పేతురు మరియు యాకోబు కూడా ఇమిడి ఉండాలి. కాగా, యాకోబు అపొస్తలుడు కాడని మనము మునుపు వాదించాము కదా.

**వచనము 20.** పౌలు తన యొక్క స్వీయ చరిత్రను కొనసాగిస్తుండగా, ఆయన ఈ వ్యాఖ్యమును మధ్యలో చెప్పెను: **నేను మీకు వ్రాయుచున్న ఈ సంగతుల విషయమై, యిదిగో దేవుని యెదుట నేను అబద్ధమాడుటలేదు.** ఈ మాటలు చాలా ఆకస్మికంగా వచ్చాయి, ఇవి ప్రవాహమును (మాట్లాడే అంశమును) అడ్డగించెను. ఈ కారణముచే, అనేకమైన ఆంగ్ల అనువాదములు (NASBతో సహా) ఈ మాటలను కుండలీకరణములో చేర్చబడెను.

వచనము 20. లో తరువాత భాగము ఒక వాగ్దానము NIVవలె, NASBకూడా "అబద్ధమాడుట లేదు" అను మాట పౌలు ప్రకటన ప్రభావమును తగ్గిస్తుంది. పౌలు యొక్క వాక్యనిర్మాణమును సరిదిద్దుటకు ప్రయత్నము తప్ప ఈ అనువాదమునకు మూలభాషలో (original text) ఆధారము లేదు. గ్రీకు అక్షరార్థంగా చెప్తుంది, "దేవుని యెదుట నేను అబద్ధమాడుటలేదు." "యిదిగో" (ἰδού, *idou*) అను మాట తరువాత కామా (comma)ను తీసివేస్తే, పదాలు మంచి అర్థమును ఇస్తాయి. అయితే "యిదిగో" అను పదము క్రియాపదముగా దాని యొక్క అర్థమును పోగొట్టుకుంటుంది మరియు ప్రసంగికుడు లేదా రచయిత చెప్పదలచిన ప్రత్యేకమైన విషయమునకు చూపేందుకు ఒక ఆశ్చర్యార్థకం వలె ఉపయోగించబడుతుంది. మరొక అవకాశం ఏమనగా KJVలో "దేవుని యెదుట నేను అబద్ధమాడుటలేదు" అని అనువదించబడిన ప్రకారముగా "that" (ὅτι, *hoti*) అను పదమును అనువదించకుండా వదలివేయవలెను.

"దేవుని యెదుట" అను మాట నిజముగా ఒక ప్రమాణము లాటిది, ఇదొక సాధారణ సమకాలీన అపవిత్రమైన ప్రమాణాన్ని పోలి ఉంటుంది. వాస్తవంగా, అలాటి ప్రమాణము చేయుట ద్వారా మనము పౌలును నిందించుటలేదు.[46] బదులుగా, సజీవుడైన దేవుడు తన మాటలకు మాత్రమే సాక్షిగా లేదుగానీ తన ఉద్దేశ్యాలకు మరియు హృదయాలోచనలకు కూడా సాక్షిగా ఉన్నాడను వాస్తవమును గూర్చిన ఒక గంభీరమైన అంగీకారము. ఆయన ఇక్కడ గట్టిగా చేస్తున్న ప్రమాణము సత్యము కాకపోతే, లోకము యొక్క తీర్పు యెదుట ఆయన ఖండించబడును (దోషిగా నిలబడును)!

పౌలు తాను మాట్లాడుతున్న మాటల యొక్క ఖచ్చితత్వమును గూర్చి చెప్పుటకు ఎందుకు బలవంతం చేయబడెను? పౌలు తాను ప్రకటించిన సువార్తను నీరుగార్చుచున్నాడు అని గలతీ క్రైస్తవులను నమ్మించుటకు ప్రయత్నించిన యత్నములో తన శత్రువులు విజయం పొందినట్లుగా కనిపిస్తుంది. ముఖ్యమైన ఆజ్ఞలుగా నున్న సున్నతిని మరియు మోషే ధర్మశాస్త్రమును పాటించవలసిన అవసరం లేదని చెప్పుచు పౌలు తన శ్రోతలకు హెచ్చరిస్తున్నాడని వారు వాదించి ఉండవచ్చును.

అదనముగా, పౌలు ఈ వచనములో బలమైన పదములను వినియోగించెను ఎందుకనగా ఆయన గలతీ పట్టణస్తులతో పత్రిక రూపములో మాట్లాడుతున్నాడు. సహజముగా తన కాలములోని ప్రజలు వ్రాయబడిన వాటి కంటే నోటితో మాట్లాడిన

మాటలే నమ్మదగినవిగా నమ్ముతారు. వాస్తవానికి, పాత నిబంధన లేఖనాల రచనలను తెలిసికొని నమ్మినవారు ఈ నియమానికి బలమైన మినహాయింపు.[47] లేకపోతే, నకిలీలు మరియు లోపాలు సామాన్యంగా ఉండుట వలన మాట్లాడిన మాటలకు ఎక్కువ ప్రాధాన్యత ఉండేది.

ప్రామాణీకరణ యొక్క గుర్తు లేదా సంకేతంతో పాటుగా లేకపోతే లిఖిత పత్రాలు అనుమానంగా గుర్తించబడతాయి. పిక్టోగ్రాములను, చిహ్నాలను లేదా మైనపు ముద్రలపైన సీలు వేయుటకు ఒక సంకేత ఉంగరము యొక్క ఉపయోగము ఆచారముగా ఉంది. ఆ ముద్ర యాజమాన్యమును, ప్రామణికతను, లేదా అధికారమును సూచిస్తుంది. ఇది రాజ శాసనములను మరియు ధృవీకరించిన ఒప్పందములను అధికారపూర్వకం చేస్తుంది.[48] క్రీ.పూ. నాలుగవ సహస్రాబ్ది పురావస్తు పరిశోధనలలోకి వెళ్తే నాగరికతున్న ప్రపంచమంతటా అనగా తూర్పున నున్న మెసొపొతమియా మొదలుకొని పశ్చిమనున్న రోమా వరకు కూడా అలాటి ఆచారములు కనిపిస్తాయి.

అనధికార వ్రాతపూర్వక సాక్ష్యం కంటే సజీవ సాక్షిని విశ్వసించుటకు పూర్వికుల యొక్క ధోరణులకు మరొక కారణము ఏమనగా: సజీవ సాక్షిని ప్రశ్నించవచ్చును, మరియు ఒత్తిడిలో కూడా అతడు ఎంత ఆత్మ విశ్వాసమును కలిగియుండెనో చూచుట ద్వారా అతని విశ్వాసనీయతను పరీక్షించవచ్చును. పోల్చిచూచుట ద్వారా, ఎటువంటి ధృవీకరణ లేకుండా వ్రాతపూర్వక పదాలు మౌనముగా ఉండిపోతాయి (6:11పై వ్యాఖ్యానం చూడండి).

పౌలు సత్యమును పలుకుచున్నాడు, గానీ "పదిహేను రోజుల" కంటే ఎక్కువ కాలం అక్కడ ఎందుకు యెరూషలేములో ఉండలేదు (1:18)? పాత సౌలును గూర్చిన వ్యక్తిగత చరిత్రను గూర్చి మరియు హింసించుటను ఆయనకున్న రోషమును గూర్చి యెరూషలేము సహోదరులకు ఎలా తెలుసు, (యెరూషలేములో మాత్రమే కాదుగానీ ఇతర విదేశీ నగరములలో కూడా) వారు ఆయనను ఆహ్వానించలేదంటే అది రహస్యమైనది కాదు? ఆయన తానే స్వయముగా ప్రధాన యాజకుని కలవడానికి వెళ్లెనని మరియు "దమస్కులోని సమాజమందిరములను గూర్చి పత్రికలందుకొనుటకు వెళ్లునని తద్వారా మార్గమందున్న పురుషులనైనను స్త్రీలనైనను కనుగొనినయెడల, వారిని బంధించి యెరూషలేమునకు తీసుకొనివచ్చుటకు దమస్కులోని సమాజముల వారికి పత్రికలిమ్మని అడిగెను" అని వారికి తెలుసు (అపొ. 9:1, 2). "మార్గమునకు" చెందినవారిలో ప్రత్యేకముగా ఒకరు - అననియ అను పేరుగల వ్యక్తి, సౌలు పిలుపును గూర్చి అతనికి (సౌలుకు) తెలియపరచుటకు ప్రభువు పంపిన వ్యక్తి. సౌలు ఎంత ప్రమాదకరమైనవాడో వివరించుచు ఈ మనిషి ప్రభువుతో మాట్లాడెను (అపొ. 9:10-16).

క్రైస్తవునిగా మారిన పిమ్మట, దమస్కు పట్టణములోని సమాజమందిరములలో పౌలు తన యొక్క ప్రభావవంతమైన పనిని నిర్వహించెను (అపొ. 9:18-22). అరేబియాకు ప్రయాణము చేయక మునుపే ఆయన అక్కడ ప్రకటించెను. ఆయన తరువాత దమస్కుకు తిరిగి వచ్చి, సువార్త ప్రకటనను కొనసాగించెను (గలతీ. 1:17). ఆ పట్టణములో తనను చంపివేయాలన్న ప్రణాళిక నుండి ఆయన తప్పించుకొని (అపొ. 9:23-25), మరియు పేతురుతో పరిచయము ఏర్పరచుకొనుటకు యెరూషలేము

వెళ్లెను (గలతీ 1:18). పౌలు మార్పు నుండి యెరూషలేము మొదటి ప్రయాణము వరకు సుమారు క్రీ.శ. 34 నుండి 37 వరకు ఉండియుండవచ్చునని John McRay యొక్క అభిప్రాయము.[49]

దమస్కు మరియు యెరూషలేము మధ్య కొద్ది దూరము మాత్రమే గనుక రెండు ప్రధాన నగరముల మధ్యను మరియు మరి ప్రత్యేకముగా సమాజ మందిరముల మధ్యను సంభాషణను ప్రసారం జరుగుతున్నట్లు తెలుస్తుంది. అందుచేతనే, ఉత్తరాన నున్న దమస్కులో జరుగుతున్న సంఘటనలను గూర్చి యెరూషలేములో నున్న సహోదరులకు తెలియకపోవుట లేదా చాలా కొంచెము మాత్రమే తెలియుట అనేది చాలా ఆశ్చర్యం. వాస్తవానికి, ఆయన మారుమనస్సు (దమస్కు అనుభవం) తరువాత యెరూషలేమును ఆయన దర్శించినప్పుడు, అక్కడనున్న శిష్యులతో కలిసికొనుటకు పౌలుకు బహు కష్టమాయెనన్న విషయం సహోదరులకు తెలియదు (అపొ. 9:26).

బర్నబాకు మాత్రమే ఇటీవల జరిగిన పరిణామములను గూర్చి తెలియజేయబడినట్లు కనిపిస్తుంది. అతడు అవసరతను తెలిసికొని సంకోచించకుండా ఆ అవసరత కొరకై ముందుకు కొనసాగెను (అపొ. 9:27). ఇది బర్నబాకు క్రొత్త విషయమేమి కాదు (అపొ. 4:32-37; 11:19-26 చూడండి) మరియు ఈ చర్యలు యెరూషలేము సంఘము యొక్క పరిపూర్ణ నమ్మకముకు నడిపించింది. ఈ ప్రత్యేకమైన సంక్షోభములో, ఇతరులు వెనుకకు తగ్గినా, బర్నబా మాత్రం పౌలును తోడుకొని అతనిని "అపొస్తలులకు అప్పగించెను." అందరూ తమ మూర్ఖత్వంలో నిండిపోయి ఉండగా బర్నబాకు ఈ విషయాలు ఎలా తెలుసు? సౌలు నగరములో ఉన్నాడని కొంతమంది అతనిని హెచ్చరించినప్పుడు, అతడు ధైర్యముగా ముందుకు సాగి తన యొక్క ఉద్దేశములను గూర్చి మరియు కారణములను గూర్చి సౌలును అడిగెనా? బర్నబా తాను నివసించుచున్న ప్రపంచముతో సన్నిహితంగా ఉండి దమస్కు సంఘటనను గూర్చి ముందుగానే తెలిసికొనియుండిన వ్యక్తిగా ఉండెనా? బహుశా మనకు ఎప్పటికీ తెలియదు, కానీ ఒక విషయం మాత్రం ఖచ్చితం: యెరూషలేములో ఉన్న సంఘమునకు బర్నబా యెడల గొప్ప నమ్మకము ఉంది; ఆయనకు నమ్మవచ్చని వారికి తెలియును. ఫలితమేమనగా, పౌలు "యెరూషలేములో వారితో వచ్చుచు, పోవుచు, ప్రభువు నామమునుబట్టి ధైర్యముగా బోధించెను" (అపొ. 9:28).

ఇక్కడ, యూదుల రాజధాని నగరంలో, ఇది సరిపోదు. "వారు అతనిని చంప ప్రయత్నము చేస్తుండగా, పౌలు "గ్రీకు యూదులతో మాటలాడుచు తర్కించుచుండెను"[50] (అపొ. 9:29). గమలియేలు యొద్ద విద్యార్థునిగా, మరియు రోమా పౌరునిగా, యూదా మతములో మరియు సంస్కృతిలో విద్యను అభ్యసించుట మాత్రమే కాదుగానీ గ్రీకు సాహిత్యములో మరియు కవిత్వాలలో కూడా ప్రావీణ్యత చెందెను. అపొస్తలుల కార్యములు 17:28లో తమ కవులను మరియు తీతుకు 1:12లో ఒక ప్రవక్తను గూర్చి మాట్లాడుతూ మరియు వారి మాటలను చెప్పుట ద్వారా గ్రీకు సాహిత్యముతో అతనికున్న అనుబంధమును ఆయన తెలియజేసెను.

పౌలు అవిశ్వాసులైన యూదుల ద్వారా ద్వేషించబడుటకు ఇదే ప్రత్యేకమైన కారణము. అతనికి ప్రత్యేకమైన పిలుపునిచ్చిన ప్రత్యేక పరిచర్య కొరకు ఆయన విద్య

పరముగా మరియు ముందుచూపుగలవాడిగా సన్నద్ధం చేయబడెను, కానీ ఆయన కూడా వారిలో ఒకనిగా ఉండెను. వారి తండ్రుల విశ్వాసమును పాడుచేయుచున్న నజరేయులలో మతభ్రష్టుల తెగగా భావించిన వారని నాశనము చేయుటకు ఆయన రోషము కలిగిన అంకితభావము కలిగి ఉన్నాడు. అయితే, ఇప్పుడు వారు పౌలును కూడా ధర్మశాస్త్రమును నాశనము చేయు, వారి గొర్రెలను దొంగతనము చేయు, నజరేతుకు చెందిన తప్పుడు క్రీస్తును అనుసరించుమని చెప్పు నజరేనీయులలో ఒకడిగా భావించెను.[51] వెలుపల నుండి వచ్చి ప్రతిపక్షం చెడ్డది, కానీ లోపల నుండి వెలువడే ప్రతిపక్షంతో పోలిస్తే ఏదియు కూడా చెడ్డగా మరియు ప్రమాదంగా అనిపించదు.

పౌలు యెడల యూదులకు ఉన్నటువంటి తీవ్రమైన ద్వేషమును గూర్చి మరియు ఆయన ఉన్నటువంటి ప్రమాదమును గూర్చి యెరూషలేము సహోదరులు విన్నప్పుడు, “అతనిని కైసరయకు తోడుకొనివచ్చి తార్సునకు పంపిరి” (అపొ. 9:30). లూకా అపొస్తలుల కార్యములో అతని కథనమును కొనసాగించిన విధము, వారి ఉగ్రత ప్రధమముగా పౌలుపై ఉన్నట్లుగా కనిపిస్తుంది గానీ యెరూషలేము క్రైస్తవులందరిపైన కాదు. తదుపరి, అతడు ఈ సమయములో యూదయలోగాని లేక పాలస్తీనాలో గాని సంఘమునకు వ్యతిరేకముగా తలెత్తుతున్న హింసను నివేదించలేదు. పౌలును తీసుకువెళ్లినప్పుడు, “యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధినొందుచు సమాధానము కలిగియుండెను; మరియు ప్రభువునందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు[52] విస్తరించుచుండెను” (అపొ. 9:31).

**వచనము 21.** వచనము 20 యొక్క వివరణ తరువాత, పౌలు తన సొంత కథను తిరిగి చెప్పాడు: **పిమ్మట సిరియ, కిలికియ ప్రాంతములలోనికి వచ్చితిమి.** ఈ ప్రాంతముల క్రమమును జాబితాలో త్రిప్పి క్రమముగా వ్రాసినట్లు కనిపిస్తుంది, ఎందుకనగా లూకా అపొస్తలుల కార్యములు 9:30లో సహోదరులు పౌలును కైసరయకు తీసుకువెళ్లి అక్కడనుండి కిలికియలోని తార్సుకు పంపెను. తరువాత, అపొస్తలుల కార్యములు 11:25, 26లో పౌలును కనుగొని కిలికియాలోని అంతియొకయలో పనిచేయుటకు కొరకు తార్సుకు వెళ్లెను. ఆ సమయములో సిరియా మరియు తూర్పు కిలికియ ఒక ప్రాంతముగా ఉన్నాయి అను సత్యము ద్వారా ఈ క్రమము వివరించబడుతుంది (అపొ. 15:23, 41).[53] రెండు ప్రాంతములలో సిరియా పెద్దది గనుక అది జాబితాలో మొదట చేర్చబడింది.

లూకా వ్రాసిన అపొస్తలుల కార్యములు 9:28-30లో చెప్పబడినది మరియు పౌలు వ్రాసిన గలతీయులకు పత్రిక 1:21లో మధ్య వ్యత్యాసం ఉంది. పరిస్థితులను బట్టి సహోదరుల ద్వారా పంపబడెనా లేక ఆయనను చుట్టుముట్టిన వ్యక్తిగత ప్రమాదం ద్వారా పంపబడెనా అన్న విషయమును గూర్చి పౌలు ఏమియు చెప్పలేదు. ఆయన మార్గమందు కైసరయకు వచ్చినప్పుడు, కొంతమంది ప్రవక్తలతో సహా అతని సహోదరులు ఆయన భద్రతను గూర్చి ఆందోళన చెందిరన్న సంఘటనకు ఇది గుర్తుగా ఉన్నది. అక్కడకు వెళ్లవద్దని వారు ఆయనకు హెచ్చరించినప్పుడు, ఆయన సమాధానం కేవలం ఇదే: “పౌలు ఇదెందుకు? మీరు ఏడ్చి నా గుండె బద్దలు చేసెదరేల?

నేనైతే ప్రభువైన యేసు నామము నిమిత్తము యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమే గాక చనిపోవుటకును సిద్ధముగా ఉన్నానని చెప్పెను" (అపొ. 21:8-13).

తార్సుకు పారిపోవుటకు కారణమైన యెరూషలేము హింసను పౌలు ఒత్తి చెప్పలేదు. ఇది ఆయన సందేశమునకు ముఖ్యమైనది కాదు. ఆయన యెరూషలేములో గడిపిన సమయము క్రీస్తుని గూర్చి మరియు ఆయనయందు ఉన్న రక్షణను గూర్చి ప్రకటించుటకు మరొక అవకాశము మాత్రమే. పౌలు పేతురును కలవడానికి వచ్చెను, మరియు ఈ ఉద్దేశం నెరవేరెను. ఇక్క ఒత్తి చెప్పబడిన విషయమేమంటే ఆయన అపొస్తలత్వము యొక్క అధికారమును మరియు యథార్థతను ధృవీకరించుటకు ఆయన ఏ వ్యక్తిపైన ఆధారపడలేదు, అపొస్తలుల పైన కూడా ఆధారపడలేదు.

**వచనము 22.** ఈ అంశమును కొనసాగిస్తూ, పౌలు ఇలా చెప్పెను, **క్రీస్తునందున్న యూదయ సంఘములవారికి నా ముఖపరిచయము లేకుండెను.** ఖచ్చితంగా, యూదయ సంఘముల నుండి తన అపొస్తలత్వము యొక్క అధికారము పొందలేదు గానీ, కీర్తి ద్వారా మాత్రమే ఈ క్రైస్తవులకు ఆయనను గూర్చి తెలుసుకొనెను. గ్రీకు వాక్యభాగము అక్షరార్థంగా యేమని చెప్తుందంటే ఆయన "ముఖపరిచయము లేకుండెను"; NIVలో "వ్యక్తిగతంగా ఆయన వారికి తెలియదని" చెప్తుంది పౌలు ఒకవేళ మార్గములో వెళ్లిననూ యూదా సహోదరులు ఆయనను గుర్తుపట్టేవారు కారేమో.

"యూదా సంఘములు" అను పదసమూహములో "యూదా'" అనగానేమి? యెరూషలేము చుట్టూనున్న ప్రాంతమును మాత్రమే సూచిస్తుందా, లేక విస్తృతమైన అర్థం ఏమైనా ఉన్నదా? గలతీయులకు పత్రిక వ్రాసినప్పుడు, "రోమా రాష్ట్రభాగములో గలలియ, యూదయ (ఒక విధంగా) మరియు సమరయ (క్రీ.శ. 44లో హేరోదు అగ్రిప్ప చనిపోయినప్పటినుండి) ఉండెను; ఇక్కడ 'యూదయ' అనగా పాలస్తీనా అంతటినీ సూచిస్తుంది."[54]

అర్థము సరియైనదైతే, "యూదా సంఘములు" అని చెప్పబడిన పదసమూహము అపొస్తలుల కార్యములు 9:31లో చెప్పబడిన "యూదయ గలిలయ సమరయ దేశములందంతట సంఘము" అన్న పదసమూహమునకు సరూపాముగా ఉన్నది. స్తెఫనును రాళ్లతో కొట్టి చంపిన పిమ్మట యెరూషలేములో ఎగసిన హింస ఫలితముగా ఈ సంఘములు నిర్మించబడెను. సౌలు క్రైస్తవులను బంధించుటకు చూస్తున్నటువంటి సమయంలో, చాలామంది యూదయకు మరియు సమరయకు పారిపోయిరి. ప్రతిచోటను ఈ సహోదరులు "చెదరిపోయిరి," వారు "సువార్తను ప్రకటించుచు సంచారము చేసిరి" (అపొ. 8:1-4). వారి సందేశమందు విశ్వసించినవారు బాప్తిస్మము పొంది క్రీస్తు ద్వారా సంఘములో చేర్చబడితిరి. వారు "క్రీస్తులో" ఉన్న ప్రజలు (3:26-28; 1 కొరింథీ. 1:2; ఎఫెసీ. 1:1; ఫిలిప్పీ 1:1; కొలస్సీ. 1:2; 1 థెస్స. 1:1; 2 థెస్స. 1:1).

**వచనములు 23, 24.** ముందున్నటువంటి వాక్యమునకు పౌలు ఈ క్రింది ఇవ్వబడిన మినహాయింపును ఇచ్చాడు: **మునుపు మనలను హింస పెట్టినవాడు తాను పూర్వమందు పాడుచేయుచువచ్చిన మతమును ప్రకటించుచున్నాడను సంగతిమాత్రమే విన్నారు.** ఈ వాక్యములు, పౌలు వినినటువంటి సమాచార సంగ్రహము,

యూదాలో నున్న సంఘములలో ఆయనను గూర్చి చెప్పబడుతున్నాయి.[55] యెరూషలేములో పదిహేను రోజుల కాల వ్యవధిలో కొద్దిమందిని కలసిన తరువాతనే ఈ సమాచారము సృష్టించబడి ఉండవచ్చును (1:18, 19; అపొ. 9:26-30). వారు కూడా బహుశా ఉత్తరాన దమస్కు నుండి వచ్చియుండవచ్చును (అపొ. 9:19-22).

యూదాలో నున్న క్రైస్తవులకు పౌలును గూర్చి వ్యక్తిగతంగా తెలియనప్పటికీ, దేవుని ప్రజలకు వ్యతిరేకముగా చేసిన దుష్ట పాపములను విడచిపెట్టి క్రైస్తవునిగా మారెనన్న సువార్తను విన్నారు. “హింసించు” (διώκω, *diōkō*) అన్న క్రియాపదము మరియు “నాశనము” (πορθέω, *portheō*) అన్న క్రియాపదము 1:13వ వచనము నుండి పునరావృతం చేయబడెను, అక్కడ పౌలు “దేవుని సంఘమును అమితముగా *హింసించి నాశనము* చేసెను” అని చెప్పెను (ఉద్ఘాటన జోడించబడినది). అయితే, వచనము 13లో ఆయన వైరుధ్య విషయము “సంఘము” వచనము 23లో నున్న “విశ్వాసముతో” గుర్తించబడెను. నిజానికి, ఈ రెండు అంశములు ఒకదానితో ఒకటి పొంతన ఉన్నవే; “సంఘము” “విశ్వాసము”పై (సువార్త సందేశం) కట్టబడుతుంది. సనాతన యూదా మతానికి ముప్పు కలిగిస్తున్నట్లుగా భావించిన క్రైస్తవ్యమును పౌలు బహిష్కరించాలని అనుకొన్నాడు. హాస్యాస్పదంగా, నాశనము చేయాలనుకొనిన అదే సువార్తను ఇప్పుడు ఆయన ప్రకటించుచుండెను.

హింసకుడు ప్రసంగికుడిగా మారెను అన్న సంఘటనను వినన ప్రతిఫలముగా, యూదయలోనున్న సంఘములన్నియు **దేవునిని మహిమపరచిరి**. పౌలు ఈ వాక్యమును యూదులను (Judaizers) సరిచేయుటకు వారికి వ్యతిరేకముగా ఉపయోగించెను. యూదాలో నున్న యూదా క్రైస్తవులు ఈ మార్పును మరియు పరిచర్యను చూచి ఆనందించిరి, గలతి పట్టణములో నున్న సంఘాలలో చొరబడిన యూదులు మాత్రం ఆయన అపొస్తలత్వమును మరియు ఆయన సందేశమును అవమానపరచారు. యూదా క్రైస్తవులు సరైన పద్ధతిలో స్పందించిరి, పౌలు జీవితంలో దేవుని కృపా ప్రభావమును బట్టి వారు కృతజ్ఞులైరి.

పౌలు యూదయను విడచి తార్సులో పనిచేయుటకు వెళ్లిన తరువాత లూకా ఇచ్చిన సానుకూల నివేదికకు అనుగుణంగా ఈ అధ్యాయము యొక్క చివరి వచనము ఉంది: “కావున యూదయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధినొందును సమాధానము కలిగియుండెను: మరియు ప్రభువునందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను (అపొ. 9:31).

## అన్వయము

### ఉపోద్ఘాతముల యొక్క విలువ (1:1-5)

దేవుని వాక్యమును (నేర్చుకొను) విద్యార్థులు క్రొత్త నిబంధన గ్రంథంలోని అపొస్తలుల మరియు ప్రవక్తల రచనలను (వ్రాసిన వాటి) యొక్క ఉపోద్ఘాతములను

తక్కువ అంచనా వేయకూడదు. ప్రారంభ ప్రకటనలలో, ప్రేరేపించబడిన రచయిత తాను పుస్తకములో చెప్పదలచిన అంశమును లేదా అంశములను చెప్పాడు. తరచుగా, ఇవి తెలిసినవే అయినను క్రైస్తవ విశ్వాసము యొక్క ప్రాముఖ్యమైన సత్యములు. గలతీయులకు వ్రాసిన పత్రిక యొక్క ఉపద్ఘాతములో (1:1-5), పౌలు తన అపొస్తలత్వము యొక్క అధికారమును, దేవుని కృపను, సమాధానమును, యేసు క్రీస్తు యొక్క బలియు మరియు పునరుత్థానమును గూర్చి చెప్పెను.

## పునరుత్థానమందు నిరీక్షణ (1:1)

ఈ లోకములో, మన చుట్టూ బాధ మరియు మరణము ఉన్నాయి. ఈ జీవితమును లోక పరంగా వీక్షిస్తే, నిజానికి కన్నీరు మయంగా ఉంటుంది. అయితే, చివరికి పునరుత్థానం పొందుతామన్న గొప్ప నిరీక్షణ మనకు ఉంది. ఈ లోకము మన నివాస స్థలము కాదని విశ్వాసము మరియు అనుభవము ద్వారా తెలుసుకొంటె మరణపు ముఖములో కూడా నిరీక్షణను పొందగలము. ఫిలిప్పీయులకు 3:20, 21లో, పౌలు ఈ ప్రోత్సాహమును ఇచ్చెను:

> మన పౌరస్థితి పరలోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తినిబట్టి ఆయన మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును.

## క్రీస్తు తన్నుతాను అప్పగించుకొనెను (1:4)

దైవ మనస్సును యోచించినప్పుడు, మనము మన యొక్క పరిమితులను గ్రహించాలి (యెష. 55:8, 9); నిష్ఫలమైన ఊహాజనితమైన ఆలోచనలను మనము అనుమతించకూడదు. ఇప్పటికీ, వాక్యమును ధ్యానించినయెడల మరియు ఆయన చిత్తమును వినయముగా మరియు నిజాయితీగా అర్థము చేసుకొనాలని ఆశపడిన వారికి దేవుడు బహుమానం ఇస్తాడని లేఖనముల ద్వారా మనకు ప్రోత్సాహం లభిస్తుంది (యెహో. 1:8; కీర్త. 1:1-3; 119:15, 46-48). ద్వారా మనము ప్రోత్సాహపరచబడుతున్నాము.

ప్రభువు గేత్సేమనేలో ప్రార్థన చేయగా ఆయన ముఖము నుండి పడిన చెమట బొట్లను చూసేందుకు మనము ప్రయత్నించాలి (లూకా 22:44).[56] ఆయన ఆత్మ మరియు తండ్రి ఆత్మతో ఏకమైనప్పటికీ "ఆయన . . . తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను" (1 పేతు. 2:24) అను సత్యమును కూడా మనము యోచించాలి. అలా చేయుట ద్వారా, బహుశా మనము "బలి" అను పదమునకు, దేవుని మర్మమును అర్థం చేసుకొనుటలో కొన్ని విషయాలను పరిశీలించగలము. యేసు, తన స్వభావము ద్వారా, పరిపూర్ణ పరిశుద్ధత కలిగినవాడై పాపమును ద్వేషించాడు (హెబ్రీ. 1:9). అదే సమయంలో, దేవునితో తన పరిపూర్ణ ఆత్మీయ సామరస్యలో, దేవుని చిత్తమును నెరవేర్చుటకు ఇష్టపడి అలా చేయుట ద్వారా

పోషించబడెను (యోహా. 4:34).

దేవుడు ఆయనను అడిగిన ప్రతిదీ, ఆయన ఇష్టపూర్వకంగా చేసెను మరియు నిజానికి చేయడానికి కోరిక కలిగి ఉన్నాడు; కానీ పాపిని అవుతాననే ఆలోచనలో ఆయన పరిశుద్ధత అంత తిరిగి చుట్టబడి ఉండవచ్చు. జీవితమునకు పరిశుద్ధ రాకుమారుడైన తాను (ఈ భూలోకములో) నరరుపిగా రాకమునుపే, ఉనికిలో ఉన్న అత్యంత అపవిత్రమైన మరణమునకు అధిపతియైన సాతాను రాజ్యములోనికి అప్పగించబడతాడని ఆయనకు తెలిసేయుండవచ్చు. ఇక్కడ అది ఖచ్చితంగా జరుగుతుంది, ప్రార్థనలో బాధపడుతూ, మన ప్రభువు విధేయతను గూర్చి పరిపూర్ణంగా నేర్చుకున్నాడు, తండ్రి చిత్తమును జరిగిస్తే ఆయన వ్యక్తిత్వమునకు సంపూర్ణ విరుద్ధంగా ఉన్నవాడి చేతిలోకి సమర్పించుకున్నాడు. అలాటి విధేయతను, పాపమును అలా ద్వేషించుటను, అలాటి ప్రేమగల అర్పణను- అనగా అలాటి గొప్ప పరిశుద్ధతలో భాగస్తులుగా ఉండడం మనము నేర్చుకోవాలి!

"అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకున్నారు" (రోమా. 3:23). ఈ అనూహ్యమైనదానిని గ్రహిస్తూ, యేసు తన యొక్క విమోచన మరణం ద్వారా మనకర్పించిన రక్షణను అంగీకరిస్తూ పడిపోయిన మానవుడు ఈ మొదటి మెట్టును తీసుకోవాలి. హెబ్రీ రచయిత వ్రాసాడు, "ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవనివలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులును మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమలద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును" (హెబ్రీ. 2:10). గెత్సేమనేలో యేసు అనుభవించిన బాధ, దేవుని చిత్తములో, ఆయన భూమిపై పంపబడడానికి గల కారణమును నెరవేర్చుటకు ఏకైక మార్గమ (1 తిమో. 1:15). విమోచకుడైన, ఆయన, మన పాపముల నిమిత్తము క్రయధనమును చెల్లించెను (1 పేతు. 1:17-21). ఆయన మన పాపములను మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల (యోహా. 1:29). "మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను (2 కొరింథీ. 5:21). దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను" (2 కొరింథీ 5:19). మనము "కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నాము" రోమా. 3:24).[57]

## "ప్రస్తుతపు దుష్టకాలము" (1:4)

1:4లో చెప్పబడిన "ప్రస్తుతపు దుష్టకాలము" అనేది కేవలము "గతించిన కాలమును" గూర్చి మాత్రమే సూచించడం కాదుగానీ, లేఖనము సూచిస్తున్న ప్రకారముగా, "రాబోవుచున్న కాలము" లేదా "రానున్న ప్రపంచము." మా ప్రియమైన సంఘము యొక్క పాటలలో, "గత కాలములో మాకు సహాయముగా ఉండి, రానున్న సంవత్సరములలో మాకు నిరీక్షణగా ఉన్న మా దేవా" అని మేము పాడుతాము.[58]

మేము ఈ గీతమును మా వ్యక్తిగత అనుభవాలకు సంబంధించి ఆలపిస్తాము, క్రీస్తులో ఆయన మాతో నిర్మించుకున్న నిబంధనను మరియు రానున్న కాలమును గూర్చి మా నిరీక్షణను, దానితో వచ్చు మహిమను జ్ఞాపకం చేసుకొంటూ ఈ గీతమును మేము పాడుతాము. అయితే, మన కాలమునకు ముందు మరియు దాని తరువాత కూడా ఆయన ప్రజలతో ఆయనకున్న దేవుని నిబంధన బంధమును కూడా మేము యోచిస్తాము.

నిస్సందేహంగా, మనము దుష్టకాలములో నివసిస్తున్నాము. రోజువారీ వార్తలు, వినోద పరిశ్రమను పట్టుకొన్న నైతిక అవినీతి, టెలివిజన్లో వస్తున్న రోత, హింసాత్మకమైన కార్యక్రమాలు మరియు ఇంటర్నెట్ అనేవి పిల్లలను, పెద్దలను అవినీతిలోకి నడిపిస్తున్నాయి.

నిరంతరం మన హృదయాలను చుటట్టుముట్టే దుష్ట ఉద్దేశ్యాలు మరియు వాటిని ఎదుర్కొనే విషయంలో ఎంతవరకు విఫలమయ్యామేమోనన్న విషయాలను పరిగణలోకి తీసుకొంటు మనము కూడా మన సొంత జీవితాలను పరిశీలిచుకోవాలి. నిజానికి భూమిపై సాతానుడు సజీవంగా మరియు మంచిగా ఉన్నాడు. నిజానికి, "ఈ యుగ సంబంధమైన దేవత"[59] ను మనము ఎలా ఎదుర్కొంటున్నామో మనము గ్రహిస్తేనే దైవకృప వాగ్దానములో: "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును" (1 యోహా. 1:9) మనము ఆనందించగలము. ఆయన పిల్లలముగా దేవుని కృప మనకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలుసుకోవడమనేది మనకు ఎంత భరోసా ఇస్తుంది!

పరలోకము గూర్చిన మన నిరీక్షణతో, ఈ కృప, మనలను పైకెత్తి " ప్రస్తుతపు దుష్టకాలములో" కూడా విజయవంతమైన జీవితం గడుపుటకు శక్తినిస్తుంది. ఈ విజయవంతమైన జీవితం మన మంచితనం వలన కలిగినది కాదు (ఎఫెసీ. 2:8, 9; తీతు. 3:4-7), కానీ క్రీస్తు ద్వారా -దేవుని వలన కలిగినది. "మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు" జీవించుటకు మనము పిలువబడితిమి (1 కొరింథీ 1:7; ఫిలిప్పీ. 1:6; 1 థెస్స. 5:23 చూడండి). పేతురు వ్రాసినట్లుగా, "ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహావేండ్రముతో కరిగిపోవునట్టియు, దేవుని దినపు రాకడ కొరకు కనిపెట్టుచు, దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను!" అయినను "మనమాయన వాగ్దానమునుబట్టి క్రొత్త ఆకాశములకొరకును క్రొత్త భూమికొరకును కనిపెట్టుచున్నాము; వాటియందు నీతి నివసించును" (2 పేతు. 3:12, 13).

భవిష్యత్తు ప్రపంచమును గూర్చిన ధోరణి మన క్రైస్తవ జీవితమునకు ప్రాముఖ్యం. అనేక ప్రలోభములతో కూడిన ప్రస్తుత ప్రపంచము ధ్వంసం చేయబడుతున్న విషయమును మనము నమ్మితే, దానికి పెట్టుబడి పెట్టడం విలువలేనట్లుగా మనము భావిస్తాము. విరుద్ధంగా, "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము మనకు పరలోకము ఉంచబడి ఉంది" (1 పేతు. 1:4) అనుమాటలు

అధికమైన పెట్టుబడిగా ఉంది. పరలోకములో నివాసము ఏర్పాటు చేసుకొనుట మన గమ్యంగా ఎన్నుకుందాం.

### "దేవునికి యుగయుగములు మహిమ కలుగునుగాక" (1:5)

తండ్రియైన దేవునికి సంబంధించి 1:5లో పౌలు "యుగయుగములకు మహిమ కలుగునుగాక. ఆమెన్" అని వ్రాసాడు. ఒక సామాన్య మనుష్యుడు క్రీస్తు రాజ్యంలో మరియు దేవుని రాజ్యంలో తన కొరకు మరియు తన పరిచర్య కొరకు మహిమను పేర్కొనడానికి ఎంత ధైర్యం? ఎవరు అర్హులు కారు, "అందరును పాపము చేసిరి" (రోమా 3:23). కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతునిగా తీర్చబడుచున్నారు (రోమా 3:24-26).

మహిమంతటికీ దేవుడు మరియు క్రీస్తే అర్హులని ప్రకటన గ్రంథము చెప్తుంది. అధ్యాయము 4లో, తండ్రియైన దేవుడు పరలోకములో ఆసీనుడైనవాడిగా వర్ణించబడింది. సింహాసనము చుట్టూనున్న వారు ఆయనను స్తుతిస్తూ, ప్రభువా, మా దేవా నీవు సమస్తమును సృష్టించితివి, నీ చిత్తమునుబట్టి అవియుండెను; దానిని బట్టియే సృష్టింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చచెప్పెను" (ప్రకటన 4:11).

ప్రకటన గ్రంథములో 5లో, మహిమకు అర్హుడని యేసు కూడా ప్రశంసలందుకొనెను. ఏడు ముద్రలను పగులగొట్టి దేవుని మర్మములు కలిగిన పుస్తకమును తెరవడానికి ఎవరు యోగ్యులు అను ప్రశ్న పరలోక దూతల మధ్య ఉండెను. కేవలము ఒకరు మాత్రమే కనుగొనబడెను, "వధింపబడినట్లుండిన గొర్రెపిల్ల" (ప్రకటన. 5:6). ఆ సమయంలో, పరలోక గాయక బృందం ఒక క్రొత్త పాటను ఇలా ఆలపించాయి,

> నీవు ఆ గ్రంథమును తీసుకొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలలోను, ప్రతి జనములోను, దేవునికొరకు మనుష్యులను కొన్నావు (ప్రకటన 5:9).

"గొర్రెపిల్ల" యేసు, క్రీస్తు, దూతల సమూహము మరియు ఇతర పరలోక జీవులు తమ స్వరములను ఎత్తి ఇలా పాడిరి:

> వధింపబడిన గొర్రెపిల్ల, శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును బలమును ఘనతయు మహిమయు స్తోత్రమును పొంద నర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి (ప్రకటన. 5:12).

ఈ సమయంలో, తండ్రి మరియు కుమారుడు మహిమపరచబడిరి:

> అంతట పరలోకమందును, భూలోకమందును భూమి క్రిందను సముద్రములోను ఉన్న ప్రతి సృష్టము, అనగా వాటిలోనున్న సర్వమును - సింహాసనాసీనుడై యున్నవానికిని గొర్రెపిల్లకును స్తోత్రమును ఘనతయు మహిమయు ప్రభావమును

యుగయుగములు కలుగునుగాకని చెప్పుట వింటిని. ఆ నాలుగు జీవులు - ఆమెన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి (ప్రకటన 5:13, 14).

ఖచ్చితంగా, యోహాను చూచిన దర్శనమును మనము చూస్తే, ప్రత్యేకముగా యేసుక్రీస్తుకు యుగయుగములు చెందవలసిన మహిమను మనము పొంది మనలను మనము గొప్పచేసుకోవాలను ధోరణిని అంతమొందిస్తుంది. ఆయన మహిమలో పాలిభాగస్తులముగా ఉండాలని ఆయన తన జీవితమును మనకొరకు ఇచ్చెను. పౌలు కొరింథు సహోదరులకు వ్రాస్తూ, యిర్మీయా ప్రవక్త మాటలు చెప్తూ ఇలా అన్నాడు, "అతిశయించువాడు పప్రభువునందే అతిశయింపవలెను" (1 కొరింథీ 1:31; యిర్మీ. 9:24 చూడండి). దేవుని పిల్లలందరూ కూడా గలతీ 1:5లోగల పౌలు యొక్క క్లుప్త ప్రార్థనతో విధేయతగా అంగీకరించి "ఆమెన్ చెప్పుదము." వాస్తవంగా, అవును గాక!

## "ఆశ్చర్యము" (1:6)

"I stand amazed in the presence of Jesus the Nazarene" అను పాటను మనము కొన్నిసార్లు పాడుతాము.[60] ఈ దేవుని-మనిషిని ఎరిగిన వారెవరైనా ఖచ్చితంగా ఆశ్చర్యపోతారు. లోకమునకు మునుపే యేసు దేవుని మహిమను పంచుకొన్నారు, మరియు ఆయన ద్వారానే లోకము సృష్టించబడింది. పరిశుద్ధాత్మ వలననే యూదా కన్యక ద్వారా ఆయన శరీరధారుడాయెను. వినయపూర్వకమైన పరిస్థితులలో మధ్యదరా సముద్రపు తూర్పు తీరమున ఒక చిన్న ప్రాంతంలో ఇది జరిగింది. యేసు తన ఇహలోక తండ్రి యొక్క వడ్రంగి దుకాణంలో ఒక కార్మికుడిగా పెరిగాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మతాచారములన్నిటి కంటే తులనాత్మక మతవాదుల చేత ఉన్నతమైనవిగా యెంచబడిన నైతికత మరియు జ్ఞానాన్ని బోధించే ప్రచారంలో ఆయన నిమగ్నమయ్యాడు. ఆయన తను బోధించిన ప్రకారముగానే జీవించిన కేవలము ఒకేఒక్క బోధకునిగా తన బోధనకు ప్రాధాన్యత నిచ్చాడు; ఆయన గూర్చి బహుగా తెలిసిన వారికి ఇది ఒక చెరగని ముద్రగా మారింది. ఆయన మరణించి తిరిగి లేచాడని వారు సాక్ష్యమిచ్చారు. ఈ సాక్ష్యము తరచు మనుష్యుల హృదయాలను మరియు మనస్సులను తాకుతూనే ఉంది. దాని శక్తి ప్రపంచపు నలుమూలలా ఉన్న ప్రజలను దాని యొక్క విశ్వాస పరిమాణం లోకి తీసుకొని వారి జీవితాలను మార్చుతుంది.

ఈ నజరేయుడైన యేసు పౌలుకు తెలుసు. అతడు ఆయనను చూచెను మరియు ఆయన స్వరమును వినెను (అపో. 9:4-6; 22:7, 8, 1 కొరింథీ. 9:1), దమస్కు మార్గములో మహిమగలిగిన దర్శనములో మాత్రమే కాదు గానీ తరువాత సందర్భాలలో కూడా (అపో. 18:9, 10). ఆయన నడచిన మార్గము కంటెను మరియు రోమా రోడ్లలో ప్రయాణిస్తుండగా ప్రయాణములను ఆటంకపరచు చెరసాల గోడల కంటెను ఆయనకు, యేసు నిజముగా అనిపించెను. ఈ గోడలు ఆయన ప్రకటించిన సువార్తకు అడ్డుకోలేకపోయెను (2 తిమో. 2:9).

యేసు క్రీస్తును గూర్చి పౌలు ఆశ్చర్యపడుతుండగా, గలతీలో ఉన్న క్రైస్తవులను బట్టి

కూడా "ఆశ్చర్యపడెను" (గలతీ 1:6). అయితే, ఈ ఆశ్చర్యము ప్రతికూల కారణమునకు సంబంధించినది. (1) అద్భుతమైన దేవుని కృపను వారు తృణీకరించితిరి. (2) వారు తక్షణమే విడిచిపెట్టితిరి. (3) ధర్మశాస్త్రమును పాటించవలనన్న సువార్తను వలన వారు విడిచిపెట్టారు. ఈ ప్రపంచం అందించే దేనికైనా క్రీస్తు యొక్క అమూల్యమైన నిధిని విక్రయించకూడదని అపొస్తలులు క్రైస్తవులను హెచ్చరించారు.

## గలతీయులకు పత్రిక అన్వయించుటలో జాగ్రత్తలు (1:6)

గలతీయులకు వ్రాసిన పత్రిక పౌలు యొక్క "క్రైస్తవ స్వాతంత్ర్యం రాజశాసకం" అని మనం చెప్పినప్పటికీ,[61] విధేయత చూపాలని చెప్పబడిన దేవుని ఆజ్ఞను మరీ సులభంగా తీసుకొనుటకు ప్రయత్నించకూడదు. అదనంగా, దీని బోధనను, ప్రేమలేని మరియు చట్టపరమైన సహోదరులపై నేరం మోపుటకు ఉపయోగించకూడదు. exegesisను (లేఖనము నుండి నిజమైన అర్థం కొరకు చేయు ప్రక్రియ) eisegesisగా (మన సొంత ఆలోచనను లేఖనముపై రుద్దుట) మారనివ్వకండి.

## దేవునిని సంతోషపెట్టుచున్నావా లేదా మనుషులను సంతోషపెట్టుచున్నావా? (1:10)

1:10లో పౌలు చెప్పారు, "నేను మనుష్యులను సంతోషపెట్టు వాడనైతే క్రీస్తు దాసుడను కాకయేపోవుదును." ఈ మాటలు రెండు వేల సంవత్సరముల క్రితం వ్రాయబడినప్పటికీ, నేడు సువార్తను ప్రకటించు ప్రతి వ్యక్తి యొక్క ధ్యానమును కోరుతుంది; ఎందుకనగా అవి అప్పుడు ఎంత సత్యముగా ఉన్నాయో ఇప్పుడు కూడా అంతే సత్యముగా ఉన్నాయి. తన ప్రేక్షకులు వినాలనుకొన్నది ప్రకటించు ప్రతి సువార్త బోధకుడు లేదా ప్రసంగికుడు దేవుని చిత్తముకొరకు చూచువాడు కాడు గానీ తన సొంత చిత్తమును చూచుకొనువాడు - అతడు ఖచ్చితంగా లెక్కప్పగించవలసి ఉన్నది. మొదట, దైవ పని వైఖరిలో సొంత పనిని జరిగించు దుష్ట ఆలోచనకు అతడు సమాధానం చెప్పాలి. రెండవదిగా, అతడు సందేశమును మార్చి సున్నితంగా ప్రకటించి ప్రజలను పోగొట్టుకుంటే అతడు సమాధానం చెప్పవలసి ఉంటుంది (2 తిమో. 4:3, 4). మనము ఏ విధముగా దేవునికిని మరియు సిరికిని దాసులుగా ఉండలేమో (మత్తయి 6:24), అలాగే ప్రభువైన యేసు క్రీస్తు పనిని మరియ మన సొంత పనిని చేయలేము. మనము క్రీస్తు "దాసులమైతే" మనము ఆయనకు కట్టుబడి ఉంటాము మరియు ఆయన పట్ల మనకున్న భక్తితో రాజీపడే ఏ విషయాన్నైనా మానుకొంటాము.

## దేవుడు బయలుపరచెను (1:12)

"బయలుపరచుట" అనగా మానవునికి దేవుడు అందించు సందేశము (కొన్నిసార్లు దర్శనము). మానవుడైన మధ్యవర్తి తన నోరు విప్పి ఆ సందేశమును మాట్లాడినప్పుడు, అతడు "ప్రవక్తగా", దేవుని బూరగా పిలవబడతాడు, ఆయన

మాట్లాడునది "ప్రవచనము"గా చెప్పబడుతుంది.[62] ప్రవచనం ఎల్లప్పుడు కూడా భవిష్యత్తును గూర్చిన దర్శనములను మాత్రమే కలిగి ఉండదు. తెలియబడని గతము యొక్క ప్రేరేపించబడిన పదాలు కావచ్చు. ఉదాహరణకు, ఆదికాండములో చెప్పబడిన సృష్టి కథలను గూర్చి కొన్ని సత్యాలను దేవుడు మోషేకు బయలుపరచాడు. ప్రవచనం అనేది తెలియబడని వర్తమానముకు సంబంధించింది కావచ్చు. యేసు సమరయ స్త్రీతో మాట్లాడిన సందర్భంలో ఇది కనిపిస్తుంది. ఆమె యొక్క గతమును గూర్చి చెప్పుట మాత్రమే కాక వర్తమాన కాలములోని తన జీవితమునకు సంబంధించిన పాపమును గూర్చి కూడా చెప్పి ఆయన ఈ స్త్రీని ఆశ్చర్యమునకు గురిచేసెను. ఆమె యొక్క బాధాకరమైన స్పందన ఏమనగా, "అయ్యా, నీవు ప్రవక్తవని గ్రహించుచున్నాను" (యోహా. 4:16-19). "ప్రవచనము"నకు గ్రీకు పదము (προφητεύω, *prophēteuō*) అనేది "ముందుగా మాట్లాడు అని చెప్పడాన్ని సూచించుటయే కాదు గానీ "కొరకు మాట్లాడుట" అని కూడా సూచిస్తుంది. ఒక ప్రవక్త కేవలం దేవుని బూర లేదా దేవుని యొక్క బూరగా ఉన్నాడు.

## పారంపర్యాచారము (1:14)

"పారంపర్యాచారము" (παράδοσις, *paradosis*) అను పదము ఖచ్చితంగా చెడ్డ దానిని సూచించడం కాదు. దాని అర్థం ఏమనగా "అందించబడినది." పారంపర్యాచారము యొక్క మూలము దాని యొక్క విలువను తెలియజేస్తుంది.

"నిలుకడగా ఉండి మా నోటిమాటవలనైనను మా పత్రిక వలనైనను మీకు బోధింపబడిన విధులను (పారంపర్యములను) చేపట్టుడి" అని పౌలు థెస్సలొనీకయులను హెచ్చరిస్తున్నప్పుడు ఇదే పదమును ఆయన ఉపయోగించెను (2 థెస్స. 2:15; 3:6 చూడండి). విశ్వాసములో యౌవ్వన క్రైస్తవులను బలపరచుటకు అపొస్తలులు మరియు వారి సహచరులు దైవ పారంపర్యములను వారికి అందించెను. అదే విధముగా, పౌలు కొరింథీయులకు వ్రాసాడు, "మీరు అన్ని విషయములలో నన్ను జ్ఞాపకము చేసికొనుచు, నేను మీకు అప్పగించిన కట్టడలను (లేక, పారంపర్యములను) గైకొనుచున్నారని మిమ్మును మెచ్చుకొనుచున్నాను" (1 కొరింథీ. 11:2).

అయితే, మానవుల నుండి ఉద్భవించిన పారంపర్యములు దేవుని వాక్యమును అతిక్రమించునట్లు చేసి మరియు దేవుని వాక్యము ఆ స్థానములో ఉంచబడితే అవి పాపముగా మారవచ్చు (మత్త. 15:1-9). ఇవి ఆలోచనలపై ఆధారపడిన పాత సిద్ధాంతములు కావచ్చు లేదా ఇటీవల వేదాంతములపై ఆధారపడిన క్రొత్త పారంపర్యములు కావచ్చు.

అన్ని పారంపర్యములను పరీక్షించుట అత్యవసరం. మనుషుల యొక్క తప్పుడు బోధనలను తిరస్కరిస్తూ వాక్యములో చెప్పబడిన దైవ పారంపర్యముల యెడల నిలుకడగా ఉందుము. నిజానికి, అపొస్తలుల పారంపర్యములు మరియు దేవుని వాక్యము మనలను ఆశీర్వదిస్తుంది.

## దేవుని సార్వభౌమత్వము (1:15)

దేవుడు తల్లి గర్భమునందు (ఆయన) పడినది మొదలుకొని (ఆయనను) ప్రత్యేకపరచెను" అని పౌలు 1:15లో వ్రాసెను. ఆయనకు ఈ విషయంలో ఎటువంటి దారిలేదా? ఒక వ్యక్తి దేవుని మనస్సులో నిర్ణయింపబడినదానిని చేయకుండుటకు కోరుకొనవచ్చా? మానవుడికి ఉన్న స్వాతంత్ర్యమును దేవుడు దొంగిలించాడా? రోమా 9:19లో పౌలు చెప్పిన మాటలలో, "అట్లయితే ఆయన చిత్తమును ఎదిరించిన వాడెవడు? ఆయన ఇకను నేరము మోపనేల? అని నీవు నాతో చెప్పుదువు." అనేకమంది అట్టి జ్ఞానపూరిత సమస్యలతో దేవుడు ముందుగా ఎరుగుట, ముందుగా నిర్ణయము, ముందుగానే నీతిమంతులుగా తీర్చుట అనే మాటలతో కప్పిపుచ్చారు (3:8; అపొ. 2:31; రోమా. 8:29, 30; 9:18; ఎఫెసీ. 1:5, 11 చూడండి). పౌలు అలాటి విషయాలను గూర్చి పెనుగులాడుటకు సమయమును కేటాయించలేదు. ఆయన కేవలము రోమా 9:20లో ఇలా సమాధానం ఇచ్చాడు, "అవునుగాని, ఓ మనుష్యుడా, దేవునికి ఎదురుచెప్పుటకు నీ వెవడవు? నన్నెందు కీలాగు చేసితివని రూపింపబడినది రూపించినవానితో చెప్పునా?" సంగ్రహంగా, పౌలు ఇలా చెప్తున్నాడు "దేవునిని దేవునిగా ఉండనియ్యండి!" దేవుని మర్త్యమైన సృష్టియైన మనము, సార్వభౌమత్వము కలిగిన దేవుడు" అను పదమునకు అర్థముపై మనము దృష్టి పెట్టాలి.

దేవునికి భవిష్యత్తును గూర్చి తెలియకపోతే, విలువైన వాగ్దానములను దయచేసి "లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొనుట" అనేది ఉండదు (2 పేతు. 1:4). దేవునిని అర్థము చేసుకొనుటలో మనము ఎంత ఆత్మీయంగా ఎదిగినప్పటికీ, మనం సమాధానం చెప్పలేని ప్రశ్నలు ఉంటూనే ఉంటాయి. మనము ఆయనను గూర్చి తెలుసుకోవాలని తాపత్రయపడినను, ఆయన దేవుడనియు మరియు ఆయన తలంపులు, త్రోవలు మనకు అందవని మనము గ్రహించాలి (యెష. 55:8, 9). ఆయన మనలను ప్రేమిస్తున్నాడని మరియు మన రక్షణను ఆయన కోరుకుంటున్నాడని మనము అనుమానించనవసరం లేదు. ఎవరును నశించిపోవుట ఆయన చిత్తము కాదు గానీ ప్రతివారును మారుమనస్సును పొందాలి (2 పేతు. 3:9). ఆయన తప్పులేకుండా ఈ కోరికను క్రీస్తు సిలువ ద్వారా కనుపరచెను. ఒకేఒక్క ప్రశ్న ఏమనగా, మనము ఆయన ప్రేమకు స్పందించి విధేయతతో ఆయన పరిపాలను ఒప్పుకొనునట్లు మోకాళ్లు వంచుతామా లేదా? మనమెంత ఎక్కువ లేదా తక్కువ అర్థం చేసుకున్నను, ఆయన అంతులేని మరియు అవధులులేని జ్ఞానమును మనము గౌరవిద్దాము.

## పౌలు, దేవునిచే ప్రత్యేకించబడెను (1:15, 16)

సంఘమును మరియు క్రీస్తును హింసించువాడైన పౌలు (అపొ. 9:3, 4) తల్లి గర్భమునందే ప్రత్యేకముగా అన్యులకు అపొస్తలుడిగా దేవుని చేత యేర్పరచబడెను. ఎందుకు? పౌలు ప్రకారముగా, ఇది అద్భుతమైన కృప (1:15). ఆయన క్రైస్తవులను హింసించుటకు ఒక కారణము ఏమిటంటే ఆయన దానిని "అవిశ్వాసము వలన" చేసాడు

(1 తిమో. 1:13). మరొకటి ఏమనగా పాపులలో ప్రధానుడైన ఆయనలో (పౌలు), "నిత్యజీవము నిమిత్తము తనను విశ్వసింపబోవువారికి మాదిరిగా ఉండులాగున యేసు తన పూర్ణమైన దీర్ఘశాంతమును కనుపరచెను" (1 తిమో. 1:15, 16). ఆయన - చెడ్డవాడైన ఆయన విశ్వాసము ద్వారా రక్షించబడెను, కాబట్టి ఎవరైనా రక్షింపబడగలరు.

ప్రపంచ సువార్తలో పౌలు ఒక ప్రాముఖ్యమైన పాత్ర పోషించుటకు పిలువాబడెను. దేవుడు వేరేవారిని కాక అతనిని మాత్రమే ప్రత్యేకపరచెను? దేవుని పరిచర్యలో ఈ ప్రత్యేక పనికొరకు అతడు మాత్రమే ఎందుకు ఏర్పరచబడెను?

*అతని నేపథ్యము మరియు సిద్ధపాటు.* అతడు తార్సు అనగా విద్యా వసతుల వలన అది ఏ విధముచేతనైనను "ప్రాముఖ్యత లేని నగరము కాదు" (అపొ. 21:39) అలాటి నగరంలో పెరిగాడు. అది అతనికి Koine గ్రీకులో అనగా చెదరిపెళ్లిన యూదుల యొక్కయు, విద్యావంతులైన గ్రీకులకును మరియు రోమీయులకు సామాన్య భాషయైనది, దీనిలో పాండిత్యము చేయుటకు వీలు కల్పించించి. అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను [యేసు] నామము భరించుటకు" (అపొ. 9:15) ఈ నేపథ్యం ఆయనను సిద్ధపరచింది.

పౌలు జన్మ పరంగానే రోమీయుడు, అత్యంత ఉపయోగకరమైన రోమా పాస్ పోర్టుతో దీవించబడ్డాడు. అపొ. 22:24-29వలె అన్ని విధములైన భౌతిక/శరీర బాధల నుండి తన్నుతాను రక్షించుకొనగోరినప్పుడు ఆయన దీనిని ఉపయోగించెడివాడు.

గమలియేలు అనగా ఆ రోజుల్లో అత్యంత గౌరవం పొందిన ఉపాధ్యాయుల్లో ఒకడిగా యెంచబడిన వాని యొద్ద విద్యాభ్యాసం చేసినవాడిగా, పాత నిబంధన గ్రంథంలోని హెబ్రీ లేఖనముల యందు కూడా ప్రావీణ్యత చెందినవాడు పౌలు. అంతేకాక, అతడు Aramaic మాట్లాడేవాడు, ఈ బాషను పాలస్తీనాలోని సమాజమందిరములలో ఆరాధనకు ఉపయోగించేవారు మరియు రబ్బీలు తమ తరగతులలో పాఠములను చెప్పు పారంపర్య సాహిత్యాములలో కూడా ఉపయోగించేవారు (అపొ. 22:2, 3).

*ఆయన మానసికత మరియు ఆత్మీయత.* ఆయన తన విశ్వాసముపై సహజనిర్ణయతను కలిగి ఉన్నాడు. క్రైస్తవులను హింసించుటకు ఆయనను పురికొల్పిన రోషమే క్రీస్తు గూర్చి ప్రకటించుటకు దారి తీసింది. హింసలన్నిటినీ, ఖైదుగా ఉండుటను, దెబ్బలను, ఓడ ప్రమాదాలను మరియు తిరస్కారమును ఎవరు భరించగలరు? (2 కొరింథీ. 11:23-27 చూడండి).

సంఘమును హింసించుచున్న సమయంలో కూడా పౌలుకు మృదువైన స్వభావము ఉంది (అపొ. 7:58-60; 8:3; 22:20; 26:9-14 చూడండి). దేవునికి వ్యతిరేకంగా పాపము చేస్తున్నానని పౌలుకు స్పష్టమైనప్పుడు "మునికోలలకు ఎదురు తన్నుతున్నప్పుడు" (అపొ. 26:14), అతడు మనసారా పశ్చాత్తాపపడెను.

అపొస్తలునికి ప్రేమ మరియు క్షమించు గుణములు కలవు. ప్రత్యేకముగా తోటి యూదుల యెడల ఇది నిజము, వారిని ఆయన తన "సహోదరులుగా" చెప్పాడు. సత్యమును ప్రేమించువానిగా, యూదులకు వ్యతిరేకము కలిగించు మాటలను పలుకుటకు ఆయన బహుశా బలవంతము చేయబడేవాడు. అనేక సందర్భాల్లో వారు అతనిని చంపుటకు చూచినప్పటికీ కూడా క్రీస్తు సువార్తతో వారిని చేరుకొనేవాడు (అపొ.

28:17-29; రోమా. 9:1-5; 10:1-4). ఆయన మృదుపుతనం ఆయన స్థాపించిన సంఘములపై/సమాజములపై తన కనికరమును చూపుటకును మరియు వారిని విశ్వాసములో ప్రోత్సహించుటకు సహాయపడేది (2 కొరింథీ 11:28; ఫిలిప్పీ. 1:8; 1 థెస్స. 2:7, 8).

*ముగింపు.* పౌలులో దేవుడు "ఏర్పరచుకొనిన సాధనముగా" ఉండుటకైన సామర్థ్యము యొక్క గొప్పతనమును చూసాడు (అపొ. 9:15). సంఘముపై ఆయన యొక్క గొప్ప హింస వలన, ఆది క్రైస్తవులు పౌలును (ప్రజలు) భయపడే చెడ్డవానిగా చూసారు (అపొ. 8:1-3; 9:1, 2, 13, 14, 26). అయితే, మానవుని హృదయాంతరంగములను ఎరిగిన ప్రభువు, ఆయన ఒక అరుదైన ముత్యమని గ్రహించాడు. అతడు తప్పు మార్గములోనికి నడిపించబడ్డాడు మరియు అతని తరములో అతడు ఒక ప్రధాన సువార్తికుడు అగుటకు అతనిని సత్యము వైపుకు మళ్లించవలసియున్నది.

అపొస్తలుడైన పౌలుగా నియమింపబడినవాని జీవితంలో ప్రభువు ఒక మంచితనమును చూసినందుకు కృతజ్ఞులమై ఉండాలి. ఈ వ్యక్తి టర్కీ, గ్రీసు, మాసిదోనియ, రోమా, మరియు బహుశా స్పెయినులోని అన్య జనసమూహములకు సువార్తను ప్రకటించెను. పౌలు ద్వారా, సువార్తను గూర్చి మనకు బోధించే, క్రీస్తు సంఘ స్వభావమును గూర్చి బోధించే, క్రైస్తవులముగా ఎలా ఉండాలని నేర్పించే అనేకమైన ప్రేరణ కలిగించు పత్రికల ద్వారా మనము ఆశీర్వదించబడితిమి.

## కుప్రీయుల యొక్క పాత్ర (1:21)

అన్యజనముల మిషన్ ఆరంభములో, అపొస్తలుల కార్యములు 10లో కొర్నేలీ మరియు అతని కుటుంబము మార్పులను అనుసరించి, కుప్రీయుల (కుప్ర ద్వీప ప్రజలు) చేత నిర్వహించబడిన పాత్ర, ప్రాముఖ్యమైనది. బర్నబా ఒక కుప్రీయుడు (అపొ. 4:36); మరియు అంతియొకయలో "గ్రీకులకు" లేక గ్రీకు భాషస్తులకు (గ్రీకు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా జీవించిన ప్రజలు) కుప్రీయులు మరియు కురేనీయులు మొదటిగా సువార్త ప్రకటించినవారు (అపొ. 11:20, 21). యెరూషలేము సంఘము ఈ అభివృద్ధి గురించి వినినప్పుడు, వారు ఆ పరిస్థితిని పరిశీలించుటకు పంపినది కుప్రీయుడైన బర్నబాను (అపొ. 11:22). అంతియొకయలో పెరుగుచున్న శిష్యులను మరియు వారికి బోధించుట అవసరమని అతడు చూచినప్పుడు (అపొ. 11:23, 24), అతడు తార్సునకు వెళ్లి అతనికి పనిలో సహాయపడుటకు సౌలు (పౌలు)ను చేర్చుకొనెను (అపొ. 11:25, 26). ఇది ఒక సంవత్సరమంతయు కొనసాగి మరియు దాని ఫలితముగా మొదటి శతాబ్దములో మొదటి యూదు-అన్యజనులు కలిసిన సంఘము కలిగియుండునట్లు కనబడి, అలాగే దాని యొక్క సభ్యులు మొదటిగా "క్రైస్తవులు"గా పిలువబడెను (అపొ. 11:26). అంతియొకయలో కూడా బర్నబా మరియు సౌలు అన్యజనుల మిషన్ కు ఆత్మ యొక్క స్పష్టమైన పిలుపును పొందుకొనెను (అపొ. 13:1, 2). అంతియొకయ నుండి బయటకు పంపబడిన,

కుప్రీయుడైన బర్నబా మరియు అతని జతపనివాడైన సౌలు వారి మొదటి మిషనరీ ప్రయాణములో సెలూకయ యొక్క మార్గము ద్వారా ప్రయాణించిన తరువాత వారి మొదటిగా ఆగేది కుప్రగా చేసుకొనెను (అపొ. 13:4).

## మిషనరీలుగా జీవించుట (1:21)

యెరూషలేమును దర్శించి సమాజ మందిరములలో ప్రసంగించిన తరువాత, పౌలు "సిరియ, కిలికియ ప్రాంతములలోనికి వచ్చెను" (1:21). అపొ. 9:29, 30లో, లూకా గ్రీకు భాషను మాట్లాడు యూదులు "అతనిని చంప ప్రయత్నము చేసిరి," అందుచేత సహోదరులు "అతనిని కైసరయకు తోడుకొనివచ్చి కిలికియలో నున్న తార్సునకు పంపిరి." పౌలు యొక్క కదలికలను బట్టి మిషనరీలు ఏ పాఠములు నేర్చుకొనగలరు?

*ఒక మిషన్ పొలమునకు వెళ్ళుటకు ఒక సమయం అలాగే దానిని విడిచిపెట్టుటకు ఒక సమయం ఉండును.* పౌలు అనేక విధములలో వివిధ ప్రాంతాలకు పిలువబడెను. అతడు ఒక ప్రవచనాత్మక "బాధ్యత" చేత పిలువబడి అన్యజనుల మధ్య అతని సాధారణ పని చేపట్టుట మనము చూస్తాము (అపొ. 13:1-3) మరియు మాసిదోనియ సందర్భము వలె, ప్రాముఖ్యముగా కొన్ని ప్రదేశములకు ప్రయాణించుటకు బాధ్యత అప్పగింపబడెను (అపొ. 16:9, 10). కొన్ని సందర్భములలో, అతడు తన మనస్సులో కలిగియున్న ఒక ప్రణాళికను ఆత్మ అతనిని అనుసరించకుండ ప్రక్కనబెట్టెను (అపొ. 16:6, 7). ఈ ఆరంభ సమయము నందు, పౌలు యెరూషలేములో ఉన్నప్పుడు (1:18; అపొ. 9:29, 30), అతని ప్రాణము అపాయములో ఉన్నందున అతడు విడిచిపెట్ట వలసి వచ్చెను.

*కొన్నిసార్లు ప్రాంతీయ సమస్యల యొక్క ప్రభావం మిషనరీ కన్నా ప్రాంతీయ సహోదరులకు బాగుగా తెలిసియుండవచ్చు.* ఒక సందర్శకుడు, పౌలు అంతటి జ్ఞానము మరియు అనుభవజ్ఞులైన, ఒక అపాయమును అవగతం చేసికొనడు. అపొస్తలుల కార్యములు 9లో నున్న ఈ ప్రత్యేక సందర్భములో పౌలు కొరకు ప్రాంతీయ యూదుల యొక్క లోతుగా-కూరుకుపోయిన ద్వేషము కలిగియున్నది. ఇది పౌలుకు ప్రమాదకరమైనది మాత్రమే కాక, సువార్తీకరణకు స్థానిక సంఘముల యొక్క సామర్థ్యతకు ఎలా విషపూరితమైనదగునో అని సహోదరులు తెలిసికొనిరి.

*ఒక మిషనరీ అతడు ప్రస్తుతం శ్రమించుచున్న పొలమును విడిచిపెట్టినప్పుడు, అతని జీవిత గమ్యమైన మిషనరీ పని మొత్తమును అతడు తప్పక వదిలివేయాలని అర్థము కాదు.* ఇది కేవలం పౌలు యొక్క ఉదాహరణలో మాత్రమే కనబడుట కాదుగాని మన సొంత కాలము నుండి అనేక వ్యక్తిగత ఉదాహరణల నుండి మనము గుర్తించవచ్చును.

*ఒకవేళ మనము ఆత్మ చేత బయటకు పంపబడి నడిపింపబడుచున్నామని ఒప్పింపబడినా, మన సహోదరులను కూడా అలాగే ఆత్మ నడిపించునని మనము జ్ఞాపకం ఉంచుకొనవలసిన అవసరం ఉన్నది.* పౌలు యొక్క విషయములో, ఇది ప్రాముఖ్యముగా ముఖ్యమైనది ఎందుకంటె అతడు - సంపూర్ణముగా దేవునికి

సమర్పించుకొనిన - మరణమైనను కూడా, ఏ సమయములోనైనా సమస్తము వెనుకకు విడిచిపెట్టి ఆయనను వెంబడించుటకు సిద్ధముగా నుండు-ఒక మనుష్యుడు.

అతని పరిచర్యలో చాలా కాలము తరువాత, పౌలు అతని ఎంపికలను అంచనా వేసికొని, "నేను వెడలిపోయి క్రీస్తుతోకూడ నుండవలెనని నాకు ఆశయున్నది, అది నాకు మరి మేలు" అని చెప్పెను (ఫిలిప్పీ. 1:23; NIV). అయితే, అపొస్తలుడు ఇతరుల యొక్క ప్రస్తుత అవసరతలను పరిగణించి మానుకొనెను, "అయినను నేను శరీరమునందు నిలిచియుండుట మిమ్మునుబట్టి మరి అవసరమైయున్నది. మరియు ఇట్టి నమ్మకము కలిగి, నేను మరల మీతో కలిసియుండుటచేత మీరు విశ్వాసమునందు అభివృద్ధియు ఆనందమును పొందు నిమిత్తము మీ అందరితో కూడ కలిసియుందునని నాకు తెలియును" (ఫిలిప్పీ. 1:24, 25). పౌలు యొక్క ప్రాధాన్యత అతని ప్రియ ప్రభువు మరియు యజమానియైన, యేసుతో మరణించి జతపరచబడాలని; కాని అతని మిషనరీ పనిలో అతడు భూమిపై ఇంకను అవసరము.

---

సూచనలు

[1]పౌలు పరిచర్య అంతటియందుదేవుడుతదుపరి సందర్భాలలో మాటలాడెను(అపొ. 18:9, 10; 22:17-21; 23:11). [2]స్పష్టముగా, "సహోదరుడు" అనే పదమును రక్తము ద్వారా ఇశ్రాయేలీయులైన సహచరులకు ఉపయోగించగా "పొరుగువాడు" అనే పదము ఇతర మతము నుండి యూదు మతమునకు మారిన వారికి అన్వయించి బోధకులు వాడేవారు. (Dwight Mallory Pratt and Everett F. Harrison, "Brother," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 1:550.) [3]క్రీస్తులో పౌలు యొక్క జతపనివారైన స్త్రీలకు ఉదాహరణలు ఫీబే (రోమా 16:1, 2), ప్రిస్కిల్ల (అపొ. 18:2, 3; రోమా. 16:3), మరియు యువొదియ మరియు సుంటుకేను (ఫిలిప్పీ. 4:2, 3) కలిగియున్నది. [4]రెండవ మిషనరీ ప్రయాణములో ఫిలిప్పీలో లూకా యొక్క నివాసము అపొస్తలుల కార్యములలో "మేము" ప్రకరణలలో ప్రతిబింబించెను. అతడు ఫిలిప్పీలో పౌలు యొక్క మిషనరీ బృందముతో ("మేము") ఉండెను (అపొ. 16:10-40), కాని ఇతరులు ("వారు") విడిచివెళ్లెను (అపొ. 16:40). లూకా మూడవ మిషనరీ ప్రయాణములో తరువాత ఆ బృందమును ("మేము") తిరిగి చేరెను (అపొ. 20:6). ఒకప్రత్యేక ప్రాంతములో పౌలు పనికి విడిచిపెట్టిన వారి యొక్క ఇతర ఉదాహరణలు క్రేతులో తీతు (తీతు. 1:5) మరియు ఎఫెసులో తిమోతి (1 తిమో. 1:3, 4). [5]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 288. [6]Kenneth L. Boles, *Galatians & Ephesians*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1993), 31. [7]ఈ లోక ప్రజల కొరకు, κόσμος (*kosmos*) అనే పదము వాడబడెను. ఈ పదము భౌతిక లోకమునైన లేక, అతిముఖ్యముగా క్రీస్తులో లేని వారిని, ఒకక్రైస్తవ సందర్భములో సూచించును. యోహాను 3:16 మనము చదివినప్పుడు, "లోకము" కొరకు దేవుని యొక్క ప్రేమ అనగా, ప్రజలు అని అర్థము. యోహాను, "ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి" (1 యోహా. 2:15) అని చెప్పినప్పుడు, అతడు భౌతిక లోకమును సూచించుచున్నాడు మరియు ఈ భూసంబంధమైన జీవితమునకు తరువాత నిరీక్షించుటకు ఏమియు లేనిదాని పొరులు

విచారకరముగా నాశనమగును. [8]F. F. Bruce, *The Epistle to the Galatians*, The New International Greek Testament Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 76. [9]Boles, 31. [10]ఫిలిప్పీ 3:9లో ఖచ్చిత అధికరణం "the" గ్రీకు వాక్యములో "ధర్మశాస్త్రము" ముందు కనబడదు. NASB ఈ అధికరణమును ఇటాలిక్స్ లో ఉంచుట చేత సూచించును ". . . నా నీతిని గాక అనేది ధర్మశాస్త్రము నుండి పొందినది. సువార్తకు విధేయతగా ఒక న్యాయపరమైన విధానము కలిపి, సాధారణముగా పౌలు ధర్మశాస్త్రమును మాటలాడుచున్నప్పుడు అధికరణం యొక్క వాడుక లేకపోవడం నుండి కొందరు వాదించెను. ఈతార్కికం, అయినా, అనుసరించలేదు. అతిముఖ్యముగా, రోమీయులకుపౌలు యొక్క లేఖలో, క్రైస్తవులు ఏ విధముగానైనా వారి సొంత పనులచేత రక్షణను పొందలేరు అనేది స్పష్టము. (ఎఫె. 2:8-10; తీతు. 3:4-6 పోల్చుము.) అయితే, రోమీయులను వాడి కూడ, అధికరణం గ్రీకులో లేనప్పుడు; అనేక కారణముల వలన (తరచుగా వ్యాకరణమునకు సంబంధించినవి) అదిలేకపోవడం, "ధర్మశాస్త్రము" అనే పదమును సాధారణ సందర్భము నిర్మించుట కొరకు ఎక్కువగా వాడకుండా ఒకరు జాగ్రత్త పడవలెను. "ధర్మశాస్త్రము" కొరకు చివరి నిర్ధారకం అయినా కాకపోయినా అది కనబడే ప్రకరణలో మోషే యొక్క ధర్మశాస్త్రమును సూచించడం అనేది విషయం.

[11]O. Palmer Robertson, *The Christ of the Covenants* (Phillipsburg, N.J.: Presbyterian and Reformed Publishing Co., 1980), 58. [12]1 కొరింథీ 12:8-10లో, *allos* ఆరుసార్లు మరియు *heteros* రెండుసార్లు కనబడును. [13]Bauer, 990. [14]ఈ ప్రకటన బర్నబా యొక్క*ప్రవర్తన* కొద్ది కాలము వరకు యూదుల చేత ప్రభావితం చేయబడెను అనే వాస్తవము చేత అర్హతపొందెను, అందుచేత అతడు, "వారి వేషధారణముచేత మోసపోయెను" (2:13). [15]రోమా. 9:3 పోల్చుము, ఒక కోరికను కలిగియుండును. అయితే, ఆ వాక్యములో తుమర్థం εἶναι (*einai*) వాడబడెను. [16]గ్రీకు క్రియ *hēsuchazō*, అపొస్తలుల కార్యములు 11:18లో "అడ్డము చెప్పక" అనే దానికి అన్వయించును, ఎల్లప్పుడు ఖచ్చితమైన నిశబ్దమును సూచించదు. కొన్ని సందర్భములలో, వ్యతిరేకత లేక వాదనను ఆపుచేయు ఆలోచనను (అపొ. 21:12-14 చూడుము). అపొ. 11:18లో, ఆ పదము నిజానికి వాక్యము ననుసరించెను, అక్కడ మహిమ దేవునికి ఇవ్వబడెను. F. F. Bruce ఆ వాక్యముపై ఈ వ్యాఖ్య అందించెను: "వారి విమర్శ ఆగెను; వారి ఆరాధన ఆరంభమాయెను . . . అయినప్పటికీ, పేతురు యొక్కక్రియల ఆమోదంతన సహ-అపొస్తలుల భాగముపై కన్నా తన యెరూషలేము సంఘము యొక్క పంక్తి మరియు ఉత్సాహవంతమైన శ్రేణి భాగముపై మరింత హృదయ పూర్వకమైనదని మనము అనుమానించవచ్చు" (F. F. Bruce, *Commentary on the Book of Acts*, The New International Commentary on the New Testament [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954], 236). [17]సున్నతిపై దృక్పథము ఆచరణను ఒక శారీరక సంపూర్ణత యొక్క వైకల్యముగా గుర్తించిన, గ్రీకుల మధ్య అతి ముఖ్యముగా ప్రబలము. [18]ఇదే విధమైన వాడుక 5:11లో కనబడును: "సహోదరులారా, సున్నతి పొందవలెనని నే నింకను ప్రకటించుచున్నయెడల *ఇప్పటికిని* హింసింపబడనేల?" (ఉద్ఘాటన జోడించబడినది). [19]ఇతర సంస్కరణలు ఈ అనువాదములు కలిగియుండెను: "మనుష్యుని యొక్క సువార్తకాదు" (RSV); "మానవుని నుండి కాదు" (NRSV); "కేవలం మానవ తార్కికం మీద ఆధారపడదు" (NLT); మరియు "మానవుడు కనుగొన్నది కాదు" (Phillips). [20]పౌలు 1 కొరింథీ 11:23లో *paralambanō* మరియు 15:3 అతడు "పొందుకొనిన" సమాచారము కొరకు మరియు సంఘమునకు దానిని అందించుటకు వాడెను. మొదటి సందర్భములో, ఆ సమాచారము "దేవుని యొద్ద నుండి" వచ్చెనని అతడు స్పష్టము చేసెను. రెండవ సందర్భము కొరకు కూడ దేవుడే ఆధారముగా అర్థము చేసికొనవలయును.

[21]Boles, 40. [22]Mishnah *Aboth* 2.8. [23]Ἰουδαΐζω (*Ioudaizō*) క్రియ, "యూదు మత నియమముల ననుసరించి జీవించు," అను అర్థమిచ్చును అలాగే క్రొత్త నిబంధనలో ఒకే ఒకసారి వచ్చును (2:14); మరియు సంబంధిత విశేషణం Ἰουδαϊκός (*Ioudaikos*, "Jewish"), ఒకే ఒకసారి కనబడును (తీతు. 1:14). Ἰουδαϊκῶς (*Ioudaikōs*) క్రియ, అర్థము "యూదుని వలె" లేక "ఒక యూదుని యొక్కప్రవర్తన తరువాత" (2:14). [24]Mishnah *Aboth* 3.12. [25]"సాధనమై" అనే పదము (σκεῦος, *skeuos*) KJVలో "పాత్ర"గా అనువదించబడెను, కాని ఈ సందర్భములో "సాధనమై" అనేది మంచిగా ఉద్భవించును. ఆ పదము ఒక కూజా లేక ఒక గిన్నెను (ఒక "పాత్ర") సూచించుచుండగా, ఇక్కడ అది ఊక వ్యక్తి ఒక ప్రత్యేక పని కొరకు వాడుటను సూచించును (ఒక "సాధనమై"). [26]"కృప మరియు అపొస్తలత్వము" ఒక ద్వంద్వ అర్థముగా గ్రహింపబడి, రెండు పదములు ఒక భాషా రూపకంలో ఒక సముచ్చయం చేత కలపబడి ఒక ఏకైక ఆలోచనను వ్యక్తపరచుటకు వాడబడును. మరింత ఖచ్చితమైన ఒక అనువాదం "అపొస్తలత్వము యొక్క కృప" అయి ఉండవచ్చును. [27]3:8లో, *ethnos* రెండుసార్లు కనబడును; అది "అన్యజనులు" మరియు"దేశములు" రెండింటిని ఉద్భవించును. [28]ఎఫెసీ 4:17-6:20 "క్రీస్తును నేర్చుకొను" వారి యొక్క విలక్షణమైన నైతిక ప్రవర్తనను అక్షరములుగా బయటకు చూపును. [29]అపొస్తలుల కార్యములు8:35లో, సువార్తికుడైన ఫిలిప్పు ఐతియొపీయుడైన నపుంసకునికి "యేసును బోధించెను, మరియు ఆ మనుష్యుడు బాప్తిస్మము పొందవలెనని అడుగబడెను. [30]దురదృష్టవశాత్తూ, "వెంటనే" అనే పదమును కొన్ని సంస్కరణలు అనువదించలేదు (NRSV; GNT; NCV; CEV), స్పష్టముగా అనువాదకులు దానిని అనవసరమైనదానిగా లేక నిరుపయోగముగా పరిగణించెను.

[31]అరేబియా ద్వీపకల్పం చాలా వరకు ఎడారులను కలిగియున్నప్పటికీ, దానిని గూర్చి సంపూర్తిగా ఫలవంతముగాని లేక ఒక పరిగణించగల జనాభా జీవించుట అసాధ్యము అని మనము ఆలోచించకూడదు. పశ్చిమము (సిరియా, ఐగుప్తు, మరియు ఐతియొపియా) మరియు తూర్పు (పారసీకము మరియు భారతదేశము) మధ్య అది ఒక ప్రధాన వ్యాపార మార్గముపై ఉండగా, ప్రయాణించు వర్తకులు మరియు దాని సొంత ఉత్పత్తులను వ్యాపారము కొరకు, బంక, సుగంధ చెక్కలు, ధూపము, సుగంధ ద్రవ్యాలు, మరియు ఇతర పదార్థములు చేత వ్యాపారము చేసి అది లాభము పొందెను. [32]Robert L. Johnson, *The Letter of Paul to the Galatians*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 50. [33]Merrill F. Unger, *The New Unger's Bible Dictionary*, ed. R. K. Harrison (Chicago: Moody Press, 1988), 91. [34]అరేబియా రాజునకు సంబంధించి "Aretas" సాధారణముగా వాడే ఒక నామము, "Candace" (అపొ. 8:27 చూడుము) ఐతియొపీయ యొక్క వివిధ రాణుల ఒక నామము మరియు "Caesar" అనేది రోమా నుండి అనేక పాలకులకు వాడబడెను. Aretas IV Herod Antipas యొక్క మామగారు, గలలీ మరియుపెరియ యొక్క చతుర్థాదిపతి (క్రీ.పూ. 4-క్రీ.శ. 39). అయితే, Antipas Aretas' కుమార్తెకు హెరోదీయులను పెండ్లి చేసికొనుటకు విడాకులిచ్చెను (మార్కు 6:17 చూడుము). చతుర్థాదిపతి యొక్క ఈ క్రియ చేత అధికముగా బాధింపబడి, Aretas చివరికి Antipas పై దాడిచేసి మరియు అతని సైన్యమును తుడిచిపెట్టెను. (Josephus *Antiquities* 18.5.1.) Aretas నిజముగా దమస్కును కొంత కాలము వరకు నియంత్రించెనా లేక అతడు కేవలం పట్టణములో అతని పరిపాలనలో ఒక ప్రభావం కలిగియుండెనా అనేది చర్చనీయాంశము (2 కొరింథీ. 11:32, 33). రోమా చక్రవర్తి Caligula (క్రీ.శ. 37-41) దమస్కును Aretasకు ఒక బహుమానముగా ఇచ్చెనని కొందరు అనుమానించును. [35]అపొస్తలుల కార్యములు 9:26-29లో అలాగే గలతీ 1:18, 19 ఒకటే అని లూకా చేత ప్రస్తావించబడిన యెరూషలేము యొక్క పర్యటన సాధారణముగా అంగీకరింపబడును. [36]Leon Morris, "ఆరంభ విశ్వాసులతో మరియు వారి నాయకులు చేసిన ఈ ఉద్ఘాటించదగిన నిరాకరణ పౌలు తనకంటే ముందు క్రైస్తవులైన ఏ ఒక్కరి నుండి క్రైస్తవ సందేశము యొక్క తన గ్రహింపును

పొందలేదని స్పష్టము చేసెను. ప్రత్యేకముగా, అతడు అతనికంటే ముందు అపొస్తలులుగా ఉన్న వారి యొద్ద నుండి నేర్చుకొనలేదు, లేక అతడు వారి చేత బాధ్యత అప్పగింపబడలేదు" అని వ్రాసెను. (Leon Morris, *Galatians: Paul's Charter of Christian Freedom* [Downers Grove, Ill.: InterVarsity Press, 1996], 57.) [37]ఈ వాస్తము దృష్టిలో, పౌలు పేతురుతో (కైఫా) పేతురు మరియు ఇతర అపొస్తలులు ప్రకటించిన దానితో భయపెట్టు మరియు విభేదం కలిగించు దేనిని అతడు బోధించుట లేదని అతడు నిర్ధారించుటకు సంప్రదించవలసిన అవసరం ఉందని కొందరు వ్యాఖ్యాతలు నమ్మడం గుర్తించదగినది. [38]పౌలు ఎందుకు కేవలం పదిహేనురోజులే యెరూషలేములో ఉండెను అనే మరింత చర్చకు సంబంధించి, 1:20పై వ్యాఖ్యలు చూడుము. [39]సంఘ సంప్రదాయం ప్రకారం, యేసు యొక్క భూలోక పరిచర్యను వివరించే, మారు సువార్తకు పేతురు యొక్క బోధ ఆధారముగా పనిచేసెను. (Eusebius *Ecclesiastical History* 2.15; 3.39; 5.8; 6.14, 25; Tertullian *Against Marcion* 4.5.) [40]అనేక సందర్భములలో, పౌలు ప్రముఖ పౌరులు, రోమా ప్రతినిధులు, రాజులు, మరియు చివరికి కైసరు ముందు కూడ తన సాక్ష్యమును ఇచ్చుటకుపిలువబడెను (అపొ. 9:15; 13:7; 17:22; 19:31; 23:11; 24:1, 10, 24, 25; 25:9-12, 23; 27:23-25).

[41]J. B. Lightfoot, "ఇక్కడ యాకోబు ఒక అపొస్తలునిగా రూపొందించబడెనా లేక లేదా? 'వేరే ఏ అపొస్తలుడు యాకోబును రక్షించుట నేను చూడలేదు' లేక 'యాకోబును తప్ప నేను వేరే ఏ అపొస్తలుడను చూడలేదు' అని మనము అనువదించాలా?" Lightfoot యాకోబు ఒక అపొస్తలుడని ఆలోచించినప్పటికీ, అతడు ఒప్పుకొని ఇతర సాధ్యములు ఉండునని చెప్పుచు వెళ్లెను, "అప్పుడు పరిశుద్ధుడైన యాకోబు ఇక్కడ అపొస్తలునిగా పిలువబడెను, అయినప్పటికీ అది అతడు పండ్రెండ్రు మందిలో ఒకనిగా అనుసరించలేదు" (J. B. Lightfoot, *The Epistle of St. Paul to the Galatians*, Classic Commentary Library [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1957], 84–85). [42]అధిక సమాచారము కొరకు, *అనుబంధము: క్రొత్త నిబంధనలో అపొస్తలుల యొక్క స్థితి మరియు పాత్ర,* పేజీలు 230-33 చూడండి. [43]Bruce, *Acts*, 206. [44]David J. Williams, *Acts*, New International Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1990), 176. [45]J. W. McGarvey, *A New Commentary on Acts of the Apostles* (Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 1:189. [46]మత్తయి 5:33-37 మరియు 23:16-22లో, యేసు ప్రమాణము చేయుటను ఖండించెను. దేవునికి సన్నిహితముగా జతచేయబడిన విషయములతో యూదులు తరచుగా ప్రమాణం చేయును (మందిరము, బలిపీఠం, మరియు పరలోకము) మరియు అప్పుడు ఈ ప్రమాణాలను కట్టివుంచనట్లు చూచును. "ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు" అనే ఆజ్ఞలోబహుశా కొద్ది అతిశయోక్తి అర్థము చేసికొనవచ్చును (మత్త. 5:34). అదంతటి తరువాత, సత్యమైన ప్రమాణాలు ప్రభావితము చేయు పత్రికలన్నిటి గుండా వెదజల్లెను(రోమా. 1:9; 1 కొరింథీ. 15:31; 2 కొరింథీ. 1:23; గలతీ. 1:20; ఫిలిప్పీ. 1:8; 1 థెస్స. 5:27). ఇంకా, ఆయనను ప్రమాణము క్రింద ఉంచిన ప్రధాన యాజకునికి యేసు ఉత్తరమిచ్చెను (మత్త. 26:63, 64), మరియు తండ్రియైన దేవుడు ఒక ప్రమాణము చేయుట ద్వారా పోషించాడు (హెబ్రీ17, 18). [47]ఒకవేళ గలతీయులకు వ్రాసిన పత్రిక ముందుగా వ్రాయబడితే (క్రీ.శ. 48-49), క్రొత్త నిబంధన పుస్తకములలో మొదటిదిగా ఉండి ఉండేది. అందువలన, ఆ సమయములో అందుబాటులో ఉన్న లేఖనములు పాత నిబంధన పుస్తకములను కలిగియుండెను. [48]Steven Barabas, "Seal," in *The New International Dictionary of the Bible*, pictorial ed., ed. J. D. Douglas and Merrill C. Tenney (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1987), 909–11. ముద్రలు వాడే ఆచరణ బైబిలులో మంచిగా ధృవీకరించబడెను (1 రాజులు 21:8; నెహె. 9:38; 10:1; ఎస్తేరు 3:12; 8:8; యిర్మీ. 32:11-14; దాని. 6:17; మత్త. 27:66; ప్రక. 5:1). ఒక ముద్ర యొక్క చిత్రము కూడా దేనినైనా సురక్షితము, భద్రము, లేకఆమోదం చేయుటకు అలంకారముగా

సూచించును (రోమా. 15:25-28; 1 కొరింథీ. 9:1, 2; ఎఫెసీ. 1:13, 14; 4:30; ప్రక. 7:2-4). [49]John McRay, *Paul: His Life and Teaching* (Grand Rapids, Mich.: Baker Academic, 2003), 73–74, 94. [50]Ἑλληνιστής (*Hellēnistēs*), ఇక్కడ వాడబడినట్లు, గ్రీకు భాషను దత్తత చేసుకొనిన వానివలె కాని అలాగే మరింత గ్రీకు జీవన విధానము కలిగిన ఒక యూదుడు. అది అతిముఖ్యముగా ఈ వ్యాప్తిలో జీవించిన యూదుల యొక్క గొప్ప సంఖ్యకు అన్వయించబడను. వీరిలో అనేకులు అరామిక్ లో ఇకను నిష్ణాతులు కాదు, పాలాస్తీన యొక్క స్వదేశీ భాష మరియు ఆయనే దేవుని యొక్క భాష.

[51]నజరేతు యొక్కచిన్న పట్టణము ఏహ్యాభావంలో ఉండెను (యోహా. 1:46). "నజరేతువాడు" అనే పదము కొన్నిసార్లు కేవలం యేసు నజరేతు నుండి వచ్చెను అని సూచించుచుండగా (అపొ. 2:22), "ఒక ధిక్కారణ" గా క్రైస్తవులు కూడ అలా "నజరేతువారు"అని పిలువబడి ఉండవచ్చు (అపొ. 24:5) ఎందుకనగా వారు "యేసు నజరేతువాడని ఊహించి ఆయనను ఒక అబద్ధ క్రీస్తుగా ముద్రవేసెను. (Unger, 906–7.) [52]"వెళ్లుచు" (NASB), బదులుగా గ్రీకుపదము πορεύομαι (*poreuomai*) అపొ. 9:31లో "నడుచుకొనుచు" (KJV; NKJV) లేక "జీవించుచు" (NRSV; NIV) అని బాగుగా అనువదించబడెను. ఆ క్రియ తరచుగా మరిముఖ్యముగా నడచి "వచ్చుట" లేక "వెళ్లుట" అనే ఆలోచన కలిగియుండగా, ఇక్కడ అది ఒకరి యొక్క ప్రవర్తన లేక జీవిత వైఖరికి ఒకపదబంధముగా వాడబడెను. [53]Machteld J. Mellink, "Cilicia," in *The Interpreter's Dictionary of the Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1962), 1:627–28. [54]Bruce, *Galatians*, 103. [55]Richard N. Longenecker, *Galatians*, Word Biblical Commentary, vol. 41 (Nashville: Thomas Nelson Publishers, 1990), 42. [56]లూకా 22:43, 44ను అనేక ఆరంభ రాతప్రతులు లేకుండాయుంటుండగా, NKJV, NIV, మరియు NASBలో అనువాదకులు ఈ వచనములను చేర్చడం సరియైనదిగా చూచెను. మత్తయి 26:37, 38 నుండి, యేసు ప్రాణములో బహుదుఃఖమును అనుభవించెననునది స్పష్టము. హెబ్రీ 5:7 యొక్క పదములను మనము పోల్చవచ్చు: "శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తనను మరణము నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను." [57]యేసు యొక్క త్యాగము "ప్రాయశ్చిత్తము"గా కలుపుట మరియొక విషయము (ἱλαστήριον, *hilastērion*), పాపము యొక్క ఆయన ద్వేషము వలన దేవుని యొక్క శాపము మలుపు తిప్పే పద్ధతి. ఒక అనుబంధ పదము "ప్రాయశ్చిత్తం" (ἱλασμός, *hilasmos*), మానవుని యొక్క పాపము తీసివేయుటకు ప్రభావితం చేయునది. మొదటి పదము దేవునికి గౌరవం ఇచ్చును, మరియు రెండవది మన పాపమునకు గౌరవము. యేసు యొక్క మరణము మన పాప సమస్యలను దేనిద్వారా మనము ఆత్మీయముగా మరణించామో దానిని పరిష్కరించుటకు జరిగెను (ఎఫెసీ. 2:1-7). మనము ఇప్పుడు, విశ్వాసమునకు విధేయతలో, క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొంది "నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు" లేపబడితిమి (రోమా. 6:1-4). [58]Isaac Watts, "O God, Our Help in Ages Past," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [59]KJV మరియు NIVలో సాతాను కొరకు ఈ పదజాలము వాడబడెను (యోహా. 12:31; 14:30; 16:11 చూడుము). [60]Charles H. Gabriel, "I Stand Amazed," *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).

[61]Merrill C. Tenney, *Galatians, The Charter of Christian Liberty* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1957). [62]నిర్గ. 4:10-16; యిర్మీ. 1:4-9; మార్కు. 13:11; యోహా. 11:49-51; 1 కొరింథీ. 14:29, 30; 1 పేతు. 1:10-12; 2 పేతు. 1:19-21; ప్రక. 1:1-3 చూడుము.